నల్లగొండ వార్త
నల్లగొండ, సూర్యాపేట, యాదాద్రి భువనగిరి
సోమవారం 02, ఫిబ్రవరి 2026 16 పేజీలు



# ఎన్నికల సన్నద్ధంపై అభ్యర్థులకు మంత్రి దిశా నిర్దేశం

**నల్లగొండ మున్సిపల్ కార్పొరేషన్ కార్పొరేటర్ అభ్యర్థులతో మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి జూమ్ మీటింగ్**

**అభ్యర్థుల ఎంపికలో సామాజిక న్యాయం పాటించాం**

**ఇంటింటి ప్రచారం చేపట్టి ప్రతి ఓటర్ ను కలవాలి**

**మీరు గెలిస్తే నేను గెలిచినట్టే**

నల్గొండ ప్రభాతవార్త ఫిబ్రవరి 1

2లో...





# ఉప సంహారణకు.. బుజ్జగింపులు

- ప్రధాన పార్టీల్లో రెబల్స్ బెడద
- నేటికీ అందజేయని బి ఫామ్‌లు
- విరమింప చేసే పనిలో పార్టీల అధిష్టానాలు
- సమన్వయ పరిచేందుకు కొనసాగుతున్న చర్చలు
- కాంగ్రెస్ వైఫల్యాలపై నేడు బిజెపి చార్జిషీట్
- బహిరంగ సభల నిర్వహణకు సన్నాహాలు చేస్తున్న బిజెపి

ప్రభాతవార్త, నడిగూడెం,(సూర్యాపేట)

మున్సిపాలిటీ ఎన్నికలకు సంబంధించి నామినేషన్ల పరిశీలన పూర్తయింది. ఈనెల 3న మధ్యాహ్నం మూడు గంటల వరకు ఉపసంహారణ చేసుకోవాల్సి ఉంటుంది. ఆ తర్వాత ఎన్నికల అధికారులు వెంటనే అభ్యర్థులకు పార్టీ గుర్తులతో పాటు, స్వతంత్ర అభ్యర్థులకు ఎన్నికల సంఘం సూచించిన గుర్తులను



2లో..



# గూడు కట్టినా.. నిర్లక్ష్యం

యాదాద్రి భువనగిరి బ్యూరో ప్రభాతవార్త

పేదలకు సొంత గూడు కల్పించాలన్న లక్ష్యంతో నిర్మించిన రెండు పడకల ఇళ్లు పంపిణీ లేకుండానిరక్ష్యాన్లికిగురవుతున్నాయి. కోట్ల రూపాయల ప్రజాధనంతో నిర్మించిన ఇళ్లు నెలల తరబడి ఖాళీగా ఉండటంతో అవి క్రమంగా శిధిలావస్థకు చేరుకుంటున్నాయి. గూడు కట్టినా అందులో నివసించే అవకాశం లేక లబ్ధిదారులు తీవ్ర నిరీక్షణలో ఉన్నారు.

- పంపిణీ నోచుకోని రెండు పడకల ఇండ్లు
- శిధిలావస్థకు చేరుకుంటున్న నిర్మాణాలు
- నిర్మించిన ఇండ్ల పంపిణీపై స్పష్టతనివ్వని అధికారులు
- నిరీక్షణలు చేస్తున్న లబ్ధిదారులు
- ఉమ్మడి నల్గొండ జిల్లా వ్యాప్తంగా 4716 ఇండ్లు పంపిణీ సిద్ధం

ఉమ్మడి నల్గొండ జిల్లా వ్యాప్తంగా నల్గొండ, సూర్యాపేట, యాదాద్రి భువనగిరి జిల్లాల పరిధిలో మొత్తం 4,716 రెండు పడకల ఇళ్లు పంపిణీకి సిద్ధంగా ఉన్నప్పటికీ, వాటి



2లో..





2లో..

# రేపటితో ముగియనున్న ఉపసంహారణ గడువు

**రసవత్తరంగా మారుతున్న మున్సిపల్ ఎన్నికలు**

- రెబల్స్‌తో పార్టీలకు గుండెల్లో రైళ్లు
- చివరి క్షణంలోనే దక్కనున్న బీఫాంలు
- పార్టీ నేతలకు తప్పని తలనొప్పి
- పాలన పగ్గాల కోసం భారీగా నెలకొన్న పోటీ
- రిజర్వ్ తోపాటు జనరల్ స్థానాల నుంచి బరిలోకి
- అభ్యర్థులకు తప్పని టెన్షన్...టెన్షన్
- స్వపక్షంలోనే విపక్షం

యాదాద్రి భువనగిరి బ్యూరో ప్రభాతవార్త:

మున్సిపల్ ఎన్నికలు కీలక దశకు చేరుకున్నాయి. అభ్యర్థుల ఉపసంహారణ గడువు రేపటితో

# ఉపసంహరణకు బుజ్జగింపులు

## మొదటి పేజీ తరువాయి..

కేటాయించనున్నారు. ఆ తర్వాత ప్రచారం ముమ్మరం కానుంది. కాంగ్రెస్, బిజెపి, భారత రాష్ట్ర సమితి ఒంటరిగానే పోటీ చేసేందుకు నిర్ణయించుకున్నాయి. పార్టీ పరమైన ఎన్నికలు కావడంతో ప్రతిష్టాత్మకంగా తీసుకున్నాయి. అభ్యర్థుల ఎంపికలో ప్రధాన పార్టీలు తల మునకలు అయ్యాయి. వామపక్షాలు కూడా బలంగా ఉన్నచోట అభ్యర్థులను రంగంలోకి దింపి మిగిలిన మున్సిపాలిటీలలో కలిసివచ్చే పార్టీలతో పొత్తు పెట్టుకుని మద్దతు ఇచ్చే అవకాశాలు కనిపిస్తున్నాయి. ఉమ్మడి నల్గొండ జిల్లాలోని 17 మున్సిపాలిటీలలో నల్లగొండ నగర కార్పొరేషన్ లో భారీగా నామినేషన్లు దాఖలు చేశారు. ప్రధాన పార్టీలకు రెబల్స్ బెడద వెంటాడుతుంది. ఒక్కొక్క వార్డులో ముగ్గురు నుంచి నలుగురు అభ్యర్థులు ఆయా పార్టీల నుండి నామినేషన్లు వేయడంతో ఉపసంహరణ గడువు సమీపిస్తుండడంతో బుజ్జగింపుల పర్వం ప్రారంభమైంది. ఒక్కరిని మాత్రమే పార్టీ తరఫున రంగంలో ఉంచేందుకు కాంగ్రెస్, బిజెపి, భారత రాష్ట్ర సమితి కసరత్తు చేస్తున్నాయి. నామినేటెడ్ పదవులు ఇస్తామని ఆయా పార్టీల మంత్రులు, శాసనసభ్యులు జిల్లా పార్టీల అధ్యక్షులు హామీ ఇస్తున్నారు. వచ్చిన అవకాశాన్ని చేజార్చుకోవద్దని ప్రధాన పార్టీలలోని అభ్యర్థులు నామినేషన్లు వేసి రంగంలో నిలిచేందుకు సిద్ధపడటంతో ఏదో విధంగా నచ్చజెప్పి ఒక్కరిని మాత్రమే రంగంలో ఉంచేలా ప్రయత్నిస్తున్నారు. ఇంతవరకు ఏ పార్టీ కూడా బీఫార్మ్ అభ్యర్థులకు ఇవ్వలేదు. బుజ్జగింపుల పర్వం పూర్తికాగానే బి ఫారాలు అందజేసేందుకు ఆయా పార్టీల అధిష్టానాలు సిద్ధంగా ఉన్నాయి. కోదాడ, సూర్యాపేట, తిరుమల గిరి, హుజూర్నగర్, నేరేడుచర్ల మున్సిపాలిటీల పరిధిలో కాంగ్రెస్ అభ్యర్థుల ఖరారు నేటికీ జరగలేదు. పలు వార్డులలో అభ్యర్థుల పేర్లు ఖరారు అయినప్పటికీ ప్రకటించలేదు. ఈ నెల మూడున ఉదయం బీఫార్మ్ అందజేసేందుకు అధిష్టానాలు నిర్ణయించినట్లు సమాచారం. జిల్లాలోని ఐదు మున్సిపాలిటీలలో ఎక్కువగా అధికార పార్టీ నుంచి నామినేషన్లు దాఖలు చేశారు. దీంతో ఆ పార్టీ శాసనసభ్యులకు, మంత్రులకు, జిల్లా అధ్యక్షుడు కి సమస్య పరిష్కారము తలనొప్పిగా మారింది. సూర్యాపేట జిల్లాలోని ఐదు మున్సిపాలిటీలలో 1617 నామినేషన్లు దాఖలు కాగా 5 తిరస్కరణకు గురయ్యాయి. 1612 నామినేషన్లు సక్రమంగా ఉన్నాయి. ఇది ఇలా ఉండగా కాంగ్రెస్ వైఫల్యాలపై బిజెపి నేడు చార్జి షీట్ దాఖలు చేసేందుకు సిద్ధమవుతుంది. పట్టణ ప్రగతి బిజెపితోనే సాధ్యపడుతుందని ప్రజల్లోకి వెళ్లాలని నిర్ణయించారు. 2021 జిహెచ్ఎంసి ఎన్నికల్లో 150 డివిజన్లో గాను 48 డివిజన్లో గెలిచేందుకు అనుసరించిన వ్యూహాన్ని ప్రస్తుతం మున్సిపల్ ఎన్నికల్లో అనుసరించేందుకు బిజెపి సిద్ధమవుతుంది. పక్కా ప్రణాళికతో వ్యూహాలతో ముందుకెళ్లేందుకు సిద్ధమయింది. రోడ్డు షోలు, బహిరంగ సభలు నిర్వహించేందుకు ప్లాన్ చేస్తున్నారు. ఈ కార్యక్రమాలకు జాతీయ నాయకులను, కేంద్ర మంత్రులను రప్పించి ప్రచారాన్ని హోరెత్తించేందుకు ఎన్నికల్లో బిజెపి ఆధిక్యతను నిలుపుకునేందుకు ప్లాన్ చేస్తున్నారు. ఎన్నికల్లో మేనిఫెస్టోలను కూడా తయారు చేస్తున్నారు. ఒక్కొక్క మున్సిపాలిటీలో వేరువేరుగా మేనిఫెస్టోలను రూపొందించి ప్రజల ముందుకు వెళ్లేందుకు తయారవుతున్నారు. ఉమ్మడి నల్లగొండ జిల్లాలోని మెజార్టీ మున్సిపాలిటీలను గెలిపించుకునేందుకు బిజెపి పక్కా వ్యూహంతో ముందుకెళ్తుంది. ఈ మేరకు మున్సిపల్ ఎన్నికల ఇన్చార్జిలకు రాష్ట్ర నాయకత్వం దిశ నిర్దేశం చేసింది. పార్టీలో ఉంటూ వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడితే సహించేది లేదని క్రమశిక్షణ చర్యలు తీసుకుంటామని బిజెపి రాష్ట్ర అధిష్టానం స్పష్టంగా పేర్కొంది. కాంగ్రెస్, భారత రాష్ట్ర సమితి వైఫల్యాలను మున్సిపాలిటీ ఎన్నికల్లో విస్తృతంగా ప్రచారం చేసి బిజెపి అభ్యర్థులను గెలిపించుకునేందుకు కసరత్తు చేస్తుంది. ఇది ఇలా ఉండగా స్వతంత్ర అభ్యర్థులకు ఎన్నికల సంఘం 75 రకాల గుర్తులను కేటాయించే విధంగా ఉత్తర్వులు జారీ చేసింది. బి ఫామ్ అందజేయని పార్టీ అభ్యర్థులకు వెంటనే ఇతర గుర్తులను కేటాయించనున్నారు. మున్సిపాలిటీల పరిధిలో ప్రధాన పార్టీల నాయకులు, అభ్యర్థులు చర్చలు చేస్తున్నారు. పోటీలో ఎవరిని నిలపాలి ఎవరిని ఉపసంహరించేలా చూడాలి తదితర అంశాలపై చర్చలు కొనసాగుతున్నాయి. నేటి సాయంత్రానికి కొలిక్కి వచ్చే అవకాశాలు కనిపిస్తున్నాయి. ఆ తర్వాత బి ఫామ్ లు అందజేసి ప్రచార రంగంలోకి దిగనున్నారు.

# రేపటితోముగియనున్నఉపసంహరణ గడువు

## మొదటి పేజీ తరువాయి..

ముగియనున్న నేపథ్యంలో రాజకీయ వాతావరణం తీవ్ర ఉత్కంఠకు దారి తీస్తోంది. యాదాద్రి భువనగిరి జిల్లాలో ముఖ్యంగా రెబల్ అభ్యర్థుల వ్యవహారం అన్ని పార్టీలకూ పెద్ద సవాల్‌గా మారింది. టికెట్లు దక్కని ఆశావాహులు స్వతంత్రులుగా బరిలోకి దిగడం, మరికొందరు ప్రత్యర్థి పార్టీలతో చేతులు కలపడం అధికారిక అభ్యర్థులకు మింగుడు పడని అంశంగా మారింది. ఈ పరిణామాలు పార్టీ నేతలకు నిద్ర లేకుండా చేస్తున్నాయి. మున్సిపల్ పాలన పగ్గాలు చేజిక్కించుకోవడమే లక్ష్యంగా ప్రధాన పార్టీలు గట్టి వ్యూహాలతో ముందుకు సాగుతున్నాయి. రిజర్వ్ స్థానాలతో పాటు జనరల్ స్థానాల నుంచీ భారీ సంఖ్యలో అభ్యర్థులు బరిలో ఉండటంతో పోటీ తీవ్రంగా మారింది. ఒక్కో వార్డులో బహుముఖ పోటీ కనిపిస్తోంది. బీఫాంల పంపిణీ విషయంలోనూ చివరి క్షణం వరకూ స్పష్టత లేకపోవడంతో ఆశావాహుల్లో తీవ్ర టెన్షన్ నెలకొంది. ఎవరికి పార్టీ అధికారిక గుర్తింపు లభిస్తుందన్న దానిపై ఉత్కంఠ కొనసాగుతోంది. అధిష్ఠానాన్ని ఒప్పించేందుకు కొందరు నేతలు చివరి ప్రయత్నాలు చేస్తున్నారు. రెబల్స్ ఉపసంహరణ జరగకపోతే ఓటు చీలిక తప్పదని, దాంతో పార్టీల లెక్కలు తారుమారు అయ్యే అవకాశముందని రాజకీయ వర్గాలు అంచనా వేస్తున్నాయి. ఈ క్రమంలోనే "స్వపక్షంలోనే విపక్షం" అన్న మాట మళ్లీ నిజమవుతోందన్న చర్చ జోరుగా సాగుతోంది. మొత్తానికి ఉపసంహరణ గడువు ముగిసే వరకూ అభ్యర్థుల్లో ఆందోళన తప్పదని, ఆ తర్వాతే మున్సిపల్ ఎన్నికల అసలైన చిత్రం బయటపడనుందని పరిశీలకులు అభిప్రాయపడుతున్నారు.

### రసవత్తరంగా మారుతున్న మున్సిపల్ ఎన్నికలు....

మున్సిపల్ పాలన పగ్గాలు చేజిక్కించుకోవాలనే లక్ష్యంతో అధికార, ప్రతిపక్ష పార్టీలు భారీ స్థాయిలో పోటీకి దిగాయి. రిజర్వ్ స్థానాలతో పాటు జనరల్ స్థానాల నుంచీ ఊహించని స్థాయిలో అభ్యర్థులు బరిలోకి రావడం ఎన్నికలను మరింత ఆసక్తికరంగా మార్చింది. ఒక్కో వార్డులో త్రిముఖ, చతుర్ముఖ పోటీ తప్పనిసరిగా మారుతుండటంతో ఓట్ల చీలికపై రాజకీయ వర్గాలు ఆందోళన వ్యక్తం చేస్తున్నాయి.

### చివరి క్షణంలోనే బీఫాంలు, ఉత్కంఠలో ఆశావాహులు...

పార్టీ బీఫాంల పంపిణీ వ్యవహారం ఎన్నికల రాజకీయాల్లో హాట్ టాపిక్‌గా మారింది. ఎవరికీ పార్టీ అధికారిక మద్దతు లభిస్తుందో అన్న అనిశ్చితి చివరి క్షణం వరకు కొనసాగుతోంది. బీఫాం దక్కుతుందన్న ఆశతో పలువురు ఆశావాహులు పార్టీ పెద్దల చుట్టూ తిరుగుతూ ప్రయత్నాలు ముమ్మరం చేశారు. కొందరు హైదరాబాద్ స్థాయిలో పార్టీ అధిష్ఠానాన్ని ఆశ్రయించగా, మరికొందరు స్థానిక నేతల సిఫారసులపై ఆశలు పెట్టుకున్నారు. ఈ క్రమంలో బీఫాం దక్కని ఆశావాహులు రెబల్స్‌గా మారి ఎన్నికల బరిలో కొనసాగుతామని స్పష్టంగా చెబుతున్నారు. ఇది అధికారిక అభ్యర్థులకు పెద్ద ప్రమాదంగా మారుతోంది.

### పార్టీ నేతలకు తప్పని తలనొప్పి...

రెబల్ అభ్యర్థులను ఉపసంహరణకు ఒప్పించేందుకు పార్టీ నేతలు తీవ్ర ప్రయత్నాలు చేస్తున్నారు. భవిష్యత్తులో పదవులు, అవకాశాలు ఇస్తామని హామీలు ఇస్తూ చర్చలు సాగుతున్నట్లు సమాచారం. అయినప్పటికీ కొందరు రెబల్స్ వెనక్కి తగ్గేందుకు సిద్ధంగా లేకపోవడం పార్టీ వ్యూహకర్తలను ఆందోళనకు గురిచేస్తోంది. రెబల్స్ ఉపసంహరణ జరగకపోతే అధికారిక అభ్యర్థులకు నష్టం తప్పదన్న అంచనాలు రాజకీయ వర్గాల్లో వినిపిస్తున్నాయి. ముఖ్యంగా సమీప పోటీ ఉన్న వార్డుల్లో రెబల్స్ కీలక పాత్ర పోషించే అవకాశం ఉందని విశ్లేషకులు చెబుతున్నారు.

### అభ్యర్థులకు తప్పని టెన్షన్.. టెన్షన్...

ఉపసంహరణ గడువు దగ్గర పడుతున్న కొద్దీ అభ్యర్థుల్లో టెన్షన్ మరింత పెరుగుతోంది. ఎవరెవరు బరిలో నిలుస్తారో, చివరికి పోటీ ఎలా ఉండబోతుందో అన్న ఉత్కంఠ కొనసాగుతోంది. అధికారిక అభ్యర్థులు రెబల్స్ వల్ల ఓట్ల చీలిక జరిగితే ఫలితాలు తారుమారు అవుతాయన్న భయంతో లెక్కలు వేసుకుంటున్నారు. స్వపక్షంలోనే విపక్షంఈ మొత్తం పరిణామాలు స్వపక్షంలోనే విపక్షంఅన్న నానుడిని మున్సిపల్ రాజకీయాల్లో మరోసారి నిజం చేస్తున్నాయి. ప్రత్యర్థి పార్టీలకన్నా స్వంత పార్టీలోని అసంతృప్త నేతలే పెద్ద సవాల్‌గా మారారని రాజకీయ పరిశీలకులు వ్యాఖ్యానిస్తున్నారు. మొత్తానికి రేపటితోముగియనున్న ఉపసంహరణ గడువు మున్సిపల్ ఎన్నికల భవితవ్యాన్ని నిర్ణయించే కీలక ఘట్టంగా మారనుంది. ఆ తర్వాతే అసలు రాజకీయ బలాబలాలు తేలనున్నాయని జిల్లా రాజకీయ వర్గాల్లో చర్చ జోరుగా సాగుతోంది.

# గూడు కట్టినా.. నిర్లక్ష్యం

## మొదటి పేజీ తరువాయి..

కేటాయింపుపై సంబంధిత అధికారులు ఇప్పటివరకు స్పష్టత ఇవ్వలేదు. లబ్ధిదారుల ఎంపిక, జాబితాల ఖరారు, పంపిణీ తేదీలపై అధికారిక ప్రకటన లేకపోవడం విమర్శలకు దారి తీస్తోంది. నిర్మాణం పూర్తయిన ఇళ్లు ఖాళీగా ఉండటంతో తలుపులు, కిటికీలు పాడవుతు న్నాయి. గోడలకు పగుళ్లు వస్తున్నాయి. విద్యుత్, నీటి సదుపాయాలు నిర్వీర్యమవు తున్నాయని స్థానికులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. కొన్నిచోట్ల అసాంఘిక కార్యకలాపాలకు అడ్డాగా మారుతున్నాయన్న ఆరోపణలూ వినిపిస్తున్నాయి. ఇదిలా ఉండగా, రెండు పడకల ఇళ్ల కోసం ఏళ్ల తరబడి దరఖాస్తులు చేసుకున్న పేద కుటుంబాలు ఇప్పటికీ అద్దె ఇళ్లలోనే జీవనం సాగిస్తున్నాయి. ఇళ్లు కళ్లముందే ఉన్నా అందులోకి వెళ్లలేకపోవడం బాధాకరం" అంటూ లబ్ధిదారులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇళ్ల పంపిణీపై అధికారుల మౌనం అనేక అనుమానాలకు తావిస్తోంది. ఇళ్లను ఇలాగే ఖాళీగా ఉంచితే ప్రజాధనం వృథా కావడమే కాకుండా, మరమ్మతులకు అదనపు వ్యయం తప్పదని నిపుణులు హెచ్చరిస్తున్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి రెండు పడకల ఇళ్ల పంపిణీపై స్పష్టమైన నిర్ణయం తీసుకోవాలని జిల్లా వ్యాప్తంగా ప్రజలు కోరుతున్నారు.

### ఇళ్ల నిర్మాణం పూర్తయినా..

ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా అనేక మండలాల్లో, మున్సిపాలిటీల్లో రెండు పడకల ఇళ్ల నిర్మాణం పూర్తై నెలలు గడుస్తున్నా, ప్రారంభోత్సవాలు జరగలేదు. తాళాలు వేయకుండానే ఇళ్లు ఖాళీగా ఉండటంతో తలుపులు, కిటికీలుదెబ్బతింటున్నాయి. గోడలకు పగుళ్లు వస్తున్నాయి విద్యుత్, నీటి సౌకర్యాలు పనికిరాకుండా మారుతున్నాయికొన్నిచోట్ల అక్రమ ప్రవేశాలు, అసాంఘిక కార్యకలాపాలకు అడ్డాగా మారుతున్నాయని స్థానికులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఇదిలా ఉండగా ఉమ్మడి నల్గొండ జిల్లా పరిధిలోని 12 అసెంబ్లీ నియోజకవర్గాల్లో గత ప్రభుత్వ హయాంలో సుమారుగా 20 వేలు ఇల్లు మంజూరు చేసినప్పటికీ, ఇందులో కేవలం కేవలం 6360 ఇల్లు మాత్రమే పూర్తి అయినాయి .ఇందులో ఇప్పటికే 1644 ఇళ్ళను పంపిణీ చేసినట్లు అధికారులగణాంకాలువెల్లడిస్తున్నాయి .ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా 4716 ఇండ్లు నిర్మాణం పూర్తిచేసుకుని ఏళ్లుగడిచిపోతున్న నేటికీ పంపిణీ నోచుకోకుండా పోవడంతో లక్షల రూపాయలతో నిర్మించిన ఇండ్లు నిరూపయోగగానే దర్శనమిస్తున్నాయి. ప్రస్తుతం భువనగిరి నియోజకవర్గంలో 611, నకిరేకల్ నియోజకవర్గంలో 534 ,తుంగతుర్తి నియోజకవర్గంలో 211 ,ఆలేరు నియోజకవర్గం లో రెండు, కోదాడ నియోజకవర్గం లో 560, మిర్యాలగూడ నియోజకవర్గంలో 640, నల్గొండ నియోజ కవర్గంలో 710 ,సూర్యాపేట నియోజకవర్గంలో 1358 ఇండ్లు రెండు పడకల ఇండ్ల నిర్మాణ పథకంలో ఇల్లు పూర్తి చేసుకున్నట్లు తెలుస్తుంది.

### లబ్ధిదారుల నిరీక్షణలు.. నిరాశగా...

రెండు పడకల ఇళ్ల కోసం ఏళ్ల తరబడి దరఖాస్తులు చేసుకున్న పేద కుటుంబాలు ఇప్పటికీ ఆశతో ఎదురు చూస్తున్నాయి. అద్దె ఇళ్లలో ఉంటూ అప్పులు పెరిగిపోయాయి. ఇళ్లు కళ్లముందే కనిపిస్తున్నా అందులోకి వెళ్లలేని పరిస్థితి బాధాకరం" అని పలువురు లబ్ధిదారులు వాపోతున్నారు. కొన్ని ప్రాంతాల్లో లబ్ధిదారుల జాబితాలు ఖరారు కాకపోవడం, మరికొన్ని చోట్ల జాబితాలపై అభ్యంతరాలు రావడం వల్ల ప్రక్రియ ఆగిపోయిందన్న ఆరోపణలు వినిపిస్తున్నాయి.

### అధికారుల మౌనం.. పెరుగుతున్న అనుమానాలు....

ఇళ్ల పంపిణీపై ప్రజాప్రతినిధులు, అధికారులు స్పష్టమైన తేదీలు ప్రకటించకపోవడంతో అనుమానాలు పెరుగుతున్నాయి. పరిపాలనా జాప్యమా? ఎన్నికల కారణమా? లబ్ధిదారుల ఎంపికలో తలెత్తిన వివాదాలా? అన్న ప్రశ్నలకు ఇప్పటికీ సమాధానం లభించడం లేదు. అధికారుల మౌనం పేదల సహనాన్ని పరీక్షిస్తోంది.

### ప్రజాధనం వృథా అయ్యే ప్రమాదం...

ఇళ్లు ఎక్కువ కాలం ఖాళీగా ఉండటం వల్ల నిర్మాణ వ్యయం వృథా కావడమే కాకుండా, మరమ్మతులకు అదనపు ఖర్చు పడే పరిస్థితి ఏర్పడుతుందని నిపుణులు హెచ్చరిస్తున్నారు. ప్రభుత్వ ఆస్తుల సంరక్షణపై కూడా ప్రశ్నలు తలెత్తుతున్నాయి. ప్రభుత్వం తక్షణం స్పందించాలి పేదలకు గౌరవప్రదమైన నివాసం కల్పించాలన్న ఉద్దేశంతో నిర్మించిన రెండు పడకల ఇళ్లను ఇలా నిర్లక్ష్యానికి గురిచేస్తే ప్రజల్లో ప్రభుత్వంపై విశ్వాసం దెబ్బతినే ప్రమాదం ఉందని పలువురు అభిప్రాయపడుతున్నారు. ఇళ్ల పంపిణీపై స్పష్టమైన కార్యాచరణ ప్రణాళిక ప్రకటించాలని, లబ్ధిదారుల జాబితాలను పారదర్శకంగా వెల్లడించాలని, శిథిలావస్థకు చేరకుండా భద్రతా, సంరక్షణ చర్యలు చేపట్టాలనిఉమ్మడి జిల్లా వ్యాప్తంగా ప్రజలు ప్రభుత్వాన్ని కోరుతున్నారు.

# ఎన్నికల సన్నద్ధంపై అభ్యర్థులకు మంత్రి దిశా నిర్దేశం

నల్గొండ ప్రభాతవార్త ఫిబ్రవరి 1

నల్గొండ మున్సిపల్ కార్పొరేషన్ అభ్యర్థుల ఖరారులో కాంగ్రెస్ పార్టీ సామాజిక వర్గాల వారిగా సామాన్యాయం పాటించడంతో పాటు బీసీలకు పెద్దపీట వేశామని రాష్ట్ర రోడ్లు, భవనాలు, సినిమటోగ్రఫీ శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి అన్నారు. నల్లగొండ మున్సిపల్ కార్పొరేషన్ కాంగ్రెస్ పార్టీ కార్పొరేటర్ అభ్యర్థులతో ఆదివారం మంత్రి కోమటి రెడ్డి వెంకట్ రెడ్డి జూమ్ మీటింగ్ నిర్వహించారు. ఎన్నికల సన్నద్ధంపై అభ్యర్థులకు దిశా నిర్దేశకం చేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ మీరు గెలిస్తే.. నేను గెలిచినట్టే..మీ గెలుపు..నా గెలుపు..పేద వాళ్ల గెలుపు అని తెలిపారు. 48 కి 48 మంది కార్పొరేటర్లు తెలిస్తే నల్లగొండ అభివృద్ధికి ఎన్ని నిధులైన తీసుకువస్తానని అన్నారు. బీసీలకు 70శాతం సీట్లు కేటాయించాం..నల్లగొండ టికెట్ కేటాయింపులో రాష్ట్రానికి ఆదర్శగా ఉన్నదని వెల్లడించారు. అన్ని వర్గాల వారిని కలుపుకొని ముందుకు వెళ్లి విజయం సాధించాలని కోరారు. మీరు గెలిచి రండి...అభివృద్ధి నాకు వదిలేయండి అని మంత్రి పేర్కొన్నారు. నల్గొండ మున్సిపల్ కార్పొరేషన్ లో అన్ని సీట్లు గెలిస్తే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని అడిగి ఎన్ని నిధులు అయినా తెస్తానని స్పష్టం చేశారు. కాంగ్రెస్ పార్టీ నుంచి కార్పొరేటర్ అభ్యర్థుల గెలుపు ద్వారా పేద ప్రజలకు మేలు జరుగుతుందని అన్నారు. ప్రజల దగ్గరికి ఓట్ల కోసం ఎట్లా పోతామో...వారి మంచి చెడులో కూడా అంతే భాగస్వామ్యం కావాలని సూచించారు. పేదవారికి కష్టమొస్తే..నా కళ్లలో నీళ్లు నీళ్లు తిరుగుతాయని తెలిపారు. 30ఏళ్లుగా నా నల్లగొండ ప్రజలకు నేనేంటో తెలుసు, నల్లగొండ అభివృద్ధి కోసం ఎంతో కృషి చేశానని, ఇంకా చేయాల్సింది ఎంతో ఉందన్నారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలు ప్రతి గడపకు చేరేలా చేస్తానని తెలిపారు. ప్రతి ఓటరును కలవండి..వారికి భరోసా ఇవ్వాలని కోరారు. నల్లగొండ లో నేను ఉండగా అశాంతికి తావు ఉండదని స్పష్టం చేశారు. అధికార పార్టీ కార్పొరేటర్లు గెలిస్తే నా దగ్గరికి వచ్చి అభివృద్ధి, సంక్షేమ పనులు చేసుకోవచ్చని తెలిపారు. ఇవాళ పేపర్లో రైలు కింద పడి ఆత్మహత్య చేసుకున్న కథనం చూసి చలించిపోయానని ఆవేదన వ్యక్తం చేశారు. వారు రావి నారాయణ రెడ్డి గ్రామస్థులు అని, వారి కష్టం తెలిస్తే సాయం చేసేవాడిని అన్నారు. ఇంటర్మీడియట్ చదివే పిల్లలతో కలసి సూసైడ్ చేసుకున్నారని తెలిసి చాలా బాధ వద్దానని మంత్రి పేర్కొన్నారు. పేద వాళ్ళ బాధలు ఏంటో నాకు తెలుసని...అట్లాంటి బాధలు నాకు తెలియాలంటే మీరు మీ డివిజన్లలో ప్రతి నిధులుగా ఎన్నిక కావాలని తెలిపారు. పేద ప్రజలకు మేలు చేయడం కోసమే మీరు కార్పొరేటర్లుగా ఎన్నిక కావాలని అన్నారుఖచ్చితంగా అన్ని స్థానాల్లో విజయం సాధించాలని కార్పొరేటర్ అభ్యర్థులకు ఆల్ ది బెస్ట్ చెప్పారు. ఈ జూమ్ మీటింగ్ లో నల్లగొండ మాజీ మున్సిపల్ చైర్మన్ బుర్రి శ్రీనివాస్ రెడ్డి, తిప్పర్తి మాజీ జెడ్పిటిసి పాశం రామ్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ మేయర్ అభ్యర్థి బుర్రి చైతన్య శ్రీనివాస్ రెడ్డి, నల్లగొండ మాజీ మున్సిపల్ చైర్ పర్సన్ బొడ్డుపల్లి లక్ష్మీ శ్రీనివాస్, నల్లగొండ మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ అబ్బగోని రమేష్ గౌడ్, కార్పొరేటర్ అభ్యర్థులు, పలువురు మాజీ కౌన్సిలర్లు పాల్గొన్నారు

# నేటి నుండి ఇంటర్ ప్రయోగ పరీక్షలు పకడ్బందీగా పరీక్షల నిర్వహణ జిల్లాలో 38 కేంద్రాలు ఏర్పాటు

**నడిగూడెం, ఫిబ్రవరి 1, ప్రభాతవార్త**

:జిల్లాలో ఇంటర్మీడియట్ సైన్స్ విద్యార్థులకు ప్రయోగ పరీక్షలు నేటి నుండి ప్రారంభం కానున్నాయి. ఈ మేరకు ఇంటర్మీడియట్ జిల్లా విద్యాశాఖ అధికారులు ఏర్పాట్లు సిద్ధం చేశారు. ఈనెల 2 నుంచి 21 వరకు పరీక్షలు పకడ్బందీగా నిర్వహించేందుకు ఏర్పాట్లు చేశారు. కేంద్రాల్లో సీసీ కెమెరాల పర్యవేక్షణలో పరీక్షలు జరగనున్నాయి. జిల్లాలో 38 పరీక్షా కేంద్రాలు ఏర్పాటు చేశారు.8,343 మంది విద్యార్థులు పరీక్షలు రాయనున్నారు. ద్వితీయ సంవత్సరం జనరల్ విద్యార్థులు 5,323 మంది, వృత్తి విద్యా కోర్సుల విద్యార్థులు 1,445 మంది ఒకేషనల్ మొదటి సంవత్సరం విద్యార్థులు 1,527 మంది పరీక్షలు వ్రాయనున్నారు. హాల్ టికెట్లు ఇంటర్ బోర్డు వెబ్సైట్ నుండి డౌన్లోడ్ చేసుకున్నారు. ప్రైవేటు కళాశాల యాజమాన్యం హాల్ టికెట్లు ఇవ్వడంలో ఇబ్బందుల గురిచేస్తే వెంటనే సమాచారం ఇవ్వాలని జిల్లా ఇంటర్ విద్యాశాఖ అధికారులు తెలిపారు. పరీక్షల నిర్వహణకు ఇద్దరూ ఫ్లయింగ్ స్క్వాడ్ లు, ఏర్పాటు చేశారు. ఈ బృందంలో ప్రభుత్వ అధ్యాపకుడు, పోలీస్, రెవెన్యూ శాఖల నుంచి ఒకరు సభ్యులుగా ఉంటారు. 38 మంది సిఎస్ లను, 250 మంది ఎగ్జామినర్స్, ముగ్గురు డిఇసి సభ్యులను నియమించారు. ఉదయం 9 గంటల నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు తిరిగి మధ్యాహ్నం రెండు గంటల నుంచి సాయంత్రం ఐదు గంటల వరకు పరీక్షలు నిర్వహిస్తారు. పరీక్షా కేంద్రాల వద్ద 144 సెక్షన్ అమలులో ఉంటుంది. పరీక్షా కేంద్రాల సమీపంలో జిరాక్స్ సెంటర్లో మూసివేస్తారు. పోలీసు బందోబస్తు ఏర్పాటు చేస్తున్నారు. పకడ్బందీగా పరీక్షలు నిర్వహణకు అధికారులు అన్ని ఏర్పాట్లు సిద్ధం చేశారు.

## రాజేష్ కుటుంబానికి న్యాయం చేయాలి

**నడిగూడెం, ఫిబ్రవరి 1, ప్రభాతవార్త**

:కోదాడ పట్టణానికి చెందిన కర్ల రాజేష్ మృతి ముమ్మాటికీ పోలీస్ ల హత్యే అని ఎంఆర్పిఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు మంద కృష్ణ మాదిగ అన్నారు. ఆదివారం ఎంఆర్పిఎస్ మండల అధ్యక్షుడు సైదులు అధ్యక్షతన ఏర్పాటు చేసిన కర్ల రాజేష్ సంతాప సభ కార్యక్రమానికి ఆయన ముఖ్యఅధితిగా హాజరై మాట్లాడారు.సీఎం రిలీఫండ్ కేసులో ఏ4 గా ఉన్న రాజేష్ ను పోలీస్ లు చిత్రహింసలు పెట్టడం తోనే మరణించాడని అన్నారు. రాజేష్ మృతి కి కారణమైన చిలుకూరు ఎస్ఐ సురేష్ రెడ్డి ని సస్పెండ్ చేయాలని, బాధిత కుటుంబాన్నికి న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. ఎంఆర్పిఎస్ ఉద్యమం చేస్తుంటే మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి దంపతులు మాత్రం రెడ్డి పోలీస్ అధికారులను కాపాడుకునే పనిలో ఉన్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ కేసు లో రాజేష్ పై కేసు నమోదు నుండి మొదలు పోస్టుమార్టం వీడియో రి.కార్డు చేసే వరకు అందరూ రెడ్డి లే ఉన్నందున మోనం వహిస్తున్నారని అన్నారు. రాష్ట్రం లో ప్రతిపక్షాలైన బిఆర్ఎస్, బీజేపీ,సిపిఎం, సిపిఎం అగ్రనాయకులతో పాటు, లాకప్ డెత్ జరిగితే




పరామర్శించే సమయం రాష్ట్ర డిజిపి కి దొరకడం లేదా అని ప్రశ్నించారు. ఈ సభ లో హై కోర్టు న్యాయమూర్తి అంబెడ్కర్, బిఆర్ఎస్ గ్రామ శాఖ అధ్యక్షులు ఉపేందర్, సిపిఎం పార్టీ మండల కార్యదర్శి సత్యనారాయణ, నడిగూడెం మాజీ సర్పంచ్ సుధాకర్,ఎంఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షులు నవీన్ కుమార్, ఎంజెఎఫ్ నాయకులు రాంబాబు, బీజేపీ నాయకుడు రామకృష్ణారెడ్డి, బిఆర్ఎస్ నాయకులు, జలిల్, మహేష్,ఎంఆర్పిఎస్ సీనియర్ నాయకులు అర్జున్,శ్రీను,తదితరులు పాల్గొన్నారు.

# బిఆర్ఎస్ నిరసన

**నడిగూడెం, ఫిబ్రవరి 1, ప్రభాతవార్త:**

తెలంగాణ రాష్ట్ర సమితి వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పిలుపుమేరకు కోదాడ నియోజకవర్గ ఇన్చార్జ్ మాజీ శాసనసభ్యులు బొల్లం మల్లయ్య యాదవ్ ఆదేశాల మేరకు నడిగూడెం మండల కేంద్రంలో తెలంగాణ రాష్ట్ర సాధకుడు, తెలంగాణ రాష్ట్ర తొలి ముఖ్యమంత్రివర్యులు కేసీఆర్ వ్యక్తిగతంగా అగౌరవపరచడమే ఏకైక లక్ష్యంగా చేసుకొని రాష్ట్ర ప్రభుత్వం అధికారాన్ని దుర్వినియోగం చేస్తూ, చట్టాలను సైతం లెక్కచేయకుండా న్యాయవ్యవస్థను కించపరుస్తూ సిట్ నోటీసుల పేరుతో దుర్మార్గంగా వ్యవహరిస్తూ, సిట్ అధికారుల తీరును నిరసిస్తూ, ప్రభుత్వ వైఖరిని ఖండిస్తూ బీఆర్ఎస్ పార్టీ రాష్ట్ర కమిటీ పిలుపుమేరకు నడిగూడెం మండల కేంద్రంలో ఆదివారం నల్ల బ్యాడ్జీలతో శాంతియుతంగా నిరసన కార్యక్రమం నిర్వహించారు .అదేవిధంగా ప్రభుత్వంపై తీవ్ర విమర్శలు చేశారు. ఆచరణ సాధ్యం కానీ హామీలతో మాయమాటలతో ఆరు గ్యారెంటీలు 420 అబద్ధపు హామీలతో పబ్బం గడుపుతున్న ఈ కాంగ్రెస్ ప్రభుత్వాన్ని ఎండగట్టే దిశగా పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మండల సమన్వయ నాయకులు అనంతుల ఆంజనేయులు, గ్రామ శాఖ అధ్యక్షులు బోనగిరి ఉపేందర్, మాజీ సర్పంచ్ దున్న సుధాకర్, బి ఆర్ ఎస్ నాయకులు దున్న ప్రవీణ్, మహమ్మద్ రఫీ,కురాకుల కృష్ణమూర్తి, పోలంపల్లి వెంకన్న, వల్లెపు శ్రీను, మేకల వీరబాబు, ఎస్కే జలీల్ ,దున్న రవి , కన్నెబోయిన మురళీకృష్ణ ,కుంభజడ శ్రీను, గంట పంగు సుదీప్ ,జలగం శివకృష్ణ, రంగెల్ల లింగయ్య, దున్న ప్రమోదు, బడుగుల వెంకటేష్ ,కన్నెబోయిన నాగబాబు, పల్లపు తిరుమల, పోలె బోయిన నాగరాజు, పాతకోట్ల మహేష్ ,మండవ అనిల్, దున్న అర్జున్, లక్ష్మయ్య, దున్న సురేష్ ,చిమట మహేష్ తదితరులు పాల్గొన్నారు.

# దోమల నివారణ చర్యలు

**నడిగూడెం, ఫిబ్రవరి 1, ప్రభాతవార్త**

:గ్రామాల్లో నూతన సర్పంచులు, వార్డు సభ్యులు దోమల నివారణ చర్యలు చేపట్టారు. గత మూడు నాలుగు రోజులుగా గ్రామాల్లో దోమల నివారణ మందు పిచికారి చేయిస్తున్నారు. దోమల బెడద తీవ్రంగా ఉంది. ప్రజలు దోమ కాటుకు జ్వరాల బారిన పడుతున్నారు. దీంతో నూతన గ్రామపంచాయతీ పాలకవర్గాలు సమస్యను పరిష్కరించే దిశగా దోమల నివారణ మందు పిచికారి చేయిస్తున్నారు. నడిగూడెం, సిరిపురం, వల్లపురం, చెన్నకేశవపురం, రామాపురం, తెల్లబెల్లి, ఈకే పేట తండా తదితర గ్రామాలలో దోమల నివారణ మందు స్ప్రే చేస్తున్నారు. ఎక్కడ చూసినా దోమలు తీవ్రంగా ఉన్నాయి. మురుగు కాల్వలను ఎప్పటికప్పుడు శుభ్రం చేస్తున్నప్పటికీ ఫలితం ఉండడం లేదు. పెద్ద సైజులో దోమలు ఉండి కుడుతుండడంతో ప్రజలు జ్వరాన బారిన పడుతున్నారు. ప్రభుత్వ కార్యాలయాల్లో, విద్యాసంస్థల్లో,

## కెసిఆర్ కు నోటీసుల జారీ తో రేవంత్ పతనం షురూ

**కోదాడ, ఫిబ్రవరి 1, ప్రభాతవార్త :**

14 సంవత్సరాలు అలుపెరగని పోరాటం చేసి అప్పటి కాంగ్రెస్ కేంద్ర ప్రభుత్వం మెడలు వంచి రాష్ట్రాన్ని సాధించిన ఉద్యమ నేత మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ కి నోటీసులు జారీ చేయడంతో సీఎం రేవంత్ రెడ్డి పతనం షురూ అయిందని మాజీ ఎమ్మెల్యే బొల్లం మల్లయ్య యాదవ్ తీవ్ర స్థాయిలో ధ్వజమెత్తారు. మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ కు నోటీలు జారీచేయడాన్ని నిరసిస్తూ ఆదివారం పట్టణంలోని ప్రధాన రహదారిపై వందలాదిమంది బిఆర్ఎస్ శ్రేణులతో ఆయన నల్ల జెండాలతో జై తెలంగాణ, జై కేసీఆర్, సీఎం డౌన్ డౌన్ అంటూ నినాదాలు చేస్తూ భారీ బైక్ ర్యాలీ నిర్వహించారు. కొద్దిసేపు గాంధీ విగ్రహం ఎదుట నోటికి నల్ల వస్త్రాలు ధరించి నిరసన తెలిపారు. అనంతరం బస్టాండ్ ఎదుట సీఎం రేవంత్ రెడ్డి చొక్కా దగ్ధం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో పాలన చేతకాని దద్దమ్మ ప్రభుత్వం నడుస్తుందని విమర్శించారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీలు నెరవేర్చలేక ప్రజలను మభ్య పెట్టేందుకే ఈ నోటీసుల జారీ అన్నారు. అవినీతిలో కూరుకుపోయి కుంభకోణాలతో మంత్రులతో సహా ఎవరికి వారు కోట్లాది రూపాయల కమిషన్లు దండుకుంటూ పాలనను గాలికి



వదిలేసారని తీవ్ర స్థాయిలో మండిపడ్డారు. కడిగిన ముత్యంలా కేసీఆర్ సిట్ కు సమాధానం ఇచ్చి తిరిగి వస్తారని స్పష్టం చేశారు. రాష్ట్రాన్ని మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ దేశంలో నెంబర్ వన్ గా నిలిపితే రేవంత్ రెడ్డి అదో పాతాళానికి తీసుకువెళ్లాడన్నారు. యావత్ తెలంగాణ ప్రజల గుండెల్లో ఉద్యమనేత కేసీఆర్ చిరస్థాయిగా ఉన్నారని, కెసిఆర్ ను తిరిగి ముఖ్యమంత్రిగా చూడాలన్నదే ప్రజల ఆకాంక్ష అన్నారు. కెసిఆర్ పై నిందలు మోపటం సూర్యుడు పై ఉమ్మి వేయటమేనన్నారు. కక్ష సాధింపు చర్యలతో కేసీఆర్ను బదనాం చేయటం ఎవరి వల్ల కాదన్నారు. కాగా చిలుకూరు, అనంతగిరి, మునగాల,మోతే, కోదాడ, నడిగూడెం మండల కేంద్రాలలో టిఆర్ఎస్ శ్రేణులు నల్లజెండాలతో నిరసన తెలిపారు. ఈ ర్యాలీలో పట్టణ అధ్యక్షుడు నయీమ్, భూపాల్ రెడ్డి, బట్టు శివాజీ, కర్ల సుందర్ బాబు, భాగ్యమ్మ, లలిత, మామిడి రామారావు, కరీం, కవిత,శెట్టి సురేష్, అలవాల వెంకట్ బిఆర్ఎస్ కార్యకర్తలు పాల్గొన్నారు.

## కష్టపడి చదివి ఉన్నత శిఖరాలను అధిరోహించాలి



**కోదాడ, ఫిబ్రవరి 1 ప్రభాతవార్త :**

పదో తరగతి విద్యార్థులు కష్టపడి చదివి ఉన్నత శిఖరాలను అధిరోహించాలని సూర్యాపేట జిల్లా షెడ్యూల్డ్ కులాల అభివృద్ధి అధికారి దయానందరాణి పేర్కొన్నారు. ఆదివారం స్థానిక బాలుర ఉన్నత పాఠశాలలో తాలూకా పరిధిలోని ఎస్సీ సంక్షేమ వసతి గృహాల పదో తరగతి విద్యార్థులకు ప్రేరణ, శిక్షణ తరగతులు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పరీక్షల సమయంలో ఒత్తిడిని అధిగమించి, ప్రణాళికాబద్ధంగా చదివి మంచి ఫలితాలు సాధించాలని సూచించారు.వసతి గృహాల్లో ఉంటూ చదివే విద్యార్థులు ఉత్తమ ఫలితాలు సాధించి మంచి పేరు ప్రఖ్యాతలు తీసుకురావాలని పిలుపునిచ్చారు. ఎంఈఓ షేక్ సలీం మాట్లాడుతూ విద్యార్థుల భవిష్యత్తుకు పదో తరగతి పునాది వంటిదని, దీనిని సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో ఇన్చార్జి ప్రధానోపాధ్యాయులు మార్కండేయులు, ఉపాధ్యాయులు బడుగుల సైదులు, హెడ్మాస్టర్, వార్డెన్లు పద్మా, రుక్మిణి, వరప్రసాద్, హరికృష్ణ, బాలకృష్ణ, ప్రభాకర్, నాగరాజు, రమేష్, సైదులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## కెసిఆర్ పై సిట్ విచారణకు నిరసనగా మండల వ్యాప్తంగా బిఆర్ఎస్ ఆందోళనలు

**మునగాల, ఫిబ్రవరి 1, ప్రభాతవార్త**

: తెలంగాణ స్వరాష్ట్ర సాధకుడు మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ పై సిట్ విచారణ పేరు తో అక్రమ కేసులు బనాయించడం పట్ల తెలంగాణ రాష్ట్రంలో ప్రజా ఉద్యమానికి సిద్ధమవుతామని బిఆర్ఎస్ మండల అధ్యక్షుడు తొగరు రమేష్ అన్నారు, కెసిఆర్ పై సిట్ దర్యాప్తును నిరసిస్తూ బిఆర్ఎస్ రాష్ట్ర కమిటీఆదివారం రాష్ట్రవ్యాప్త ఆందోళనకు పిలుపునివ్వగా మండల వ్యాప్తంగా గ్రామాలలో పార్టీ శ్రేణులు నల్లబ్యాడ్జీలు ధరించి రాష్ట్ర ప్రభుత్వ దిష్టిబొమ్మ దహనం కార్యక్రమాలు నిర్వహించారు. మండల కేంద్రంలో బీఆర్ఎస్ పార్టీ శ్రేణులు రాష్ట్ర ప్రభుత్వ దిష్టిబొమ్మ దహనం చేస్తుండగా అడ్డుకున్న పోలీసులు, పార్టీ ముఖ్య నాయకులను అరెస్టు చేసి పోలీస్ స్టేషన్ కు తరలించారు, దీంతో పార్టీ కార్యకర్తలు నిరసనకు దిగి పోలీస్ స్టేషన్ ఎదుట బైఠాయించి ధర్నాకు దిగారు, ఈ సందర్భంగా బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు తొగరు రమేష్ మాట్లాడుతూ ఫోన్ ట్రాపింగ్ కేసు పేరుతో మున్సిపల్ ఎన్నికల ముందు సిట్ విచారణకు హాజరు కావాలని కెసిఆర్ పై రేవంత్ రెడ్డి ప్రభుత్వం కుట్ర పూరితమైనటువంటి కేసులు నమోదు చేస్తూ దర్యాప్తు పేరుతో కెసిఆర్ ప్రతిష్టని తగ్గించేందుకు ప్రయత్నిస్తుందన్నారు, ప్రత్యేక తెలంగాణ రాష్ట్రాన్ని సాధించి పది సంవత్సరాల కాలంలో రాష్ట్రాన్ని అన్ని రంగాలలో అభివృద్ధి దిశలో నడిపించిన తెలంగాణ జాతిపిత కెసిఆర్ పట్ల రేవంత్ రెడ్డి ప్రభుత్వం అనుసరిస్తున్న కుట్రపూరితమైన దుశ్చర్యలు తక్షణమే వెనక్కు తీసుకోవాలని లేని ఎడల రాష్ట్ర ప్రజలే రేవంత్ రెడ్డి ప్రభుత్వానికి తగిన బుద్ధి చెబుతారన్నారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు సుంకరి అజయ్ కుమార్,మాజీ పిఎసిఎస్ చైర్మన్లు కందిబండ సత్యనారాయణ, తొగరు సీతారాములు, రాంరెడ్డి, సర్పంచులు సురేందర్ రెడ్డి, మొగిలిచర్ల సత్యనారాయణ, బుసి వెంకటేశ్వర్లు, ఉడుం కృష్ణ, ఎల్పి రామయ్య, పొనుగోటి రంగా, దొంగరి శ్రీను, జితేందర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



# గుర్రంపోడులో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దిష్టిబొమ్మ దగ్ధం

**నల్లగొండ దేవరకొండ రహదారిపై బీఆర్ఎస్ శ్రేణుల భారీ రాస్తారోకో**

గుర్రంపోడు, ఫిబ్రవరి 01, ప్రభాతవార్త



తెలంగాణ రాష్ట్ర తొలి ముఖ్యమంత్రి,బీఆర్ఎస్ అధినేత కల్వకుంట్ల చంద్రశేఖర్ రావుపై ప్రభుత్వం అనుసరిస్తున్న రాజకీయ కక్షసాధింపు చర్యలను నిరసిస్తూ ఆదివారం గుర్రంపోడు మండల కేంద్రంలో బీఆర్ఎస్ శ్రేణులు ఉవ్వెత్తున నిరసన చేపట్టారు.బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పిలుపు మేరకు మండల పార్టీ అధ్యక్షుడు నాగులవంచ తిరుపతిరావు ఆధ్వర్యంలో నల్లగొండదేవరకొండ ప్రధాన రహదారిపై భారీ రాస్తారోకో నిర్వహించారు.ఈ సందర్భంగా రహదారిపై బైఠాయించిన నాయకులు కార్యకర్తలు ప్రభుత్వ వ్యతిరేక నినాదాలతో హోరెత్తించారు.అనంతరం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దిష్టిబొమ్మను దహనం చేశారు. రాస్తారోకోతో కిలోమీటర్ల మేర వాహనాలు నిలిచిపోవడంతో ట్రాఫిక్‌కు తీవ్ర అంతరాయం ఏర్పడింది.సమాచారం అందుకున్న పోలీసులు అక్కడికి చేరుకుని నిరసనకారులకు సర్దిచెప్పారు.అక్రమ కేసులు బనాయించడం ఆపాలని డిమాండ్ చేస్తూ బీఆర్ఎస్ శ్రేణులు నిరసన విరమించాయి.ఈ సందర్భంగా తిరుపతిరావు మాట్లాడుతూ..తెలంగాణ రాష్ట్ర సాధకుడు కేసీఆర్‌ను రాజకీయంగా వేధించేందుకే కాంగ్రెస్ ప్రభుత్వం అక్రమ కేసులతో ఇబ్బందులకు గురిచేస్తోందని మండిపడ్డారు.ఈ కార్యక్రమంలో మండల పార్టీ నాయకులు,వివిధ గ్రామాల సర్పంచులు,ఎంపీటీసీలు, తెలంగాణ ఉద్యమ నాయకులు, కార్యకర్తలు,కేసీఆర్ అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# చామలేడులో ఘనంగా శ్రీ ఉమామహేశ్వర స్వామి కళ్యాణం

గుర్రంపోడు,ఫిబ్రవరి 01, ప్రభాతవార్త:



గుర్రంపోడు మండలం చామలేడు గ్రామంలోని శ్రీ శ్రీ ఉమామహేశ్వర దేవాలయంలో మాఘమాసాన్ని పురస్కరించుకుని ఆదివారం శివ పార్వతుల కళ్యాణ మహోత్సవం అత్యంత వైభవంగా జరిగింది. లోకకళ్యాణార్థం నిర్వహించిన ఈ వేడుకలో భాగంగా సత్యనారాయణ స్వామి వ్రతాన్ని కూడా భక్తిశ్రద్ధలతో నిర్వహించారు.హైదరాబాద్ వాస్తవ్యులు పెండ్యాల రాంబాబు రావు తనూజ దంపతుల ఆధ్వర్యంలో ఈ పూజా కార్యక్రమాలు జరిగాయి. ఆగమ శాస్త్ర పండితులు అన్నేపర్తి శివాజీ శర్మ, కాటేపల్లి సాయి చక్రధర్ శర్మల పర్యవేక్షణలో ఆలయ అర్చకులు కొప్పోజు నాగరాజు వేద మంత్రోచ్ఛారణల మధ్య కళ్యాణ ఘట్టాన్ని శాస్త్రోక్తంగా పూర్తి చేశారు.ఈ కార్యక్రమంలో అన్నేపర్తి వెంకటరమణ శర్మ, రాజేశ్వరి,ఏలూరి జ్యోతి, ఏలూరి దీపక్ రావుఉష కుటుంబ సభ్యులు,శివ స్వాములు మరియు చామలేడు గ్రామ ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొని స్వామివారిని దర్శించుకున్నారు.కళ్యాణం అనంతరం భక్తులకు తీర్థప్రసాదాలు అందజేసి, అన్నదాన కార్యక్రమం నిర్వహించారు.

# పూర్వ విద్యార్థుల సమ్మేళనం



పెద్దవూర ఫిబ్రవరి 1 ప్రభాత వార్త

మండల కేంద్రంలోని శాంతినికేతన్ ఉన్నత పాఠశాల ఆదివారం !!పదవ తరగతి 20132014 బ్యాచ్ కు చెందిన విద్యార్థులు,మండల కేంద్రం లోని రాఘవేంద్ర ఫంక్షన్ హాల్లో ప్రిన్సిపాల్ నద్ది ఆంజనేయులు,ఉపాధ్యాయులు ఆధ్వర్యంలోజ్యోతి ప్రజ్వలన చేసి,కేక్ కట్ చేసి స్వీట్లు పంచుకొని ఆత్మీయ సమ్మేళనం నిర్వహించారు. ఈ సందర్భంగా పూర్వ విద్యార్థులు 40 మంది తమ అనుభవాలను పంచుకుంటూ !!ఆనాటి జ్ఞాపకాలను, తీపి గుర్తులను నెమరు వేసుకున్నారు.ఈ స్నేహితులు గతంలో తమ తోటి స్నేహితుల కష్టసుఖాలను పంచుకొని అనారోగ్యానికి గురైనా,మృతి చెందిన స్నేహితుల కుటుంబాలకు ఆర్థిక సాయం అందించి తోడుగా నిలుస్తామని అన్నారు. !!అదే స్ఫూర్తితో ముందుకు సాగుతామని ముక్తకంఠంగా అందరూ తీర్మానించారు. ఈ సందర్భంగా మిత్రులు అలనాడు చేసిన చిలిపి చేష్టలను గుర్తు చేసుకున్నారు. ప్రిన్సిపాల్ నద్ది ఆంజనేయులు మాట్లాడుతూ విద్యార్థులు అన్నీ రంగాలలో రాణించి సమాజానికి,తల్లి దండ్రులుకు మంచి పేరు తీసుకరావాలని తెలిపారు.మన పాఠశాల స్థాపించి 25 ఏండ్లు పూర్తి అయిందని సిల్వర్ జూబ్లీ కూడా నిర్వహించాలని సూస్తున్నామని అన్నారు.అలనాటి గురువులు మాట్లాడుతూ 12 !!సంవత్సరాల తర్వాత మళ్లీ విద్యార్థులందరినీ కలుసుకోవడం చాలా సంతోష మన్నారు. విద్యార్థులందరూ గొప్ప స్థాయికి ఎదిగి సుఖసంతోషాలతో జీవించాలని కోరుకున్నారు. అనంతరం వారికి విద్యాబుద్ధులు చెప్పిన ఉపాధ్యాయులకు ఘనంగా సన్మానం చేశారు.ఈ కార్యక్రమం లో ఉపాధ్యాయులు ఎస్కె ఇబ్రహీం, నద్ది శ్రీనివాస్,కృష్ణయ్య,బొల్లంపల్లి కృష్ణ పూర్వపు విద్యార్థులు కత్తి శంకర్ రెడ్డి,సుక్య,జగదీశ్, సోమేశ్వరి, శోభారాణి, లలిత, శాంతి సోనీ, సరిత, ప్రేమ్ సింగ్, కుమార్, రాజు, బాలాజీ, స్వామి,తదితరులు పున్నారు.

# నందికొండ మున్సిపాలిటీ ఎన్నికల బరిలో 79 మంది అభ్యర్థులు.. పోటీ

నాగార్జునసాగర్ ప్రభాతవార్త ఫిబ్రవరి 1



నందికొండ మున్సిపాలిటీ ఎన్నికల ప్రక్రియలో భాగంగా నామినేషన్ల పర్వం శుక్రవారంతో ము గిసింది ముని ్సపాలిటీలోని 12 వార్డులకు గానూ మొత్తం 95 నామినేషన్లు దాఖలైనట్లు నందికొండ మున్సిపాలిటీ కమిషనర్ అశోక్ రెడ్డి వెల్లడించారు శనివారం నామినేషన్ల పరిశీలన అనంతరం వివిధ కారణాల వల్ల కొన్ని పత్రాలు పక్కకు వెళ్లగా,తుది జాబితా బరిలో 79 మంది అభ్యర్థులు నిలిచారు,ఈ ఎన్నికల్లో ప్రధాన రాజకీయ పార్టీల మధ్య గట్టి పోటీ నెలకొంది పార్టీల వారీగా చూస్తే బీఆర్ఎస్ నుండి అత్యధికంగా 28 నామినేషన్లు,కాంగ్రెస్ నుండి 25 నామినేషన్లు దాఖలయ్యాయిఅదేవిధంగా బీజేపీ నుండి 12,ఇండిపెండెంట్లుగా 9 మంది పోటీ పడుతున్నారు,వీటితో పాటు సీపీఎం,ఆమ్ ఆద్మీ పార్టీ మరియు ఇతర పార్టీల అభ్యర్థులు కూడా రంగంలో ఉన్నారు అభ్యర్థులందరూ తమ ప్రచార పర్వానికి సిద్ధమవుతున్నారు,నామినేషన్ల ఉపసంహరణ గడువు తర్వాతే ఏ వార్డులో ఎవరెవరు నేరుగా తలపడనున్నారనేది స్పష్టం కానుంది ప్రజా సమస్యల పరిష్కారమే లక్ష ్యంగా ఈ ఎన్నికలు జరగాలని స్థానిక ప్రజలు కోరుకుంటున్నారు.

# విచారణ పేరుతో కేసీఆర్ ఇబ్బంది పెట్టడం సరికాదు



హాలియా, ప్రభాతవార్త, ఫిబ్రవరి 1:

సిట్ అధికారులు అక్రమ కేసుల విచారణ పేరుతో కేసీఆర్ ను ఇబ్బంది పెట్టడం సరికాదని నాగార్జునసాగర్ నియోజకవర్గ మాజీ ఎమ్మెల్యే నోముల భగత్ అన్నారు. ఆదివారం హాలియాలో కేసీఆర్ పై సీటు విచారణను నిరసిస్తూ నిరసన తెలిపారు. అనంతరం మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రాన్ని సాధించిన మహోన్నత వ్యక్తిని సీట విచారణ పేరుతో తీవ్ర మనోవేదనకు కలిగించినందుకు, మరియు రేవంత్ రెడ్డి నిరంకుశ పాలనకు నిరసనగా పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పిలుపుమేరకు నిరసన కార్యక్రమం చేపట్టామని నియోజకవర్గ వ్యాప్తంగా అన్ని మండల కేంద్రాలలో కూడా కార్యకర్తలు నిరసిస్తూ ప్రదర్శనలు నిర్వహించినట్లు తెలిపారు. కార్యక్రమంలో టిఆర్ఎస్ నాయకులు రేకుల ఇంద్రసేనారెడ్డి, వర్ర వెంకటరెడ్డి, వడ్డే సతీష్ రెడ్డి, నల్లగొండ సుధాకర్, బొల్లం రవి, చాపల సైదులు, పంగా లక్ష్మణ్, సత్యనారాయణ రెడ్డి, ఈశ్వర్, గంగాభవాని, నల్లబోతు వెంకటేశ్వర్లు, కూరాకుల వెంకటేశ్వర్లు, వెంకట్, సలీం తదితరులు పాల్గొన్నారు.

**నాగార్జున సాగర్ వార్త**

# సీఎం రేవంత్ రెడ్డి దిష్టిబొమ్మ దగ్ధం

త్రిపురారం, ఫిబ్రవరి 1. ప్రభాతవార్త:.



బారాస అధినేత, మాజీ సీఎం కేసీఆర్ పై ఫోన్ టాపింగ్ కేసులో విచారణకై సిట్ నోటీసులు జారి చేయడం పట్ల బారాస శ్రేణులు ఆదివారం నిరసన వ్యక్తం చేస్తూ ముఖ్యమంత్రి ఏ. రేవంత్ రెడ్డి దిష్టిబొమ్మను దగ్ధం చేశారు. ఈ సందర్భంగా మాట్లాడిన పలువురు వక్తలు కాంగ్రెస్ ప్రభుత్వం కక్ష సాధింపు చర్యలతో ఫోన్ టాపింగ్ కేసులో బారాస ముఖ్య నాయకులకు నోటీసులు జారీ చేయడం గర్హనీయమన్నారు. ఈ కార్యక్రమంలో బారాస మండల మాజీ అధ్యక్షులు అనుముల శ్రీనివాస్ రెడ్డి, పెద్దదేవులపల్లి సర్పంచ్ గుండెబోయిన వెంకటేశ్వర్లు యాదవ్, నాయకులు అనుముల శ్యాంసుందర్ రెడ్డి, గుండెబోయిన కోటేష్ యాదవ్, బైరం కృష్ణ, మజ్జిగపు వెంకట్ రెడ్డి, దస్తగిరి, జంగిలి శ్రీనివాస్, సుధాకర్ రెడ్డి, యాదయ్య, దైద రవి తదితరులున్నారు.

# సీసీ రోడ్డు పనుల ప్రారంభం

త్రిపురారం,ఫిబ్రవరి 1, ప్రభాత వార్త:.



ఎస్సీ ఉప ప్రణాళిక కింద మంజూరైనరూ 20 లక్షల విలువ గల సీసీ రోడ్డు పనులను ఆదివారం మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ముడిమాళ్ళ బుచ్చిరెడ్డి ఆధ్వర్యంలో ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నాగార్జునసాగర్ శాసనసభ్యులు కుందూరు జయ వీర్ రెడ్డి గ్రామపంచాయతీలో మౌలిక వసతుల కల్పనకు ప్రత్యేకంగా కేటాయించిన ఈ నిధులతో శాశ్వత రహదారి ఏర్పాటుకు మార్గం సుగమైందన్నారు. గ్రామాల సమగ్ర అభివృద్ధి చేయంగా పనిచేస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వానికి ప్రజలందరూ బాసటగా నిలవాలన్నారు. కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు అనుముల శ్రీనివాస్ రెడ్డి, జిల్లా కాంగ్రెస్ నాయకులు మర్ల చంద్రారెడ్డి, బారాస నాయకులు బైరం కృష్ణ, కాంగ్రెస్ నాయకులు అనంతరెడ్డి, అనుముల వెంకట్ రెడ్డి, నగిరి శ్రీనివాస్, చిలుముల శీను, పడిశల శేఖర్ తదితరులున్నారు.

# విద్యార్థునులకు పరీక్ష ప్యాడ్ ల పంపిణీ

హాలియా, ప్రభాతవార్త, ఫిబ్రవరి 1:



నల్లగొండ, ఖమ్మం, వరంగల్ జిల్లాల ఉపాధ్యాయ ఎమ్మెల్సీ పింగిళి శ్రీపాల్ రెడ్డి నవిత దంపతుల పెళ్లి రోజు సందర్భంగా పి ఆర్ టి యు టి ఎస్ అనుముల, పెద్దవూర, తిరుమలగిరి సాగర్, నిడమానూరు మండలాల ఆధ్వర్యంలో ఆదివారం హాలియా లోని కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయ పదవ తరగతి విద్యార్థినీలకు పరీక్షా ప్యాడ్లు, పెన్నులు, పెన్సిళ్లు, స్కేళ్లు, పి ఆర్ టి యు టి ఎస్ రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షులు మందా సైదులు రావు గౌతమ్ సహకారంతో ఉచితంగా పంపిణీ చేశారు. కార్యక్రమంలో విద్యాలయ ఇన్చార్జి సోనీ, అనుముల, పెద్దవూర, తిరుమలగిరి సాగర్, నిడమానూరు మండలాల పి ఆర్ టి యు టి ఎస్ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు చెన్ను వెంకటరెడ్డి, మంచికంటి మధు, మొక్క వరుణ్ రామ్ గౌడ్, నారాయణదాసు దుర్గా ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

# కెసిఆర్‌కు నోటీసులు రాజకీయ కక్షే....



**చింతపల్లి,ఫిబ్రవరి1,ప్రభాతవార్త:** రాజకీయ కక్షతోనే బిఆర్ఎస్ అధినేత కెసిఆర్‌పై తప్పుడు కేసులు బనాయించిన రేవంత్ రెడ్డి ప్రభుత్వ పాలనా వైఫల్యానికి నిదర్శనమని బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు దొంతం శేఖర్‌రెడ్డి అన్నారు.ఆదివారం మాజీ సీఎం కేసీఆర్‌పై రాజకీయ కక్షతో రేవంత్ రెడ్డి ప్రభుత్వం సాగిస్తున్న కుతంత్రాలకు నిరసనగా చింతపల్లి మండల కేంద్రంలో ఆయన ఆధ్వర్యంలో రాస్తారోకో నిర్వహించారు.ఈ సందర్భంగా దొంతం శేఖర్‌రెడ్డి మాట్లాడుతూ ఫోన్ ట్యాపింగ్ కేసు పేరుతో ప్రతిపక్షాన్ని భయపెట్టే ప్రయత్నాలు చేయడం ప్రజాస్వామ్య విలువలకు అవమానం అని అభిప్రాయపడ్డారు.కేసీఆర్‌పై సిట్ అధికారుల దర్యాప్తు ప్రభుత్వ దివాలకోరుతనానికి నిదర్శనం అని ఆయన అన్నారు.కేసీఆర్‌ను ఎదుర్కోలేక కాంగ్రెస్,బీజేపీ తోడు దొంగల్లా ఒక్కటై పనికి మాలిన చెత్త ఆరోపణలు చేస్తున్నారన్నారు.కెసిఆర్‌పై లేని కేసును సృష్టించి ఈ ప్రభుత్వం తమ పబ్బం గడుపు కుంటున్నారని అన్నారు.రేవంత్‌రెడ్డి బావమరిది సుజన్‌రెడ్డి బొగ్గు గనుల కేటాయింపు కుంభకోణాన్ని బయటపెట్టినందుకే,ప్రజల సమస్యల నుంచి దృష్టి మళ్లించేందుకు ఈ డైవర్షన్ పాలిటిక్స్ అని అన్నారు.ప్రజల తరఫున గట్టిగా మాట్లాడుతున్న బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్,మాజీ మంత్రి హరీష్‌రావు,మాజీ రాజ్యసభ సభ్యులు సంతోష్ ను ఎదుర్కోలేక,ఇప్పుడు మాజీ ముఖ్యమంత్రి కెసిఆర్‌ను అక్రమ కేసులతో దాడి చేయడం ఈ ప్రభుత్వ భయానికి నిదర్శనం అని,చట్టం,న్యాయవ్యవస్థలపై మాకు పూర్తి గౌరవం ఉందన్నారు.మంత్రులు ఒకరిపై ఒకరు ఆరోపణలు చేసుకుంటూ నీతిమాలిన పనులకు పాల్పడుతున్నారని,ఇది స్కీముల ప్రభుత్వం కాదు,స్కాముల ప్రభుత్వం ప్రజలు ఎప్పుడో గమనించారని, మున్సిపల్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి ప్రజలు గట్టి బుద్ధి చెబుతారని ఆయన అన్నారు.కేసీఆర్‌పై సిట్ అధికారులు అత్యుత్సాహం చూపిస్తున్నారన్నారు. మున్సిపల్ ఎన్నికల సందర్భంగా మా నాయకులపై లేని కేసులు పెట్టి డైవర్ట్ చేయడానికి ప్రయత్నిస్తుంది ఈ ప్రభుత్వం అని ఆయన మండిపడ్డారు.ఈ కార్యక్రమంలో సర్పంచ్ మాచర్ల శ్రీశైలం,రమావత్ కోండల్,మాజీ సర్పంచ్‌లు వింజమూరు రవి,సుమతీరెడ్డి, నాయకులు గండేటి వెంకటయ్య,దండేట్కార్ ప్రసాద్, వాంకుడోతు దాసు,ఆరెకంటి రాధాకృష్ణ,ముదిగొండ మొగిలి,బిచ్చ నాయక్, శంకర్, మైసయ్య,ఆంజనేయులు,కళ్యాణ్, అజహార్,సల్మాన్ పాల్గొన్నారు.

# మద్యం సేవించి వాహనాలు నడిపితే కఠిన చర్యలు

.... ఎస్ఐ ముత్యాల రామూర్తి



**చింతపల్లి,ఫిబ్రవరి,ప్రభాతవార్త:** మద్యం సేవించి వాహనాలు నడిపే వాహనదారులపై కఠిన చర్యలు తీసు కుంటామని చింతపల్లి ఎస్ఐ ముత్యాల రామూర్తి హెచ్చరించారు. ఆదివారం నాగార్జున సాగర్ హైద్రాబాద్ హైవే,మాల్ ,వీటి నగర్,చింతపల్లి రహదారిపై ఆయన సిబ్బందితో కలిసి వాహనాలను విస్తృతంగా తనిఖీ చేశారు.రహదారి నుండి రాకపోకలు సాగిస్తున్న ప్రతి వాహనాన్ని నిలిపి,డ్రైవర్లను బ్రీత్ ఎనలైజర్‌తో తనిఖీ చేసి 15 మంది వ్యక్తులపై డ్రంక్ అండ్ డ్రైవ్ కేసులు నమోదు చేశారు.ఈ సందర్భంగా ఎస్ఐ రామూర్తి మాట్లాడుతూ వాహనాలకు సంబంధించిన అన్ని ధ్రువీకరణ పత్రాలు ఉండాలని,ద్విచక్ర వాహనదారులు హెల్మెట్,ఫోర్ వీలర్ వాహనదారులు సీటు బెల్టు తప్పనిసరిగా పెట్టుకోవాలని సూచించారు. మద్యం సేవించి వాహనాలు నడిపితే కఠినచర్యలు తప్పవని హెచ్చరించారు. ఎట్టి పరిస్థితుల్లో కూడా మద్యం సేవించి వాహనాలు నడపవద్దని సూచించారు. మైనర్లు వాహనాలు నడపవద్దని,డ్రైవింగ్ లైసెన్స్ లేకుండా, నెంబర్ ప్లేట్ లేకుండా వాహనాలు నడపవద్దని,తల్లి తండ్రులు మైనర్లకు వాహనాలు ఇవ్వకూడదని, సైలెన్సర్ మార్చి వాహనాలు నడపవద్దని సూచించారు.ప్రతి వాహనదారుడు ట్రాఫిక్ నిబంధనలు,రోడ్డు నిబంధనలు పాటించి సురక్షితంగా గమ్యస్థానాలకు చేరుకోవాలని సూచించారు.పై నిబంధనలు పాటించని వారిపై చట్ట ప్రకారం కేసులు నమోదు చేసి తగు చర్యలు తీసుకోవడం జరుగుతుందని ఎస్ఐ హెచ్చరించారు.వాహనదారులు రోడ్డు నిబంధనలు పాటిస్తే ప్రమాదాలు జరగవని తెలిపారు.రోడ్డు నిబంధనలు అతిక్రమించిన వారిపై చట్టపరమైన చర్యలు తప్పవని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దిష్టిబొమ్మ దగ్ధం చేసిన బిఆర్ఎస్ శ్రేణులు

**చండూరు,ఫిబ్రవరి1,ప్రభాతవార్త:**



చండూరు మండలంలో గల వివిధ గ్రామాలలో ఆదివారం రేవంత్‌రెడ్డి దిష్టిబొమ్మ దహనం చేశారు.బిఆర్ఎస్ అధినేత,తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కేసీఆర్‌పై రేవంత్‌రెడ్డి ప్రభుత్వం చేస్తున్న రాజకీయ కక్ష సాధింపు చర్యలపై చండూరు మండలం బిఆర్ఎస్ నాయకులు ఆగ్రహం వ్యక్తం చేశారు.ఫోన్ టాపింగ్ కేసుపై ఆదివారం కేసీఆర్‌ను సీట్ విచారణ నేపథ్యంలో మండల వ్యాప్తంగా నిరసనలు,ధర్నాలు చేపట్టి ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి దిష్టిబొమ్మ దహనం చేసి ఆందోళన తెలిపారు.రోడ్లపై నిరసన వ్యక్తం చేస్తూ కాంగ్రెస్ ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు.ఎన్నికల ముందు ఇచ్చిన 6 గ్యారంటీలు అమలు చేయడం లేదన్నారు.అదేవిధంగా కాంగ్రెస్ ప్రభుత్వం ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి కక్షపూరిత చర్యలకు పాల్పడితే రానున్న రోజుల్లో తెలంగాణ ప్రజలు వీరికి బుద్ధి చెప్పడం ఖాయమని అన్నారు.ఈ కార్యక్రమంలో చండూరు మండలంలోని వివిధ గ్రామాలలో బిఆర్ఎస్ సర్పంచులు,గ్రామశాఖ అధ్యక్షులు,మండల నాయకులు, కార్యకర్తలు, తదితరులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు

## బిఆర్ఎస్‌తోనే అభివృద్ధి సాధ్యం

...సామ సుజాత యాదవరెడ్డి



**చండూరు,ఫిబ్రవరి,ప్రభాతవార్త:** చండూరు మున్సిపాలిటీలో గల మూడవ వార్డులో ఆదివారం బిఆర్ఎస్ కౌన్సిలర్ అభ్యర్థిగా సామ సుజాత యాదవరెడ్డి జోరుగా ప్రచారం నిర్వహించారు.సందర్భంగా వార్డులో ఇంటింటి ప్రచారం చేస్తూ,కారు గుర్తుకు ఓటు వేయాలని అభ్యర్థించారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ వార్డులో ఉన్న సమస్యలను పరిష్క రించడమే తన కర్తవ్యం అని అన్నారు.అదేవిధంగా బిఆర్ఎస్ అభ్యర్థి గెలుపు అభివృద్ధికి మలుపు అంటూ ప్రచారం నిర్వహించారు.వార్డు ప్రజలు కారు గుర్తుపై ఓటు వేసి తనను ఆశీర్వదించి గెలిపించాలని కోరారు.ఈ కార్యక్రమంలో సామ యాదవ రెడ్డి,చొప్పరి దశరథ,చండూరు చేనేత కార్మిక సంఘం అధ్యక్షులు రాపోలు వెంకటేశం,కళ్ళెం సైదుల్‌రెడ్డి,ఆవుల కళ్యాణ్, కారింగు సత్తయ్య,దాసరి స్వామి,కళ్ళెం మహేందర్‌రెడ్డి,కారింగు సాయి కుమార్, చిలుకూరి సందీప్‌రెడ్డి, జక్కలి సందీప్,చెన్నగాని బిక్షమయ్య గౌడ్ అయితగోని విక్రమ్‌గౌడ్,రాపోలు వెంకన్న,తదితరులు పాల్గొన్నారు.




## తేలుకుంట్ల రాజకుమారి గెలుపు, అభివృద్ధికి మలుపు....

**చండూరు,ఫిబ్రవరి1,ప్రభాతవార్త:**



చండూరు మున్సిపాలిటీలో గల ఒకటో వార్డులో టిఆర్ఎస్ కౌన్సిలర్ అభ్యర్థి తేలుకుంట్ల రాజకుమారి చంద్రశేఖర్ ఆదివారం ఇంటింటి ప్రచారం నిర్వహించారు.గత బిఆర్ఎస్ ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రజలకు వివరిస్తూ, తమకు ఓటు వేసి గెలిపించాలని కోరుతూ ప్రచారం నిర్వహించారు. బిఆర్ఎస్ అభ్యర్థి గెలుపు అభివృద్ధి మలుపు అంటూ ప్రచారాన్ని నిర్వహించారు.ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు కొలుగూరి రాంగోపాల్,తదితరులు పాల్గొన్నారు.

## కల్లు గీత కార్మిక సంఘం క్యాలెండర్ ఆవిష్కరణ

**చండూరు,ఫిబ్రవరి1,ప్రభాతవార్త:**



చండూరు మున్సిపాలిటీలో ఆదివారం కల్లుగీత కార్మిక సంఘం మండల అధ్యక్షులు తాందారి యాదయ్య,కార్యదర్శి మోగుదాల వెంకటేశం ఆధ్వర్యంలో 2026 క్యాలెండర్ ఆవిష్కరించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గీత వృత్తి ప్రమాదంలో మరణించిన కార్మికులకు గత రెండు సంవత్సరాల ఎక్స్గ్రేషియా ఇవ్వలేదని,పెండింగ్‌లో ఉన్న మొత్తాన్ని వెంటనే విడుదల చేయాలని ప్రభుత్వాన్ని కోరారు.కాటమయ్య రక్షణ కవచం పూర్తిస్థాయిలో కార్మికులకు పంపిణీ చేయలేదని వాటిని వెంటనే పంపిణీ చేయాలని,ప్రభుత్వం నుండి గీత కార్మికులకు ఇచ్చిన హామీలను వెంటనే ఇవ్వాలని వారు డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో గీతా కార్మిక సంఘం పట్టణ అధ్యక్షులు నగరకండి భిక్షమయ్య,బొమ్మగాని అనంత రాములు,నల్ల సత్యనారాయణ, కర్నాటి వెంకటేశం,మోగుదాల శీను, పాల్గొన్నారు.

## ఇంటింటి ప్రచారంను ప్రారంభించిన మాజీ ఎంపీపీ తోకల వెంకన్న



**చండూరు,ఫిబ్రవరి,ప్రభాతవార్త:** చండూరు మున్సిపాలిటీ ఎన్నికల సందర్భంగా ఆదివారం 10వ వార్డ్‌లో గల కోటమైసమ్మ దేవాలయంలో, వీరబ్రహ్మేంద్ర స్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి,10వ వార్డ్‌లో ఇంటింటి ప్రచారాన్ని చండూరు మాజీ మున్సిపల్ చైర్మన్,మాజీ ఎంపీపీ తోకల చంద్రకళ వెంకన్న ప్రారంభించారు.10 వవార్డు బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి కొత్తపాటి సతీష్ గెలుపు అభివృద్ధికి మలుపు అంటూ ప్రచార నిర్వహించారు.ఈ కార్యక్రమంలో చండూరు మాజీ సర్పంచ్ రామగిరి సుభాష్, బిఆర్ఎస్ నాయకులు ఇరిగి గురునాదం,మహిళ అధ్యక్షురాలు సంగెపు సువర్ణ, వార్డ్ అధ్యక్షులు భూతరాజు గిరి, సిద్ధి బ్రహ్మం,సిద్ధి అమృతం,ఇరిగి ప్రసాద్,సిద్ధి పరమేష్, సంకోజు భిక్షమయ్య, సంకోజు వెంకటేష్,తరుమణి కుమార్,సుంకోజు శ్రీను,రామగిరి మోహన్,సంకోజు శ్రవణ్,నందు, సాయి,తదితరులు పాల్గొన్నారు.

# కమనీయం కడు రమనీయం...వేణుగోపాలుని కళ్యాణం....

### వైభవంగా కొనసాగుతున్న బ్రహ్మోత్సవాలు

**నార్కెట్ పల్లి ప్రభాతవార్త ఫిబ్రవరి 01** భక్తజన సులభుడై, వారిజాల వృక్షం కింద కొలువుదీరినటువంటి ప్రసిద్ధ హరి హర క్షేత్రం నల్లగొండ జిల్లా నార్కట్పల్లి మండలం గోపలాయపల్లి శ్రీ శ్రీ వారిజాల వేణుగోపాలస్వామి వార్షిక బ్రహ్మోత్సవాలలో భాగంగా ఆదివారం శ్రీ రుక్మిణి సత్యభామ సమేత వారిజాల వేణుగోపాల స్వామి తిరు కళ్యాణ మహోత్సవం అంగరంగ వైభవంగా భక్తజన సందోహం మధ్య గోవింద నామస్మరణలతో వేదమంత్రోచ్ఛ రణల మధ్య నిర్వహించారు. యజ్ఞాచార్యులు ప్రతాపురం మత్స్యగిరి స్వామి, సహాయ అర్చకులు ప్రతాపురం హేమంత్ కుమార్ ఆచార్యులు, ఆలయ అర్చకులు వెంకట పవనాచార్యులు, కారంపూడి కృష్ణమా చార్యులు మరియు అర్చక బృందం వేదమంత్రోచ్చరణల మధ్య కల్యాణ ఘట్టాల వ్యాఖ్యానంతో ఆద్యంతం అత్యంత రమనీయంగా కన్నుల విందుగా కళ్యాణ మహోత్సవాన్ని నిర్వహించారు. స్వామి వారి ఎదుర్కోలు, రక్షాబంధన, జీలకర్ర బెల్లం ధారణ, మాంగల్య ధారణ, ముత్యాల తలంబ్రాలు ఘట్టాలను వివరిస్తూ వాటి యొక్క ఆంతర్యాన్ని భక్తులకు తెలియజేస్తూ కమనీయంగా కడు రమనీయంగా కళ్యాణ మహోత్సవం నిర్వహించారు. కార్యక్రమానికి నకిరేకల్ శాసన సభ్యులు వేముల వీరేశం, దేవాదాయ శాఖ సహాయ కమిషనర్ కే భాస్కర్ ముఖ్యఅతితులుగా హాజరై స్వామివారికి పట్టు వస్త్రాలు, ముత్యాల తలంబ్రాలు అందజేశారు. ముందుగా ఆలయ అర్చకులు, అధికారులు వారికి పూర్ణకుంభంతో స్వాగతం పలికి, స్వామివారి గర్భా లయంలో ప్రత్యేక పూజలు నిర్వ హింపజేశారు. జిల్లా ఎస్పీ శరత్చంద్ర పవర్ దంపతులు కళ్యాణ మహోత్సవాన్ని వీక్షించారు. నార్కెట్పల్లి మండలం లోని వివిధ గ్రామాల నుండి జిల్లా నలుమూలల నుండి ఇతర ప్రాంతాల నుండి కూడా భక్తులు అత్యధిక సంఖ్యలో హాజరై స్వామి వారి కల్యాణ మహోత్స వాన్ని వీక్షించి తరించారు. కల్యాణోత్సవం తర్వాత దేవస్థానం, పద్మశాలి సంఘాల ఆధ్వర్యంలో భక్తులకు అన్నప్రసాద వితరణ కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు బత్తుల ఉషయ్య, గోపులయిపల్లి గ్రామ సర్పంచ్ మచ్చ జయసుధ ముత్యాలు, నార్కెట్పల్లి సర్పంచ్ జేరిపోతుల భరత్ కుమార్, చిట్యాల మార్కెట్ కమిటీ చైర్మన్ నర్ మోహన్ రెడ్డి దంపతులు, వైస్ చైర్మన్ ఐతరాజు యాదయ్య, డైరెక్టర్లు ధార యాదయ్య, మాజీ సర్పంచ్ గోసల భద్రాచలం, నాయకులు వేముల నరసింహ, యానాల రాంరెడ్డి, పుల్లెంల అచ్చాలు, సట్టు సత్తయ్య, ప్రజ్ఞాపురం సత్యనారాయణ, ఆలయ సిబ్బంది, వివిధ గ్రామాల నుండి తరలివచ్చిన భక్తులు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.









## బ్రహ్మోత్సవాలకు సహకరించిన అందరికి ధన్యవాదాలు...

**నార్కెట్ పల్లి ప్రభాతవార్త ఫిబ్రవరి 01**



మండలంలోని ప్రసిద్ధ శైవ క్షేత్రం చెరువుగట్టు శ్రీ పార్వతి జడల రామలింగేశ్వర స్వామి వారి వార్షిక బ్రహ్మోత్సవాలు 23012026 నుండి 3001 2026 వరకు అంగరంగ వైభవంగా ఎలాంటి అవాంఛ నీయ సంఘటన జరగకుండా ప్రశాంతంగా నిర్వహించినామని, ఈ బ్రహ్మోత్స వాలు ప్రశాంతంగా, అంగరంగ వైభవంగా జరగడానికి సహకరించిన పోలీస్ శాఖకు, పంచాయతీరాజ్ శాఖకు, ఆర్డబ్ల్యూఎస్ శాఖకు, ఆరోగ్య శాఖకు, దేవాదాయ శాఖకు, అన్ని రకాల ప్రభుత్వం శాఖలకు, అధికారులకు, ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ మీడియా ప్రతినిధులకు, గ్రామ పెద్దలకు, ప్రజలకు, యువకులకు, వివిధ గ్రామ పంచాయతీల నుండి వచ్చిన సిబ్బందికి, పారిశుధ్య కార్మికులకు ప్రత్యేకమైన ధన్యవాదాలు తెలిపారు ఆలయ కార్యనిర్వణ అధికారి ఎస్ మోహన్ బాబు, ఉత్సవ కమిటీ చైర్మన్ వారాల రమేష్, కమిటీ, సభ్యులు గ్రామ సర్పంచ్ నేతకాని కృష్ణయ్య. ఉత్సవ నిర్వహణకు ప్రత్యక్షంగా, పరోక్షంగా అన్ని విధాల సహాయ సహకారాలు అందించిన వారందరికీ ధన్యవాదాలు తెలుపుతూ వారి సహాయ సహకారాలు దేవాలయ అభివృద్ధికి ఈ విధంగానే అందుతూ ఉండాలని కోరుకున్నారు.

## కాంగ్రెస్ పార్టీతోనే సుస్థిర అభివృద్ధి : ఎమ్మెల్యే వేముల వీరేశం

**చిట్యాల, ఫిబ్రవరి 1, ప్రభాతవార్త**

కాంగ్రెస్ పాలనలోనే సుస్థిర అభివృద్ధి చెందుతుందని నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం అన్నారు. మున్సిపల్ ఎన్నికల ప్రచారంలో భాగంగా ఆదివారం 01, 04, 05, 06 వార్డులలో విస్తృతంగా ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ రాష్ట్రంలో ప్రజా సంక్షేమ పాలనకు నాంది పలికింది కాంగ్రెస్ పార్టీయేనని స్పష్టం చేశారు. చిట్యాల పట్టణ అభివృద్ధి, మౌలిక సదుపాయాల విస్తరణ, పేదల సంక్షేమం, యువతకు ఉపాధి అవకాశాలు, మహిళల ఆర్థిక భద్రత వంటి అంశాల్లో కాంగ్రెస్ పార్టీ స్పష్టమైన కార్యాచరణతో ముందుకు సాగుతుందని తెలిపారు. రానున్న మున్సిపాలిటీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులకు ఓటు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని ప్రజలను కోరారు. నాలుగో వార్డ్ అభ్యర్థి



కోనేటి ఎల్లయ్య, ఐదవ వార్డు అభ్యర్థి గుండెబోయిన శ్రీలక్ష్మి సైదులు యాదవ్, ఆరవ వార్డు అభ్యర్థి జాల సత్యనారాయణ, డిసిసి ప్రధాన కార్యదర్శి పోకల దేవదాస్, వనమా వెంకటేశ్వర్లు, మారగోని ఆంజనేయులు తదితరులు ఉన్నారు.

## డిండిలో బిఆర్ఎస్ శ్రేణుల రాస్తారోకో

**డిండి, ఫిబ్రవరి 1, ప్రభాతవార్త,**



తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖరరావు పై ఫోన్ టాపింగ్ అనే పేరుతో ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేస్తూ రాజ్యాంగ విలువలను కాలరాస్తూ దుర్మార్గపు రేవంత్ రెడ్డి ప్రభుత్వం సాగిస్తున్న అరాచక నియంతృత్వ చర్యలకు వ్యతిరేకంగా కేసీఆర్ ను సిట్ విచారణ పేరుతో రాజకీయ వేధింపులకు గురి చేస్తుందని బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు రాజనేని వెంకటేశ్వరరావు విమర్శించారు. కెసిఆర్ పై సీట్ విచారణ నిరసిస్తూ బిఆర్ఎస్ ఆధ్వర్యంలో ఆందోళన నిర్వహించారు. ఈ సందర్భంగా డిండి మండల కేంద్రంలో రేవంత్ ప్రభుత్వానికి వ్యతిరేకంగా రాస్తారోకో నిర్వహించిన అనంతరం జాతీయ రహదారిపై ర్యాలీ నిర్వహించి రేవంత్ రెడ్డి దిష్టిబొమ్మ దగ్ధం చేశారు. ఈకార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు రాజనేని వెంకటేశ్వరరావు, రాఘవాచారి, బిఆర్ఎస్ పార్టీ పట్టణ అధ్యక్షులు గిరమోని శ్రీనివాస్, సర్పంచ్ మర్రెడ్డి విష్ణువర్ధన్ రెడ్డి, బలుముల తిరుపతయ్య, రవీందర్ రావు, గొడుగు వెంకటయ్య, సర్యా నాయక్, వెంకట్రాం, తండు వెంకటయ్య, గుర్రం సురేష్, రషీద్ భాషిత్, శ్రీశైలం, సీమర్ల మల్లయ్య, నజీర్, పీర్, మహమూద్ తదితరులు పాల్గొన్నారు.

# యువత చూపు బిఆర్ఎస్ పార్టీ వైపు చూస్తున్నది

### : మాజీ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య



**చిట్యాల, ఫిబ్రవరి I, ప్రభాతవార్త** మున్సిపాలిటీలో రాజకీయ వాతావరణం వేడెక్కుతోంది. ప్రజలతో పాటు చదువుకున్న యువత కూడా స్పష్టమైన నిర్ణయం తీసుకుంటూ బిఆర్ఎస్ పార్టీ వైపు అడుగులు వేస్తున్నారని మాజీ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య అన్నారు. 11వ వార్డుకు చెందిన మారగోని రమేష్ కుమార్తె మారగోని తేజస్విని బిఆర్ఎస్ పార్టీలో చేరడం రాజకీయంగా ప్రాధాన్యం సంతరించుకుంది. తెలంగాణ రాష్ట్రాన్ని సాధించి, పదేళ్ల పాలనలో యువతకు విద్య, ఉద్యోగాలు, సంక్షేమ పథకాల ద్వారా బలమైన భవిష్యత్తు చూపిన పార్టీ బిఆర్ఎస్ మాత్రమేనని యువత గ్రహించి బిఆర్ఎస్ లో చేరుతున్నారని మాజీ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య పేర్కొన్నారు. హైదరాబాద్ లాంటి మహా నగరాన్ని విశ్వవ్యాప్తం చేసి తెలంగాణ కీర్తిని దేశమంతా చాటిన కేసీఆర్ గారి పార్టీని ఎంచుకున్నానని తేజస్విని తెలిపింది. చదువుకున్న యువత బిఆర్ఎస్ వైపు రావడం పార్టీ విధానాలకు లభిస్తున్న ప్రజా మద్దతుకు స్పష్టమైన నిదర్శనమని మాజీ ఎమ్మెల్యే చిరుమర్తి అన్నారు. చిట్యాల మున్సిపాలిటీలో కేసీఆర్ గారి హయంలో తాము చేసిన అభివృద్ధి ద్వారానే ప్రజలు బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థులను గెలిపిస్తారని ఆయన ధీమా వ్యక్తం చేశారు, అబద్ధపు హామీలు, అమలుకాని ఆరు గ్యారెంటీలతో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ పార్టీ ప్రజా సమస్యల పరిష్కారంలో విఫలమై, ప్రజా వ్యతిరేకతను మూటగట్టుకున్నదని తెలిపారు. జడల ఆది మల్లయ్య యాదవ్, కూరెళ్ల లింగస్వామి, పొన్నం లక్ష్మయ్య , మెండే సైదులు, జమాండ్ల శ్రీనివాసరెడ్డి, జిట్టా శేఖర్ తదితరులున్నారు.

## దేశవ్యాప్త సమ్మెను విజయవంతం చేయాలి

**చిట్యాల, ఫిబ్రవరి I, ప్రభాతవార్త** ఈ నెల 12 న దేశ వ్యాప్తంగా జరిపే కార్మిక సమ్మె ను జయప్రదం చేయాలని సిఐటియు జిల్లా కమిటీ సభ్యులు జిట్ట నగేష్ విజ్ఞప్తి చేశారు. స్థానిక మేకల లింగయ్య స్మారక భవనంలో జరిగిన భవన నిర్మాణ కార్మక సంఘం సిఐటియు మండల కమిటీ సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. అనంతరం సమ్మె కరపత్రాలు విడుదల చేశారు. ఈ కార్యక్రమంలో భవన నిర్మాణ కార్మిక సంఘం మండల అధ్యక్ష, కార్యదర్శి లు సుక్క నర్సింహా, వడ్డెపల్లి శంకర్ , మండల నాయకులు నక్క యాదగిరి, పెర్కా లింగస్వామి, వెంకటయ్య, రమేష్, కె అశోక్, యాదగిరి, సత్తయ్య తదితరులు పాల్గొన్నారు.

## చాయ్ తయారు చేసిన ఏం ఎల్ ఏ వేముల వీరేశం

**చిట్యాల, ఫిబ్రవరి I, ప్రభాతవార్త** మున్సిపల్ ఎన్నికల ప్రచారంలో భాగంగా ఎమ్మెల్యే వేముల వీరేశం ఆడవాళ్ల ప్రచారం చేస్తూ జాతీయ రహదారిపై గల టీ స్టాల్ నందు టీ కాగపెట్టారు. టీ స్టాల్ యజమాని యాదయ్య తో పాటు ప్రచారంలో పాల్గొన్న నాయకుడు ఉత్సాహంగా తిలకించారు.



# కెసిఆర్‌కు సీట్ నోటీసుపై...మండిపడ్డ మండల బిఆర్ఎస్ నాయకులు

## సీఎం రేవంత్ రెడ్డి దిష్టిబొమ్మ దగ్ధం





**పెద్ద అడిశర్లపల్లి, 01 పిబ్రవరి ప్రభాతవార్త:** కాంగ్రెస్ ప్రభుత్వం తెలంగాణ రాష్ట్ర స్థాధకుడు మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్‌పై కక్ష సాధింపు చర్యతో సిట్ నోటీసులు ఇవ్వడాన్ని నిరసిస్తూ ఆదివారం నాడు మండలం లోని కోదాడ జడ్చర్లరోడ్ ప్రధాన రహదారి అంగడిపేట వద్ద ఉమ్మడి పీఏ పల్లి మండల అధ్యక్షులు యెల్గూరి వల్లపు రెడ్డి ఆధ్వర్యంలో బీఆర్ఎస్ నాయకులు ఆందోళన, ధర్నా చేపట్టారు ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేస్తూ సీఎం రేవంత్ రెడ్డి దిష్టిబొమ్మ దగ్ధం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లా డుతూ కాంగ్రెస్ ప్రభుత్వం బీఆర్ఎస్ పార్టీ నాయకులపై కక్ష సాధింపు లకు పాల్పడుతోందని, అందులో భాగంగానే మొన్న హరీష్ రావుకు, నిన్న కేటీఆర్ కు, నేడు కేసీఆర్ కు ఫోన్ టాపింగ్ కేసులో నోటీసులు పంపిస్తుందని విమర్శించారు. ఎన్నికల సమయంలో ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేయడంలో పూర్తిగా విఫలమైందని, ప్రజల దృష్టి మళ్లించడానికి రేవంత్ రెడ్డి ప్రభుత్వం ఇలాంటి కుట్రలకు తెరలేపుతుందని మండిపడ్డారు. తెలంగాణ రాష్ట్ర నిర్మాత కేసీఆర్‌ను విచారణల పేరుతో ఇబ్బంది పెట్టడం అంటే కోట్లాది మంది తెలంగాణ ప్రజలను అవమానించడ మేనని ఆగ్రహం వ్యక్తం చేశారు. తప్పుడు కేసులతో భయపెట్టాలని చూస్తే సహించేది లేదని, కాంగ్రెస్ కుట్రలను ప్రజల అండతో తిప్పికొడతామని హెచ్చరించారు. కార్యక్రమంలో సర్పంచులు కున్ రెడ్డీ రాజశేఖర్ రెడ్డి, రాయనబోయిన శీను, ఆడెపు నాగేష్, వెంకటయ్య, రాజేందర్ రెడ్డి, మాజీ వైస్ ఎంపీపీ అర్వపల్లి సరిత నరసింహ, బీసీ సెల్ మండల అధ్యక్షులు బొడ్డుపల్లి మహేందర్, మాజీ మార్కెట్ కమిటీ సభ్యులు ఎర్ర యాదగిరి, మాద సుధాకర్ గౌడ్, దీపావత్ నరేందర్, కృష్ణారెడ్డి, నారాయణదాసు వెంకటయ్య, పేర్ల రవి, ధర్మాపురం కోటేష్, అనిల్ తదితరులు పాల్గొన్నారు.

## వైద్య ఖర్చులకు ఆర్థిక సాయం అందజేత

**చిట్యాల రూరల్, ఫిబ్రవరి 01, ప్రభాతవార్త :**



చిట్యాల మండలంలోని గుండ్రాంపల్లి గ్రామానికి చెందిన వెల్లంకి లక్ష్మణా చారి గత కొంతకాలంగా కిడ్నీ సంబంధిత వ్యాధితో బాధపడుతున్నారు. ఇటీవల కుడి చేతికి తీవ్రమైన ఇన్ఫెక్షన్ రావడంతో వైద్యులు శస్త్రచికిత్స చేయాలని సూచించినట్లు కుటుంబ సభ్యులు తెలిపారు. నిరుపేద కుటుంబానికి చెందిన లక్ష్మణాచారి వైద్య ఖర్చుల భారం తట్టుకోలేక ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. లక్షల్లో ఖర్చు అవుతుండటంతో బాధిత కుటుంబ సభ్యులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఈ నేపథ్యంలో గ్రామానికి చెందిన పలువురు దాతలు ముందుకు వచ్చి శస్త్రచికిత్స కోసం తమ వంతుగా వైద్య ఖర్చులకు ఆర్థిక సాయం అందజేశారు. అదేవిధంగా గుండ్రాంపల్లి గ్రామానికి చెందిన బీఆర్ఎస్ పార్టీ నాయకుడు, శ్రీ రామలింగేశ్వర స్వామి దేవస్థానం మాజీ చైర్మన్ చెరుకు మధుసూధన్ గౌడ్ పార్టీ శ్రేణులతో కలిసి ఆదివారం బాధితుడి నివాసానికి వెళ్లి పరామర్శించారు. లక్ష్మణాచారి ప్రస్తుత ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకుని, వైద్యుల సూచనల మేరకు శస్త్రచికిత్స చేయించుకుని త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు. అనంతరం కుటుంబ ఆర్థిక పరిస్థితిని దృష్టిలో ఉంచుకొని మానవతా దృక్పథంతో వైద్య ఖర్చుల నిమిత్తం తమవంతుగా రూ.10వేలు ఆర్థిక సాయం అందజేశారు. ఈకార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ సభ్యుడు కొయగూర నరసింహ గౌడ్, గ్రామశాఖ అధ్యక్షుడు రెడపాక సురేష్, బీఆర్ఎస్ మైనార్టీ మండల నాయకుడు ఎండి. వాజీద్, నాయకులు గాదరి కిషన్, బొడిగె సాయికుమార్ తదితరులు పాల్గొన్నారు.

## శ్రీపాండురంగ కుమ్మరి వృత్తిదారుల సహకార సంఘం నూతన కమిటీ ఎన్నిక

**చిట్యాల రూరల్, ఫిబ్రవరి 01, ప్రభాతవార్త :**



చిట్యాల మండలంలోని పెద్దకాపర్తి గ్రామంలో శ్రీ పాండురంగ కుమ్మరి వృత్తిదారుల సహకార సంఘం సమావేశాన్ని ఆదివారం నిర్వహించారు. ఈసందర్భంగా జిల్లా కమిటీ సభ్యులు తాడూరి చంద్రం, నకిరేకల్ నియోజకవర్గ ఇన్‌చార్జి నిమ్మనగోటి వెంకన్న సమక్షంలో సంఘం సభ్యులు నూతన కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. నూతన అధ్యక్షుడిగా నీలకంఠం నరేష్, ప్రధానకార్యదర్శిగా ఊట్కూరి రమేష్, ఉపాధ్యక్షుడిగా సిలివేరు గోపాల్, కోశాధికారిగా నీలకంఠం కిష్టయ్యతో పాటు పలువురిని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈసందర్భంగా వారు నూతన కార్యవర్గానికి ఎన్నిక పత్రాలు అందజేసి, శాలువాలతో ఘనంగా సత్కరించి అభి నందించారు. అనంతరం నూతన అధ్యక్షుడు నీలకంఠం నరేష్ మాట్లాడుతూ కుమ్మరి వృత్తిదారులు ఐక్యంగా ఉంటూ ఆర్థిక అభివృద్ధితో పాటు రాజకీయంగా ఎదగాలని సూచించారు. అంతరించిపోతున్న కుమ్మరి కులవృత్తిని కాపాడేందుకు ప్రభుత్వం పాటరీ ట్రైనింగ్ సెంటర్లు ఏర్పాటు చేయాలని, నామినేటెడ్ పదవులను కుమ్మరులకు కేటాయించి రాజకీయ ప్రోత్సాహం కల్పించాలని డిమాండ్ చేశారు. తన ఎన్నికకు సహకరించిన సంఘం సభ్యులకు, నాయకులకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో నాయకులు నీలకంఠం ముత్తయ్య, నీలకంఠం లింగస్వామి, ఊట్కూరి నరసింహ, సిలివేరు బాలకృష్ణ, నీలకంఠం రాజు, నీలకంఠం సాయి తదితరులు పాల్గొన్నారు.

## సీఎం చంద్రబాబుకు అంబటి బేషరతుగా క్షమాపణ చెప్పాలి

**చిట్యాల రూరల్, ఫిబ్రవరి 01, ప్రభాతవార్త :**



టీడీపీ జాతీయ అధ్యక్షుడు, ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుపై వైసీపీ నాయకుడు, మాజీ మంత్రి అంబటి రాంబాబు చేసిన అసభ్య వ్యాఖ్యలను తక్షణమే ఉపసంహరించుకుని చంద్రబాబు నాయుడుకు బేషరతుగా బహిరంగ క్షమాపణ చెప్పాలని నల్గొండ జిల్లా చిట్యాల మండలం వెలిమినేడు గ్రామానికి చెందిన టీడీపీ నాయకుడు లోడె సైదులు గౌడ్ డిమాండ్ చేశారు. ఈ మేరకు ఆయన ఆదివారం ఒక ప్రకటన విడుదల చేశారు. అంబటి రాంబాబు చేసిన అసభ్య వ్యాఖ్యలు సంస్కారహీనమైనవని, ముఖ్యమంత్రిని అసభ్య పదజాలంతో దూషించడం హేయమైన చర్యగా అభివర్ణించారు. రాష్ట్ర అభివృద్ధి కోసం ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అహర్నిశలు కష్టపడుతున్న సమయంలో వైసీపీ నేతలు హద్దులు దాటి వ్యక్తిగత దూషణలకు పాల్పడటం సిగ్గుచేటన్నారు. మాజీ మంత్రి హోదాలో ఉన్న వ్యక్తి ఈ విధంగా దిగజారిన వ్యాఖ్యలు చేయడం అత్యంత దురదృష్ట కరమని విమర్శించారు. ప్రజాస్వామ్యంలో విమర్శలు నిర్మాణాత్మ కంగా ఉండాలని, వ్యక్తిగత దూషణలు రాజకీయ దిగజారుడుతనానికి నిదర్శనమని అన్నారు. వైసీపీ మళ్లీ బూతుల సంస్కృతిని రాజకీయాల్లోకి తీసుకొని రాష్ట్ర రాజకీయాలను కలుషితం చేస్తోందన్నారు. ఆంధ్రప్రదేశ్ ప్రజలు అన్ని విషయాలను గమనిస్తున్నారని, నీచ రాజకీయాలు చేసే వారికి తగిన గుణపాఠం చెబుతారని ఆయన పేర్కొన్నారు.

## నల్లగొండ వార్త

## నల్గొండ పట్టణంలో బిఆర్ఎస్ పార్టీ నిరసన

**నల్గొండ టౌన్ ఫిబ్రవరి 01, ప్రభాత వార్త:**



నల్లగొండ జిల్లా కేంద్రంలో బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం నిర్వహించారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారం అడ్డు పెట్టు కొని, ఫోన్ టాపింగ్ కేసు పేరుతో సీట్ నోటీసులు జారీ చేయడాన్ని ఖండిస్తూ...తెలంగాణ రాష్ట్ర తొలి మాజీ ముఖ్యమంత్రి, బిఆర్ఎస్ పార్టీ అధినేత, కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు సీట్ అధికారులు నోటీసులు అందజేయడానికి నిరసనగా బిఆర్ఎస్ పార్టీ నల్లగొండ నియోజకవర్గ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున బైకు ర్యాలీ నిర్వహించి, శాంతియుత నిరసన కార్య క్రమాలు చేపట్టారు. మాజీ శాసనసభ్యులు, కంచర్ల భూపాల్ రెడ్డి, మరియు మాజీ జెడ్పీ చైర్మన్ బండ నరేందర్ రెడ్డి, రాష్ట్ర నాయకులు, చకిలం అనిల్ కుమార్, నల్లగొండ మున్సిపల్ కార్పొరేషన్ ఎన్నికల ఇంచార్జ్, నల్లగొండ శాసనమండలి సభ్యులు. యం.సి కోటిరెడ్డి తదితరులు ఈ నిరసన కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గం బిఆర్ఎస్ పార్టీ శ్రేణులు, మహిళా నాయకురాలు, యువకులు, విద్యార్థి సంఘాల నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, పాల్గొన్నారు.

## బిఆర్ఎస్ పార్టీలోకి భారీ చేరికలు

**ఆలేరు, ఫిబ్రవరి 1, ప్రభాతవార్త :**



ఆలేరు పట్టణ కేంద్రంలోని స్థానిక బొడ్రాయి సమీపంలో మాజీ ప్రభుత్వ విప్, గొంగిడి సునీత మహేందర్ రెడ్డి ఆధ్వర్యంలో బిఆర్ఎస్ పార్టీలోకి భారీ సంఖ్యలో చేరికలు జరిగాయి 10వ వార్డుకు చెందిన బిల్లా రాములు, బండారు వెంకయ్య, బిల్ల శ్రీను, బండారు సుబ్బయ్య, బండారు సాంబయ్యతో పాటు సుమారు 60 మంది స్వచ్ఛందంగా బిఆర్ఎస్ పార్టీ సిద్ధాంతాలు, సంక్షేమ కార్యక్రమాలకు ఆకర్షితులై పార్టీలో చేరారు. ఈ సందర్భంగా చేరికలైన వారికి గొంగిడి సునీత మహేందర్ రెడ్డి పార్టీ కండువాలు కప్పి సాదరంగా ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపల్ చైర్మన్ వస్పరి శంకరయ్య, పట్టణ అధ్యక్షులు పుట్ట మల్లేష్ గౌడ్, బిఆర్ఎస్ కౌన్సిలర్ అభ్యర్థి పోరెడ్డి జయ శ్రీనివాస్, మైనార్టీ నాయకులు ఎండి గోరెమియా, మాణిక్యాల ఈశ్వర్, రామ్మూర్తి, తోట భాస్కర్, బండారు రాజశేఖర్, శీలం రామకృష్ణ, తోట సుబ్బారావు, నాయకులు, పాల్గొన్నారు

## రాజపేటలో హరే రామ నామ జప యజ్ఞం

**రాజాపేట, ఫిబ్రవరి 1 ప్రభాతవార్త** రాజపేట మండల కేంద్రంలో శనివారం రాత్రి హరే రామ నామ జపయోగ్య కార్యక్రమం జరిగింది. మర్కుకుక్ శ్రీ భవానంద స్వామి వారి ఆశీస్సులతో అదరాసపల్లి శ్రీధర్ శర్మ ఆధ్వర్యంలో జై శ్రీమన్నారాయణ భక్త బృందం, ఆర్యవైశ్య మహిళలు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.



## అంబులెన్స్ లో ఆడబిడ్డకు జన్మనిచ్చిన తల్లి

**బీబీనగర్, ఫిబ్రవరి 1 ప్రభాతవార్త:**

అంబులెన్స్ 108 వాహనంలో పండంటి ఆడబిడ్డకు జన్మనిచ్చింది ఓ తల్లి. అంబులెన్స్ సిబ్బంది తెలిపిన వివరాల ప్రకారం యాదాద్రి భువనగిరి భూదాన్ పోచంపల్లి మండలం జూలూరు గ్రామం లో ఒరిస్సా కు చెందిన వలస కూలి కుమారి నిండు గర్భిణికి పురిటి నొప్పులు రావడంతో 108కు సమాచారం ఇచ్చారు. తక్షణమే చేరుకున్న 108 అంబులెన్స్ సర్వీస్ సిబ్బంది అంబులెన్స్ లో గర్భిణీ మహిళను తీసుకొని భువనగిరికి వస్తుండగా మార్గమధ్యంలోని బీబీనగర్ మండలం రుద్రవెల్లి గ్రామానికి వాహనం చేరుకోగా పురిటి నొప్పులు ఎక్కువ కావడంతో ఎమర్జెన్సీ మెడికల్ టెక్నీషియన్ గోపగాని మహేష్ వాహనాన్ని అక్కడనే నిలిపివేసి అంబులెన్స్ లోనే కాన్పు చేయించారు. కుమారి కి ఇది రెండవ కాన్పు రెండవ కాన్పులో ఆడబిడ్డకు జన్మనిచ్చింది తల్లి బిడ్డ ఇద్దరు క్షేమంగా ఉన్నట్లు సిబ్బంది తెలిపారు. తదుపరి చికిత్స నిమిత్తం ఎయిమ్స్ ఆసుపత్రికి తరలించారు. 108 ఎమర్జెన్సీ మెడికల్ టెక్నీషియన్ మహేష్, పైలెట్ జగ్గర్ల రాఘవేంద్ర లకు కుమారి కుటుంబ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు.



## కెసిఆర్ కు అక్రమ నోటీసు ఇచ్చినందుకు నిరసనగా టిఆర్ఎస్ రాస్తారోకో

**. ఆత్మకూర్ ఎం ఫిబ్రవరి 1 ప్రభాత వార్త.**

ఆత్మకూర్ యం లో టిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో తెలంగాణ జాతిపిత బాపుల సెట్ నోటీసు ఇచ్చినందుకు నిరసనగా నల్ల బ్యాడ్జీలతో ఆదివారం నాడు మండల కేంద్రంలో పెద్ద ఎత్తున రాష్ట్రరోక నిర్వహించారు అనంతరం సీఎం రేవంత్ రెడ్డి దిష్టిబొమ్మ దగ్ధం చేశారు ఈ సందర్భంగా టిఆర్ఎస్ పార్టీ మండల పార్టీ అధ్యక్షులు బీసు చందర్ గౌడ్ మాట్లాడుతూ ప్రజలను మభ్యపెట్టి ఓటుకు నోటుకు అమ్ముడుపోయిన సీఎంకు గుణపాఠం చెప్పాలని ఆయన విమర్శించారు అనంతరం రాష్ట్ర రూపంలో రోడ్డుపై వెళ్తున్న తుంగతుర్తి ఎమ్మెల్యే మందుల షామిల్ అడ్డుకొని వాహనాన్ని ముందు సీఎం డౌన్ డౌన్ కాంగ్రెస్ పాలన అంతమయ్యే వరకు ప్రజల బుద్ధి చెప్తారని జేజేలు పలికారు ఈ కార్యక్రమంలో సర్పంచ్ బీసీ ధనలక్ష్మి ్ర చందర్



గౌడ్ టిఆర్ఎస్ జిల్లా నాయకులు కోరే బిక్షపతి ప్రతి కంతం పూర్ణచంద్ర రాజు, యాస ఇంద్రారెడ్డి. మాజీ ఎంపీటీసీ యాస కవిత టిఆర్ఎస్ మండల మహిళా అధ్యక్షురాలు సోలిపురం అరుణ మాజీ మార్కెట్ డైరెక్టర్ పొన్నగాని జయశ్రీ జహంగీర్ గౌడ్, రాగపురం సర్పంచ్ ఎరుకల యతీశ్వర్ గౌడ్, సుంకరి పరుశురాములు కే శ్రీహరి లోడి శ్రీనివాస్ గజ్జల శంకర్ నాతి స్వామి, నాతి రాజు రంగ సత్యనారాయణ బూడిద వెంకన్న గౌడ్, గట్టు విశాల్ నాతి మల్లికార్జున్ ఎండి హైమద్ చిక్కిరి నగేష్ తదితరులు పాల్గొన్నారు

## మాజీ సీఎం కేసీఆర్ విచారణ పై బీఆర్ఎస్ పార్టీ నిరసనలు

**బీబీనగర్, ఫిబ్రవరి 1 ప్రభాతవార్త**

:మాజీ ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర రావు విచారణపై మండల వ్యాప్తంగా ఆదివారం బీఆర్ఎస్ పార్టీ నిరసనలు తెలిపి ముఖ్యమంత్రి దిష్టిబొమ్మ దగ్ధం చేశారు. ఈ సందర్భంగా మండల పార్టీ అధ్యక్షులు రాచమల్ల శ్రీనివాసులు బీఆర్ఎస్ పార్టీ అధినేత తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ పై కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం రాజకీయ వేధింపులు మానుకోవాలని తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇచ్చిన హామీలు అమలు చేయడంలో ప్రభుత్వం పూర్తిగా విఫలమైనదని, హామీలు అమలు చేయకపోగా ప్రతిపక్ష పార్టీ నాయకులపై రాజకీయ కక్ష సాధింపు చర్యలకు పాల్పడడం హేయమైన చర్య అని అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ యర్కల సుధాకర్ గౌడ్, మండల పార్టీ ప్రధాన కార్యదర్శి చింతల సుదర్శన్ రెడ్డి బీఆర్ఎస్ నాయకులు గాదె కవిత నరేందర్ రెడ్డి, మల్లగారి శ్రీనివాస్, పిట్టల అశోక్, గుంటుపల్లి లక్ష్మీ ్రనారాయణ, సంకూరి నాగరాజు, సోము రమేష్, పంజాల బాలరాజ్ గౌడ్, కొలను దేవేందర్ రెడ్డి, జక్కి నగేష్, పృధ్వి, శ్రీశైలం తదితరులు పాల్గొన్నారు. మండలంలోని కొండమడుగు గ్రామంలో జరిగిన నిరసన కార్యక్రమంలో గ్రామ శాఖ అధ్యక్షులు కనక బోయిన రాజ మల్లేష్, నాయకులు చింతల సుదర్శన్ రెడ్డి, శివగల్ల ఇస్తారి, కనక బోయిన గోపాల్, బత్తుల శ్రీనివాస్ గౌడ్, చినగళ్ళ అశోక్, కడెం పాల్గొన్నారు

## ఎయిమ్స్ కు వెళ్లే దారిలో విద్యుత్ లైట్లు ఏర్పాటు చేయాలి

**బీబీనగర్, ఫిబ్రవరి 1 ప్రభాతవార్త:**



ఎయిమ్స్ కు వెళ్లే దారిలో విద్యుత్ లైట్లు ఏర్పాటు చేయాలని బిజెపి జిల్లా యువ మోర్చా నాయకులు పొట్ట నవీన్ కుమార్ అన్నారు. మండల కేంద్రంలో విలేకరులతో మాట్లాడుతూ ఆయన రాత్రిపూట ఎయిమ్స్ ఆసుపత్రికి వెళ్లాలంటే ప్రాణాలు అరచేతిలో పెట్టుకొని వెళ్లాల్సి వస్తున్నదని అన్నారు. నిత్యం రద్దీగా ఉండే ఎయిమ్స్ రోడ్డు, బీబీనగర్ ప్రధాన కూడలి అంబేద్కర్ విగ్రహం నుండి రైల్వే బ్రిడ్జి వరకు కనీసం ఒక వీధిలైట్లు ఏర్పాటు చేయకపోవడం బాధాకరమని అన్నారు. ఎయిమ్స్ లో ఉద్యోగాలు చేస్తున్న మహిళా ఉద్యోగుల తో పాటు పలువురు ఉద్యోగస్తులు రాత్రివేళ ఆసుపత్రికి వెళ్లాలన్న, ఆసుపత్రి నుండి ఇంటికి రావాలన్న తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలిపారు. రాత్రి వేళల్లో బీబీనగర్ బస్టాండ్ నుండి రైల్వే బ్రిడ్జి మీదుగా కాలినడకన వెళ్లేవారు అనేక ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. బంగారం ధరలు పెరిగిన నేపథ్యంలో విద్యుత్ లైట్లు లేకపోవడంతో చైన్ స్నాచింగ్ లు జరిగే ప్రమాదం పొంచి ఉన్నాయని అన్నారు. ప్రజల ఇబ్బందులను అర్థం చేసుకొని గ్రామపంచాయతీ ప్రజా ప్రతినిధులు, టోల్ ప్రజా అధికారులు స్పందించి వెంటనే వీధిలైట్లు ఏర్పాటు చేయాలని కోరారు.

## సీఎం రేవంత్ రెడ్డి దిష్టిబొమ్మ దహనం



**అడ్డగూడూరు, ఫిబ్రవరి 01 ప్రభాతవార్త:**

తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ కు సిట్ నోటీలు ఇవ్వడంపై నిరసిస్తూ ఆదివారం అడ్డగూడూరు మండలం చౌల్లరామారం గ్రామంలో జాతీయ రహదారిపై బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో ఆదివారం సీఎం రేవంత్ రెడ్డి దిష్టిబొమ్మను దహనం చేశారు. ఈ నిరసన కార్యక్రమాన్ని బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు కొమ్మిడి ప్రభాకర్ రెడ్డి నేతృత్వంలో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. సీఎం రేవంత్ రెడ్డి పాలన పూర్తిగా విఫలమైందని తీవ్ర విమర్శలు చేశారు. తెలంగాణ రాష్ట్రాన్ని సాధించి ప్రజలకు అందించిన మాజీ సీఎం కేసీఆర్‌ను విమర్శించడమే రేవంత్ రెడ్డి పనిగా పెట్టుకున్నారని ఆరోపించారు. ప్రజా సమస్యల పరిష్కారంపై దృష్టి పెట్టకుండా రాజకీయ విమర్శలకే పరిమితమవడం సరికాదని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ దర్శనాల అంజయ్య, సర్పంచ్ రేణుక కిరణ్, ఉపసర్పంచ్ తోట కృష్ణా రెడ్డి, పోగుల నర్సి రెడ్డి, తోట భాస్కర్ రెడ్డి, తోట నవీన్, మందుల నర్సయ్య, కమ్మంపాటి మల్లయ్య, కమ్మంపాటి నరసింహ స్వామి, కూకట్ల రాజు, కొమ్మిడి కృష్ణారెడ్డి, విద్యాసాగర్, మందుల కిరణ్, కూకట్ల రజినీకాంత్, చింతల అనిల్, కోడలు భయాలు, తంబాల ఆంజనేయులు, ననుబోతు లింగయ్య, పులిమామిడి స్వామి, గూడెల్లి బాబు, తూర్పాటి లాలూ, ఊర స్వామి, బండారి వంశీతో పాటు పార్టీ శ్రేణులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.




## బిఆర్ఎస్ తోనే అభివృద్ధి

**మాడుగులపల్లి, ఫిబ్రవరి 01ప్రభాత వార్త**



ఇటీవల మండలంలోని చిరుమర్తి గ్రామ సర్పంచ్ గా భారీ విజయం సాధించి పదవి బాధ్యత లు చేపట్టిన బిఆర్ఎస్ సర్పంచ్ కూరెళ్ల నాగమణి వెంకటాచారిలను, మిర్యాలగూడ బిఆర్ఎస్ మాజీ శాసనసభ్యులు నల్లమోతు భాస్కర్ రావు అభినదించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పార్టీని నమ్ముకొని, పార్టీ కోసం పనిచేసిన ప్రతి ఒక్కరికి సర్పంచ్ ఎన్నికల లో పట్టం కట్టారని అదే అభిమానం తో ప్రజలతో కలసి, ప్రజా సమస్యలపై పని చేయాలనీ సూచించారు. సర్పంచ్ గా విజయం సాధించాక మొదటి సారిగా, వారి నివాసం లో కలిసిన సందర్భంగా, అభినందనలు, శుభాకాంక్షలు తెలిపారు. వారి వెంట ఉప సర్పంచ్ నాతల కరుణాకర్ రెడ్డి. బిఆర్ఎస్ నాయకులు మోదుగు సందీప్ రెడ్డి, మోదుగు సంతోష్ రెడ్డి తదితరులున్నారు.

## క్రీడలు మానసిక ఉల్లాసాన్ని కలిగిస్తాయి

**బీబీనగర్, ఫిబ్రవరి 1 ప్రభాతవార్త:**

క్రీడలు మానసిక ఉల్లాసాన్ని కలిగిస్తాయని, యువత క్రీడా స్ఫూర్తిని కలిగి ఉండాలని సర్పంచ్ దండెం అనిత ప్రభాకర్ అన్నారు. మండలంలోని మహాదేవపురం గ్రామంలో మహాశివరాత్రి పర్వదినం పురస్కరించుకొని నిర్వహిస్తున్న క్రీడా పోటీలను ఆదివారం ప్రారంభించారు. ఈ ఈ సందర్భంగా క్రికెట్, కోకో మహిళలకు కబడ్డీ క్రీడలను నిర్వహించారు. క్రీడాకారులకు టీ షర్టులను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ చెవుల భవాని కరుణాకర్ రెడ్డి, వార్డు సభ్యులు గాండ్ల రమేష్, మునిగళ్ళ నాగమణి జంగయ్య, మునిగళ్ళ కృష్ణ, వెంగళ రాజశేఖర్ రెడ్డి, దండెం జహంగీర్, క్రికెట్ కెప్టెన్లు దండెం వెంకటేష్, దండెం రవీందర్, వెంగళ భాస్కర్ రెడ్డి, ఆకుల అఖిల్ తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ లింగ బసవేశ్వర స్వామి ఆలయంలో గ్రిల్స్ ఏర్పాటుకు ఆర్థిక సహాయం

**బీబీనగర్, ఫిబ్రవరి 1 ప్రభాతవార్త:**



మండలంలోని పడమటి సోమారం గ్రామంలో గల శ్రీ లింగ బసవేశ్వర స్వామి దేవాలయం అభివృద్ధిలో భాగంగా ఆలయంలో గ్రిల్స్ ఏర్పాటు కొరకు గ్రామానికి చెందిన ఆల్వా సూర్య కళ బస్వారెడ్డి దంపతులు ఆదివారం రూ.51 వేలు ఆర్థిక సహాయంను ఆలయ చైర్మన్ సందిగారి బస్వయ్యకు అందజేశారు. అంతకు ముందు ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. దాత కుటుంబ సభ్యులకు ఆలయ పూజారులు ఆశీర్వాదం ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మాజీ చైర్మన్ ఎర్రబోతు శ్రీనివాసరావు, ఆల్వ బాలకృష్ణారెడ్డి, ఆల్వా శ్రీనివాసరెడ్డి తదితరులు ఉన్నారు.

## కేసీఆర్ పై ఫోన్ టాపింగ్ ఆరోపణలు తెలంగాణ గౌరవానికి భంగం

.. ప్రత్యేక తెలంగాణ తెచ్చినందుకే రేవంత్ సీఎం అయ్యారు

**మిర్యాలగూడ, ఫిబ్రవరి 1 ప్రభాతవార్త**

తెలంగాణ రాష్ట్ర సాధకులు, మాజీ ముఖ్య మంత్రి కేసీఆర్ పై ఫోన్ టాపింగ్ ఆరోపణలు చేసి సిట్ విచారణకు పిలవడం తెలంగాణ గౌరవానికి భంగం కలిగించే చర్య అని మిర్యాలగూడ మాజీ ఎమ్మెల్యే నల్లమోతు భాస్కర్ రావు అన్నారు. కేసీఆర్ ని సిట్ విచారణకి పిలవడాన్ని నిరసిస్తూ మాజీ ఎమ్మెల్యే భాస్కర్ రావు ఆధ్వర్యంలో బీ ఆర్ ఎస్ శ్రేణులు నల్ల కండువాలు ధరించి భారీ ఆందోళన చేపట్టారు. పార్టీ కార్యాలయంవద్ద సీఎం దిష్టి బొమ్మ దగ్ధం చేసి ఆర్టీసీ బస్టాండ్ వరకు నిరసన ప్రదర్శించారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే భాస్కర్ రావు మాట్లాడుతూ తెలంగాణ సాధించిన జాతి పిత కేసీఆర్ ని ఫోన్ టాపింగ్ కేసు లో సిట్ విచారణ కి పిలవడం, తెలంగాణ జాతి గౌరవాన్ని తగ్గించుకోవడమే నన్నారు. రాష్ట్ర సాధనతోనే రేవంత్ రెడ్డి కి ముఖ్య మంత్రి పదవి వచ్చిందన్న విషయం గుర్తించాలన్నారు. కేసీఆర్ పదేండ్ల పాలనలో తెలంగాణ అభివృద్ధిని దేశం గుర్తించిందని, హామీల అమల్లో విఫలమైన కాంగ్రెస్ మున్సిపల్ ఎన్నికల్లో గెలిచేందుకు సిట్ విచారణ పేరుతో రాజకీయలబ్ధికోసం ఆరాట పడుతుందన్నారు. ప్రత్యేక తెలంగాణ అవశ్యకతను ప్రజలు గుర్తించి



మున్సిపల్ ఎన్నికల్లో బీ ఆర్ ఎస్ అభ్యర్థులను భారీ మెజారిటీతో గెలిపించి మాజీ సీఎం కే సీ ఆర్ పట్ల అభిమానాన్ని చాటుకోవాలని కోరారు. మాజీ ఎమ్మెల్యే విజయసింహా రెడ్డి, యువనాయకులు నల్లమోతు సిద్దార్థ లు మాట్లాడుతూ 420 హామీలతో అధికారం లోకి వచ్చిన రేవంత్ రెడ్డి వాటిని అమలు చేయడంలో విఫలం అయ్యాడన్నారు. ఆరోపించారు. సిట్ పేరుతో కెసిఆర్ కుటుంబాన్ని బీ ఆర్ ఎస్ పార్టీ ని ఇబ్బందులకు గురి చేస్తే తీవ్ర స్థాయిలో ఆందోళనలు చేస్తామని హెచ్చరించారు. కార్యక్రమంలో నాయకులు చింతరెడ్డి శ్రీనివాస్ రెడ్డి, చిట్టి బాబు నాయక్, రాష్ట్ర యువజన నాయకులు తుమ్మల ఫణి కుమార్, ఎండి షోయబ్, పిన్నిబోయిన శ్రీనివాస్ యాదవ్, గంట శ్రావణ్ రెడ్డి, గంగుల బిక్షం యాదవ్, చల్ల శ్రీనివాస్ యాదవ్, సైదులు, కోదాటి రమ తదితరులు పాల్గొన్నారు.




## ఎగసిపడిన కారు మంటలు



**మాడుగులపల్లి,ఫిబ్రవరి 01ప్రభాతవార్త**

ఫోన్ టాపింగ్ విషయం లో, మాజీ ముఖ్యమంత్రి కల్వ కుంట్ల చంద్రశేఖర్ రావు కు సిట్ నోటీసులు ఇవ్వడాన్ని వ్యతిరేకిస్తూ,రాష్ట్ర ప్రభుత్వం, వరుసగా ఒకరి తరువాత ఒకరిని, కెసిఆర్ కుటుంబ సభ్యులను రాజకీయంగా వేధింపులకు గురి చేయడానికి నిరసనగా,ఆదివారం నాడు మండల కేంద్రం లో నిరసన జ్వాలలు,మధ్య మండల కేంద్రం లో నార్కెట్ పల్లి, అద్దంకి రహదారి పై, బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు పాలుట్ల బాబయ్య ఆధ్వర్యంలో ముఖ్యమంత్రి దిష్టి బొమ్మను దహనం చేశారు. కార్యక్రమం లో బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు నిమ్మల నవీన్ రెడ్డి,మోసిన్ అలీ, జెర్రిపోతుల రాములు గౌడ్,మారుతి వెంకట్ రెడ్డి,ఖాసీం,కుక్కడం సర్పంచ్ ప్రసన్న రాబర్ట్, సీత్య తండా సర్పంచ్ రాయపు వెంకన్న, తోపు చర్ల సర్పంచ్ నన్నే బోయిన పార్వతమ్మ రమేష్,గంధ్ర వాని గూడెం సర్పంచ్ బొబ్బిలి కావ్య శ్రీనివాస్,పోతరాజు యాదయ్య, కర్ర శ్రీనివాస్ రెడ్డి,కర్ర ఇంద్రా రెడ్డి, నాగరాజు ఇతర బిఆర్ఎస్ నాయకులు తదితరులున్నారు.

## రోడ్డు మధ్యలో నిలిచిన గూడ్స్ రైలు గంటకు పైగా ట్రాఫిక్ అంతరాయం



**మిర్యాలగూడ, ఫిబ్రవరి 1 ప్రభాతవార్త**

పట్టణంలోని ఎఫ్సీఐ గోదాంలోకి ఆదివారం ఉదయం గూడ్స్ రైలు వచ్చింది. ఈ క్రమంలో జడ్చర్లకోదాడ రహదారి మీదుగా గోదాములోకి వెళ్తున్న క్రమంలో గూడ్స్ ఇంజిన్ లో సాంకేతిక సమస్యలు ఏర్పడి రైలు రోడ్డు మధ్యలో ఉన్న రైలు పట్టాలపై నిలిచి పోయింది. దీంతో సుమారు గంటకి పైగా ట్రాఫిక్ కి అంతరాయము ఏర్పడింది. రైల్వే ఇంజినేర్లు వచ్చి సాంకేతిక సమస్యలు పరిష్కారం చేసి గోదాములోకి తరలించారు. మిర్యాలగూడ గ్రామీణ ఎస్సై లక్ష్మయ్య ఆధ్వర్యంలో ట్రాఫిక్ ని మల్లించి క్రమబద్ధికరించారు. దీంతో ప్రయాణికులు ఊపిరి పీల్చుకున్నారు.

## చంద్రబాబు పై అంబటి వ్యాఖ్యలు సరికాదు



**మిర్యాలగూడ, ఫిబ్రవరి 1 ప్రభాతవార్త**

తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు, ఏపీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయిడు పై వైసీపీ నాయకులు అంబటి రాంబాబు వ్యాఖ్యలు సరికాదని టీడీపీజాతీయ పార్టీ క్రమశిక్షణ కమిటీ సభ్యులు బంటు వెంకటేశ్వర్లు అన్నారు. ఆదివారం ఆయన మిర్యాలగూడలో మాట్లాడుతూ బూతు వ్యాఖ్యలతో ఏపీ లో అధికారం కోల్పోయిన బుద్ధి రాని వై సీ పి నాయకులను తెలంగాణ తిరగ నివ్వం అన్నారు. కార్యక్రమంలో పట్టణ పార్టీ కన్వీనర్ వడ్డెబోయిన శ్రీనివాస్, రాష్ట్ర మైనారిటీ నాయకులు నసీరోద్దీన్ బాబా, రాష్ట్ర వాణిజ్య సెల్ నాయకులు ఏచూరి అనంతరాములు, మండల టిడిపి అధ్యక్షులు చిలకల వెంకన్న యాదవ్, ఉప్పలపాటి గోపాలకృష్ణ, నాగేందర్, సత్యనారాయణ, శంకర్రావు తదితరులు పాల్గొన్నారు.

## విచ్చలవిడిగా మట్టి దందా

**మాడుగుల పల్లి, ఫిబ్రవరి 01ప్రభాత వార్త**




మండల కేంద్రానికి ఆమడ దూరం నుంచి పరిసర గ్రామాలైన, ఇందుగుల, తోపుచర్ల గ్రామాల నుంచి ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం పేరుతో,మట్టి మాఫియా యదేచ్ఛగా రెచ్చిపోతుందని, నెలాకరు కావడం,సెలవు దినం కావడం తో,మట్టి మాఫియా విచ్చలవిడిగా మట్టిని సొమ్ము చేసుకుంటు, రహదారిపై ఇష్టా రీతినా రాంగ్ రూట్ లో వాహనాలు నడుపుతూ ప్రజలకు అసౌకర్యం కలిగిస్తున్నా, అధికారులు పట్టించు కోవడం లేదని, ఇకనైనా అధికారులు మట్టి మాఫియా పై చర్యలు తీసుకోవాలని ప్రజలు వాపోతున్నారు.

## 6 వార్డుపై కాంగ్రెస్ జెండా ఎగరవేస్తాం ప్రజల విశ్వాసాన్ని గెలుచుకుంటాం

కాంగ్రెస్ అభ్యర్థి అడావత్ అశోక్ నాయక్

**మిర్యాలగూడ, ఫిబ్రవరి 1 ప్రభాతవార్త**



మిర్యాలగూడ మున్సిపాలిటీ పరిధిలోని 6వార్డు ఇందిరమ్మకాలనీలో కాంగ్రెస్ జెండాను ఎగురవేస్తామని 6 వార్డు కాంగ్రెస్ అభ్యర్థి అడావత్ అశోక్ నాయక్ ధీమా వ్యక్తం చేశారు. ఆదివారం ఆరో ఇందిరమ్మ కాలనీలో ఇంటింటికి తిరిగి తనకు ఓటు వేసి గెలిపించాలని అభ్యర్థించారు. ఈ సందర్భంగా అభ్యర్థి మాట్లాడారు. వార్డు ప్రజలు ఆశీర్వదించి గెలిపిస్తే సుదీర్ఘ రాజకీయ అనుభవం కలిగిన మిర్యాలగూడ ఎమ్మెల్యే బిఎల్ఆర్, పట్టణ అధ్యక్షుడు నూకల వేణుగోపాల్ రెడ్డి నాయకత్వంలో వార్డును అన్ని విధాల అభివృద్ధి చేస్తామని చెప్పారు. వార్డు ప్రజలకు నిరంతరం అందుబాటులో ఉండి ప్రజల విశ్వాసాన్ని గెలుచుకుంటామని చెప్పారు. వార్డు ప్రజలకు తమ సేవలను కొనసాగిస్తామని చెప్పారు. ఇప్పటికే వార్డు ప్రజలతో సత్సంబంధాలు కలిగి ఉన్న తమను ఆదరించాలని విజ్ఞప్తి చేశారు. ఆయన వెంట వార్డ్ ఇంచార్జ్ వెంకటకృష్ణ, నాయకులు హైమద్ ఖాన్, నాగునాయక్ వెంకటయ్య తదితరులు ఉన్నారు.

## ప్రజా భాగస్వామ్యంతో వార్డు అభివృద్ధికి కృషి చేస్తా

**మిర్యాలగూడ, ఫిబ్రవరి 1. ప్రభాతవార్త:.**



ఈ ప్రాంతంలో పుట్టి పెరిగి ఇక్కడ సమస్యలపై అవగాహన కలిగిన తాను ప్రజలే కేంద్రంగా ప్రజల భాగస్వామ్యంతో మన వార్డు మన పాలన మన అభివృద్ధి అనే నినాదంతో స్వచ్ఛమైన పారాసికమైన బాధ్యతాయుతమైన పాలన అందించడమే లక్ష్యంగా మనమంతా కలుద్దాం నిలుద్దాం కలుద్దాం అనే స్ఫూర్తితో వార్డు అభివృద్ధికి కృషి చేస్తానని మిర్యాలగూడ పట్టణంలోని 18 వ వార్డు స్వతంత్ర అభ్యర్థి జిల్లా రవి అన్నారు. ఆదివారం స్థానికంగా ఆయన మాట్లాడుతూ ఎస్సీ జనరల్ రిజర్వేషన్ తో స్వతంత్ర అభ్యర్థిగా ప్రజల మద్దతుతో ప్రజాసేవకు ముందుకొచ్చానని వార్డులోని ఓటర్ మహాశయులందరూ తమను ఆశీర్వదించి గెలిపిస్తే పార్టీలకతీతంగా ప్రజల మధ్యలో ఉంటూ ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానన్నారు. ఈనెల 3న తనకు కేటాయించే గుర్తుతో ఇంటింటి ప్రచారంతో మీ ముందుకు వస్తానని మీ కుటుంబ సభ్యుడిగా నన్ను అందరూ ఆదరించి వార్డ్ కౌన్సిలర్ గా అవకాశం ఇవ్వాలన్నారు.

## గ్రామాలలో దోమల నివారణ కు చర్యలేవి

**మాడుగులపల్లి, ఫిబ్రవరి 01ప్రభాతవార్త**



గ్రామాలలో సర్పంచులు కొలువుదీరి నెలరోజులు గడుస్తున్నప్పటికి,రాత్రి పూట దోమలు విపరీతంగా ఉన్నాయని, కోతుల బెడదా, కుక్కల బెడదా విపరీతంగా ఉందని, పది నిమిషాలు కరెంట్ పొతే,ఉండలేని పరిస్థితి నెలకొన్నదని,గ్రామ పంచాయతీ మల్టీ పర్పస్ వర్కర్లు పారి శుద్యం మీద శ్రద్ద పెట్టకుండా ,పలువురు రాజకీయ విమర్శలపై, సమయం కేటాయిస్తున్నారని.ఇకనైనా అధికారులు చొరవ చూపి గ్రామాలలో దోమల నివారణకు ఫాగింగ్ చేయాలనీ ప్రజలు కోరుతున్నారు.

## కమ్యూనిటీ హాలు ప్రారంభం

**హుజూర్ నగర్ టౌన్, ఫిబ్రవరి 1, ప్రభాతవార్త :**



హుజూర్ నగర్ పట్టణం లోని టీచర్స్ కాలనీలో సుమారు 7 లక్షలతో నిర్మించిన జ్ఞాన సరస్వతి మినీ కమ్యూనిటీ హాల్ ను ఆదివారం టీచర్స్ కాలనీ అభివృద్ధి కమిటీ అధ్యక్షు లు తాటి ప్రభాకర్ రెడ్డి, కార్యదర్శి ఎం ఎస్ ఎన్ రాజు, సరస్వతి దేవాలయ కమిటీ చైర్మన్ సోమా లక్ష్మ మ్మలు సంయుక్తంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా సమావేశంలో పలువురు మాట్లాడుతూ అభివృద్ధి కమిటీ ఆధ్వర్యం లో మినీ కమ్యూనిటీ హాల్ ను నిర్మించటం హర్షించ దగ్గ విషయం అన్నారు. అలాగే కాలనీ లో అనేక మౌలిక వసతులను కల్పించేందుకు అభివృద్ధి కమిటీ ఇతోదికంగా కృషి చేస్తుండటం స్ఫూర్తిగా తీసుకోవాలన్నారు. కాలనీ అభివృద్ధి కమిటీ కొద్దికాలం క్రితమే డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ టీచర్స్ కాలనీ పేరిట కాలనీలో ఆర్చి నిర్మించడం తో పాటు అభివృద్ధి కార్యక్రమాలు చురుగ్గా కొనసాగుతు న్నాయి అన్నారు టీచర్స్ కాలనీ ప్రజల భాగస్వా మ్యం తో ఈ అభివృద్ధి పనులు చేపట్టినట్లు అధ్య క్షులు తాటి ప్రభాకర్ రెడ్డి తెలిపారు. ఈ సమావేశం లో కాంగ్రెస్ నాయకులు అరుణ్ కుమార్ దేశ్ ముఖ్, గెల్లి రవి, దాస నాగేశ్వరరావు, బెల్లంకొండ శ్రీనివాస్, కాలనీవాసులు పాల్గొన్నారు.

## అంబటి రాంబాబు సీఎం చంద్రబాబుకి బహిరంగ క్షమాపణ చెప్పాలి

**హుజూర్ నగర్ టౌన్, ఫిబ్రవరి 1, ప్రభాతవార్త**



ఏపీ వైసీపీ మాజీ మంత్రి అంబటి రాంబాబు తెలుగు దేశం పార్టీ జాతీయ అధ్యక్షులు ఆంధ్ర ప్రదేశ్ సీఎం నారా చంద్రబాబు నాయుడుని ఉద్దేశించి పరుష పదజాలంతో ఉపయోగించిన భాష అత్యంత హేయం జుగుప్స కరమైనదని తెలుగుదే శం పార్టీ జిల్లా నాయకులు మండవ వెంకటేశ్వర్లు గౌడ్ విమర్శించా రు. ఆదివారం హుజూర్ నగర్ పట్టణంలో ఆయన విలేకరుల సమావేశం లో మాట్లాడుతూ అసహనంతో దిగజారుడు తనంతో అంబటి రాంబాబు వాడిన పదజాలం సభ్య సమాజం చీదరించు కునే రీతిలో ఉన్నదని అన్నారు.ప్రతిపక్ష నాయకులు బాధ్యతతో ప్రజాస్వామ్య రీతిలో విమర్శిం చాలే తప్ప ముఖ్యమంత్రి స్థాయి వ్యక్తిని అసభ్య పదజాలంతో బూతులు తిడితే ఏపీ ప్రజలు, ప్రజాస్వామ్య వాదులు చూస్తూ ఊరుకోరన్నారు. అంబటి రాంబాబు తప్పు తెలుసుకొని వెంటనే చంద్రబాబు నాయుడు గకి క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో హుజూర్ నగర్ పట్టణ పార్టీ అధ్యక్షులు కొమ్మ గాని వెంకటేశ్వర్లు గౌడ్, నాయ కులు శీతల రోషపతి, గుండెబో యిన వెంకన్న యాదవ్, అజ్మీ రా రాము నాయక్, భూక్య గోపి సింగ్ పాల్గొన్నారు.

## అనంత పద్మనాభునికి పంచామృతభిషేకం

**హుజూర్ నగర్ రూరల్, ఫిబ్రవరి 01,ప్రభాతవార్త** మండల పరిధిలోని శ్రీ ఆదివరహ లక్ష్మీనరసింహ వేణుగోపాల స్వామి దేవస్థానం లో పౌర్ణమి సందర్భంగా ఆదివారం ఆలయంలోని ధృవమూర్తులకు , గోదాఅమ్మ వారికి, ఆల్వార్లకు, శ్రీ అనంత పద్మనాభ స్వామి వారికి ఘనంగా పంచా మృత అభిషేక కార్యక్రమం,ప్రత్యేక పూజ



కార్యక్రమం అర్చకులు నిర్వ హించారు. ఈ కార్యక్రమంలో ఆలయ కార్య నిర్వహణ అధికారి ఎంపీ లక్ష్మణరావు, ఆలయ అర్చకులు ముడుంబై హరీష్ కుమారా చార్యులు, బొప్పన శ్రీనివాస్, కవిత దంపతులు, కొత్త ప్రవీణ్ కుమార్, సందీప్ కుమార్, హరి శంకర్, నరసయ్య, వీరస్వామి, సంతోష్, పుష్ప,అన్నపూర్ణ, సత్యవతి,కవిత,ఆలయ సిబ్బంది యరగాని కిరణ్ గౌడ్,యరగాని రమేష్, ఉపేందర్, అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

## కార్మిక వ్యతిరేక నాలుగు లేబర్ కోడ్ లను వెంటనే రద్దు చెయ్యాలి

**పాలకవీడు ఫిబ్రవరి,1,ప్రభాతవార్త**



పాలకవీడు మండలంలోని మిగడంపహాడ్ తండా గ్రామంలో భవన నిర్మాణ సిఐటియు అనుబంధ సంఘం మండల అధ్యక్షులు ధనావత్ నెహ్రూ అధ్యక్షతన సమావేశం జరిగింది కార్మికులకు వెల్ఫేర్ బోర్డు కార్డులు అందించారు ప్రభుత్వాన్ని ఉద్దేశించి కార్మిక వ్యతిరేక నాలుగు లేబర్ కోడ్ లను వెంటనే రద్దు చేయాలి కార్మికులకు కనీస వేతనం 26 వేల రూపాయలు ఇవ్వాలి కార్మిక సంఘాల ప్రతినిధులతో వెల్ఫేర్ బోర్డు అడ్వైజరి కమిటీ నియమించాలి బోర్డు నిధులను దుబారా కాకుండా కార్మికుల సంక్షేమం కోసమే ఖర్చు చేయాలి ప్రమాద మరణానికి, 10 లక్షలు ఇవ్వాలి దహన, ప్రసూతి, వివాహాలకు, లక్ష రూపాయలు ఇవ్వాలి కనీస పెన్షన్ 9000 రూపాయలు ఇవ్వాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు ఇట్టి కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి రూపావత్, ఏడుకొండలు, కోటేశ్వరరావు, శంకర్, అన్నారావు, గోపాల్ బాలు, నాయక్ రుతమ్మ ,పార్వతి, భవన నిర్మాణ కార్మికులు పాల్గొన్నారు ఫిబ్రవరి 12వ తారీకు అన్ని మండల గ్రామాలలో నిరసన ర్యాలీలు చేపట్టాలని కార్మికులకు పిలుపునిచ్చారు.

## పూర్వ విద్యార్థుల స్వర్ణోత్సవ సమ్మేళనం

**50 ఏండ్ల అపూర్వ కలయిక**



**హుజూర్ నగర్ టౌన్, ఫిబ్రవరి 1, ప్రభాతవార్త :** ఎక్కడో పుట్టి ఎక్కడో పెరిగి ఇక్కడే కలిశాము చదువులమ్మ చెట్టు నీడలో అని 1974 75 బ్యాచ్ కు చెందిన పదవ తరగతి పూర్వ విద్యార్థులు 50 సంవత్స రాల తర్వాత కలుసుకున్నారు. ఆదివారం పట్టణంలోని పద్మశాలి భవనంలో హుజూర్ నగర్ పట్టణ ప్రభుత్వ ఉన్నత పాఠశాల పూర్వ విద్యార్థుల స్వర్ణోత్సవ సమ్మేళనం అంగరంగ వైభవంగా సంతోషాల నడుమ జరిగింది. అప్పటి పూర్వ విద్యార్థులు ఇప్పుడు ప్రతి ఒక్కరూ వివిధ హోదాలో ఉంటూ మనవళ్ళు మనవ రాళ్లతో సంతోషంగా సరదాగా చాలా సంవత్సరాల తర్వాత వారి కలయిక ఎంతో మధుర స్మృతులను వారికి అందించింది. వారంతా ఆనాడు చేసిన సంఘటనలు నెమరు వేసుకుంటూ ఆనందంగా గడిపారు ఈ బ్యాచ్ లోనే మరణించిన స్వర్గీయ సహ విద్యార్థులకు, నాటి ఉపా ధ్యాయులకు నివాళులర్పి స్తూ వారిని స్మరించుకుంటూ నాటి జ్ఞాపకాలను పంచుకున్నారు. ఈ కార్యక్రమంలో నాటి ఉపాధ్యా య బృందం అర్యపల్లి రంగారా వు, అంకతి అప్పయ్య, నారా యణం రఘునాథ్, స్వయం పాకుల వెంకటేశ్వరశాస్త్రి, సార గండ్ల సత్తయ్య ఉల్లెందుల మంగ య్య, పూర్వ విద్యార్థులు చింత లపూడి విద్యాకర్ బరిగల వీర య్య, జక్కుల వెంకటేశ్వర్లు, జగదీష్ చంద్ర ప్రసాద్, బారు వెంకటేశ్వ ర్లు,కొధాటి శ్యాంసుం దర్ రావు లక్కాకుల వెంకట కృష్ణ, ఏటూరి మధుసూధన్ రావు ఎస్ హరిప్రసాద్, ఊసా రవికుమార్, అద్దంకి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు

## నామినేషన్ల కేంద్రాన్ని పరిశీలించిన ఆర్డీఓ వి. శ్రీనివాసులు

**హుజూర్ నగర్ టౌన్, ఫిబ్రవరి 1, ప్రభాతవార్త:** హుజూర్ నగర్ పురపాలక సంఘం 28 వార్డులకు నిర్వ హిస్తున్న 2వ మున్సిపల్ సాధారణ ఎన్నికలకోసం ఉన్న నామినేషన్ల కేంద్రాన్ని ఆదివారం హుజూర్ నగర్ ఆర్డిఓ వి. శ్రీని వాసులు పరిశీలించారు. ఫిబ్రవరి 3 వరకు నామినేషన్ల ఉప సంహరణ ఉండడంతో స్థానిక మున్సిపల్ ఎన్నికల అధికారు లకు ఆయన పలు సూచనలు చేశారు. అనంతరం ఆర్డిఓ మార్కెట్ యార్డులో గల మున్సిపల్ ఎన్నికల సామాగ్రి డిస్ట్రిబ్యూషన్ రిసెప్షన్ సెంటర్ ను తనిఖీ చేసి అధికా రులకు జాగ్రత్తలు తెలియజేశా రు. మున్సిపల్ కమిషనర్ బి శ్రీనివాస్ మాట్లా డుతూ 25 వ వార్డు లో 1, 27 వ వార్డు 1 తో కలుపుకొని 2 నామినేషన్ల ఉప సంహరణ జరిగినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ ఎన్నికల అధికారు లు రెవెన్యూ సిబ్బంది పాల్గొ న్నారు




## బి ఆర్ఎస్ ఆధ్వర్యంలో ముఖ్యమంత్రి దిష్టిబొమ్మ దగ్ధం

**నేరేడుచర్ల ఫిబ్రవరి 1 ప్రభాతవార్త**



తెలంగాణ తొలి ముఖ్యమంత్రి, బి ఆర్ఎస్ పార్టీ అధినేత కేసీఆర్ కు కక్ష పూరితంగా ఇచ్చిన సిట్ నోటీసులకు వ్యతిరేకంగా ఆదివారం బి ఆర్ఎస్ నేరేడుచర్ల మండల పార్టీ ఆధ్వర్యంలో దిర్శించర్ల గ్రామంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దిష్టిబొమ్మను దగ్ధం చేశారు, ఈ సందర్భంగా బి ఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు అరిబండి సురేష్ బాబు మాట్లాడుతూ అక్రమ కేసులకు,బెదిరింపులకు బి ఆర్ఎస్ పార్టీ, కెసిఆర్ భయపడభనీ ఒక్కసారి కెసిఆర్ ని ముట్టుకొనికి చూస్తే పరిస్థితి అర్థం అవుతుందని హెచ్చరించారుఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ చెన్నబోయిన సైదులు, మాజీ జెడ్ పి టి సి అన్నపురెడ్డి నారాయణరెడ్డి, బి ఆర్ఎస్ మండల నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు

## కందిబండలో శ్రీచెన్నకేశవస్వామి ఎదుర్కోళ్ళ దివిటీ ఉత్సవం

**మేళ్ళచెరువు ఫిబ్రవరి 01 ప్రభాతవార్త**



మండలములోని కందిబండ గ్రామములో వేంచేసియున్న శ్రీభూనీళసమేత శ్రీ చెన్నకేశవ స్వామి వారి కళ్యాణమహోత్సవ బ్రహ్మోత్సవముల తిరునాళ్ళ జాతర కార్యక్రమాలలో భాగంగా ఆదివారం మేళ తాళములతో భజనకోలాటములతో స్వామివారి అమ్మవారి ఎదుర్కోళ్ళ దివిటీ ఉత్సవం, విశేష బ్రహ్మోత్సవ కార్యక్రమాలు అంగరంగ వైభవంగా జరిగాయి. ఎద్దుల పందెములు, బండిలాగే ఎద్దుల వందెములు, అనేక సాంస్కృతిక కార్య క్రమాలు కన్నులపండువగా కొనసాగుతున్నాయి. ఈ కార్యక్రమాలలో సర్పంచ్ గాయం త్రివేణిగోపిరెడ్డి, ఆలయ చైర్మన్ బూదాటి వెంకటరెడ్డి, రామ నర్సమ్మ, వేదపండితులు, బొర్రా వాసుదేవా చార్యులు, గోపాలా చార్యులు, తిరునగరు శ్రీనివాసాచార్యులు, లక్ష్మీనర్సింహాచార్యులు, కేశవా చార్యులు, ధర్మకర్తలు పిన్నపురెడ్డి వెంకటరెడ్డి, తంగెళ్ళపల్లి నాగలక్ష్మి వెంకటాచారి, దేశబోయిన లక్ష్మినారాయణ, ముళ్ళగిరి గోపితో పాటు తిరునాళ్ళ జాతర కమిటీల సభ్యులు, గ్రామపెద్దలు, భారీ సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

## వైభవంగా మహాపౌర్ణమి అభిషేకములు, అర్చనలు,

**మేళ్ళచెరువు ఫిబ్రవరి 01 ప్రభాతవార్త**

స్థానిక శ్రీఇష్టకామేశ్వరీ సమేత శ్రీస్వయంభూశంభులింగేశ్వరస్వామివారి శ్రీగోదాభూనీల సమేత శ్రీ వెంకటేశ్వరస్వామివారి శ్రీదేవి భూదేవి సమేత శ్రీ కళ్యాణ వెంకటేశ్వరస్వామివారి ఆలయాలలో ఆదివారం మహాపౌర్ణమి సంధర్భముగా ప్రత్యేక అభిషేకములు, ఆరాధనలు, ఆర్చనలు, హారతులు, వివిధ పూజా కార్యక్రమాలు వైభవంగా జరిగాయి. ఈ కార్యక్రమాలలో నాగేళ్ల శంభిరెడ్డి, కొంకపాక శివవిష్ణువర్ధన శర్మ, శివధనుంజయశర్మ, సాయిమహేష్ శర్మ, సుధర్శనం ప్రసాదాచార్యులు, మోహనకృష్ణమా చార్యులు, నల్లాన్ చక్రవర్తుల వెంకటప్రసాదాచార్యులు, చెట్లూరి వాసుదేవా చార్యులు, బట్టర్ శేషు, కూన్రెడ్డి కొండారెడ్డి, లంకెల నర్సింహారెడ్డి, అధికసంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

# పెద్దపులి సంచారంతో హడలిపోతున్న మండల ప్రజలు

15 రోజులుగా మండలంలో పెద్ద సంచారం హడలిపోతున్న జనం.
ప్రాణాలను గుప్పెట్లో పెట్టుకొని బతుకుతున్న ప్రజలు.
3 మండలాల్లో 4 సంఘటనలు, 5 జంతువులను బలికొన్న పులి.
ట్రాప్ కెమెరాకు చిక్కిన పెద్దపులి.
ఆనవాళ్లను పరిశీలిస్తున్న అటవీశాఖ అధికారులు .
మూగ జీవాలను చంపుతున్న పెద్దపులి.
పెద్దపులిని పట్టుకోలేక పోతున్న అటవీశాఖ అధికారులు.
పులులు ఒకటా రెండా అనే అనుమానాలు వ్యక్తం అవుతున్నాయి.
ఉదయం ఒకచోట అడుగులు కనిపించిన, సాయంత్రానికి సమయంలో మరొకచోట అడుగులు.
తుర్కపల్లి మండలంలో గత 15 రోజులుగా పెద్దపులి సంచారం ప్రజల్లో తీవ్ర భయాందోళన గురిచేస్తుంది.









**తుర్కపల్లి, ఫిబ్రవరి 1 ప్రభాత వార్త**

తుర్కపల్లి మండలంలో గత 15 రోజులుగా పెద్దపులి సంచారం ప్రజల్లో తీవ్ర భయాందోళన గురిచేస్తుంది. జనవరి 16వ తేదీన మొదటగా రాజపేట మండలం బేగంపేటలో వ్యవసాయ బావి వద్ద పెద్దపులి అడుగులు కనిపించాయని రైతులు ఫారెస్ట్ అధికారులకు తెలియజేయడంతో వాళ్లు అక్కడికి చేరుకొని అడవులను గుర్తించి పెద్దపులి సంచారమని నిర్ధారించారు. జనవరి 17న తుర్కపల్లి మండలం ఇబ్రహీంపురం గ్రామ శివారులో పులి సంచరిస్తున్నట్లు ఆనవాలు గుర్తించారు. అదే గ్రామానికి చెందిన మాటూరి కృష్ణ కు చెందిన లేగ దూడపై దాడి చేసి పులి చంపింది. దీంతో అక్కడి ప్రజలు తీవ్ర భయాందోళనలకు గురయ్యారు .పక్క పొలాల రైతులు ఫారెస్ట్ అధికారులకు సమాచారం అందించారు. అధికారులు సంఘటన స్థలానికి చేరుకొని నిర్ధారించారు. యాదగిరిగుట్ట మండల లో సంచరించి అనంతరం.జనవరి 20, 21 తేదీల్లో దత్తాయపల్లి గ్రామ శివారులో రైతు గొట్టే శ్రీశైలం చెందిన లేగ దూడతో పాటు రెండు ఆవులను చంపింది. పెద్దపులి సంచరిస్తుందన్న వార్త మండలంలో తెలవడంతో ప్రజలందరూ భయాందోళనలకు గురయ్యారు. వెంటనే ఫారెస్ట్ అధికారులు సంఘటనా స్థలానికి చేరుకొని ఆవులను చంపినది పులిని నిర్ధారించారు. అనంతరం ట్రాప్ కెమెరాలను ఏర్పాటు చేశారు. ట్రాప్ కెమెరాకు చిక్కిన పులి సుమారుగా 300 కిలోలకు పైగా ఉంటుందని అంచనా వేశారు. ఈ పెద్దపులిని గుర్తించి పట్టుకునేందుకు కాన్వాల్ రిజర్వ్ ఫారెస్ట్ నుంచి వచ్చిన ఎనిమల్ ట్రాకర్స్ ప్రత్యేక బృందం రంగంలోకి దిగింది. దత్తాయిపల్లి గ్రామ అటవీ ప్రాంతంలో ప్రత్యేకంగా పెద్దపులిని పట్టుకోవడానికి రెండు బోన్లను ఏర్పాటు చేశారు. పెద్దపులి పట్టడానికి ఎర్రగా మేకలను ఉంచారు.ఆ విధంగా అధికారులు పులిని పట్టుకోవడానికి ప్రయత్నాలు చేసినా ఫలించలేదు .మరుసటి రోజు ఉదయం పులి, తిరుమలపురం దాబా హోటల్ ఎదురుగా నుండి కొండాపూర్ వైపు వెళ్లిందని రైతు పాదముద్రలు గమనించి ఫారెస్ట్ అధికారులకు సమాచారం ఇవ్వడంతో వారు అక్కడికి చేరుకొని పెద్దపులి పాద ముద్రికలను నిర్ధారించారు. అంతటితో పులి కొండాపూర్ వైపు నుంచి గోపాల్పూర్ వరకు ఫారెస్ట్ లోకి వెళ్లి ఉండొచ్చని రెండు రోజులుగా తీవ్ర ప్రయత్నాలు చేసినట్టు తెలిపారు. శనివారం ఉదయం వాసాలమర్రి గ్రామ పరిధిలోని నాగదేవత గుడి సమీపంలో పెద్దపులి అడవి పందిని వేటాడుతుండగా తాను చూసినట్లు గజ్వేల్, భువనగిరి ప్రధాన రహదారిపై వెళ్తున్న ఒక టిప్పర్ లారీ డ్రైవర్ అధికారులకు సమాచారం ఇవ్వడంతో అటవీశాఖ అధికారులు ప్రాంతానికి వచ్చి కదలని కదలికలను సంబంధించిన ఆధారాలను సేకరించారు .మధ్యాహ్న సమయం లో చిన్న లక్ష్మాపూర్ గ్రామ పరిధిలోని బాసం బావి వద్ద పెద్దపులి సంచరిస్తున్నట్లు వ్యవసాయ బావి వద్ద ఉన్న రైతులు ఫారెస్ట్ అధికారులకు సమాచారం ఇవ్వడంతో ఫారెస్ట్ అధికారులు సంఘటన స్థలానికి చేరుకొని పెద్దపులి పాదముద్రలు పరిశీలించి పులి పాదాలను నిర్ధారించారు. ఈ సందర్భంగా నాలుగు ఎనిమల్స్ ట్రాకర్స్ టీమ్ లను రంగంలోకి దింపి చిన్న లక్ష్మాపురం ఫారెస్ట్ ను వెతికారు. ఫారెస్ట్ లో ఆనవాలు కనిపించినట్లు నిర్ధారించారు .రోజురోజుకు పులి ఒకచోట నుండి మరొకచోటకు ప్రయాణించడంతో ఫారెస్ట్ అధికారులకు అర్థం కాని విధంగా అయోమయంలో పడ్డారు .మరల ఆదివారం ఉదయం చిన్న లక్ష్మాపురం ఫారెస్ట్ ను గాలింపు చర్యలు చేపట్టే సమయంలోపే తుర్కపల్లి మండలం గంధ మల్ల గ్రామ పరిధిలోని చెక్కలగూడెం ఏరియాలో చెక్కల నరసింహులు కు చెందిన లేగ దూడను పెద్దపులి చంపిందని రైతులు అక్కడికి వెళ్లి చూడగా ఒక గుండు పైన పెద్దపులి తింటున్న దృశ్యాన్ని చూశారు. వాళ్ళు భయంతో గ్రామానికి పరిగెత్తుకుంటూ వచ్చి ఫారెస్ట్ అధికారులకు సమాచారం ఇచ్చారు. ఫారెస్ట్ అధికారులు, పోలీస్ అధికారులు రంగంలోకి దిగి లేగ దూడను చంపిన ప్రాంతాన్ని పరిశీలించి పులిగా నిర్ధారించారు. దత్తాయ పల్లి లో పులి సంచారం ఉందని అక్కడ దాన్ని పట్టడానికి బోన్లు ఏర్పాటు చేశారు. కానీ అనంతరం తిరుమలాపూర్ మీదుగా కొండాపురం, గోపాలపురం గ్రామాల మీదుగా చిన్న లక్ష్మాపురం ప్రయాణం అయింది .పులి చిన్న లక్ష్మాపూర్ లో ఆదివారం బోన్లను ఏర్పాటు చేద్దాం అనుకునే సమయంలో గంధ మల్ల ప్రాంతంలో కనిపించడం మండల ప్రజలు అధికారులు అయోమయంలో పడ్డారు. పులి ఒకటి ఉందా రెండు ఉన్నాయని నిర్ధారించ లేకపోతున్నారు. అధికారులు ఒక స్థలానికి పులి వచ్చిందని తెలియడంతో వెళ్లి పాదముద్రలు చూసేంతవరకే సరిపోతుంది .అనంతరం మరొకచోట పులి ప్రత్యక్షమైనట్టుగా రైతులు, ప్రజలు తెలియజేయడంతో ఇక్కడకు వెళ్లి పులి పాదముద్రలు తీసుకోవడమే సరిపోతుందని మరుసటి రోజు మరొక గ్రామంలో పరిశీలనకే సరిపోతున్నారని అన్నారు.బయటకు రావాలంటే, వాహనాలపై తిరగాలంటే, ప్రజలు భయాందోళన గురి అవుతున్నారు. ప్రాణాలను గుప్పెట్లో పెట్టుకొని బిక్కుబిక్కుమంటూ జీవనం సాగిస్తున్నారు. ఇప్పటికైనా అధికారులు స్పెషల్ టీంలను దించి పులిని పట్టుకోవాలని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా ఫారెస్ట్ అధికారులు తగిన విధంగా రంగంలోకి దిగి పులిని బంధించి గ్రామ ప్రజలను రక్షించాలని కోరుతున్నారు. బావుల వద్ద ఉన్న మూగ జీవులను పెద్దపులి చంపి తినడం జరుగుతుందని అదే మనుషుల పైన జరుగుతే ఏ విధంగా ఉంటుందని ప్రజలందరూ ఆవేదన వ్యక్తం చేస్తున్నారు సుమారుగా 2000 ఎకరాల్లో ఫారెస్ట్ తుర్కపల్లి మండలంలో సుమారు కొండాపురం ,వాసాలమర్రి, తిరుమలపురం, గోపాలపురం, నాగాయపల్లి ,వీరారెడ్డిపల్లి ,గంధ మల్ల తదితర గ్రామాలతో పాటు సిద్దిపేట జిల్లా జగదేవపూర్ మండలం పీర్ల పల్లి ఫారెస్ట్ అడవి సుమారుగా 2000 ఎకరాల్లో ఉంటుందని, పెద్దపులి పట్టుకోలేకపోతే ఫారెస్ట్ లోకి వెళ్ళినట్లయితే దాన్ని గుర్తించడం చాలా కష్టమని తెలుస్తోంది. ఫారెస్ట్ అధికారులు మాత్రం మేము పులిని బంధించడానికి తీవ్ర ప్రయత్నాలు చేస్తున్నామని అంటున్నారు

**ప్రజలు అప్రమత్తంగా ఉండాలి . సర్పంచులు**

మండలంలో పులి సంచారంతో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని గ్రామాలకు సంబంధించిన సర్పంచులు కోరుతున్నారు .ప్రతి గ్రామంలో సాయంత్రం సమయంలో చాటింపులు వేయిస్తున్నారు. ఉదయం నుండి సాయంత్రం ఐదు గంటల వరకు ఇంటికి చేరుకోవాలని ,సాయంత్రం ఆరు తర్వాత ఇంటి బయటకు రావద్దని,బావుల వద్ద ఉన్న ఆవులను, పశువులను, మేకలను ఇంటికి తీసుకొని రావాలని సూచిస్తున్నారు. రాత్రి సమయాల్లో ఒంటరిగా బయటకు వెళ్ళవద్దని ,భావి వద్దకు వెళ్ళవద్దని హెచ్చరికలు జారీ చేస్తున్నారు. అత్యవసరమై వెళ్లాలంటే భావి వద్దకు గుంపులు గుంపులుగా వెళ్లాలని, రాత్రి సమయాల్లో బావుల వద్ద, ఊరు చివర ప్రాంతాల్లో మంటలు పెట్టుకొని రక్షణ చేసుకోవాలని సూచిస్తున్నారు. చుట్టుపక్కల గ్రామాల ప్రజలు రాత్రి సమయాల్లో ద్విచక్ర వాహనంపై వేరే గ్రామాలకు వెళ్లాలంటే తుర్కపల్లి మండల ప్రాంతాన్ని చూస్తే భయాందోళన గురవుతున్నారు. ఎప్పుడు పెద్దపులి మీద పడి ఏం చేస్తుందని భయంతో ప్రజలు రాత్రి సమయంలో బయటికి రాకుండా ఇండ్లలోనే ఉంటున్నారు .




## ప్రాధాన్యత కలిగిన సాంకేతిక వ్యవసాయంపై అవగాహన అభినందనీయం

**: ఉత్తమ రైతు అవార్డు గ్రహీత స్వరణ్ పాల్ సింగ్**



**రాజాపేట, ఫిబ్రవరి 1, ప్రభాతవార్త** ప్రాధాన్యత కలిగిన సాంకేతిక వ్యవసాయంపై అవగాహన కల్పించడం అభినందనీయమని ఉత్తమ రైతు అవార్డు గ్రహీత ఠాగూర్ స్వరణ్ పాల్ సింగ్ అన్నారు. స్మార్ట్ అగ్రికల్చర్‌పై మూడు రోజుల అవగాహన లో రాజపేట ఉత్తమ అవార్డు గ్రహీత రైతు స్వరన్ పాల్ సింగ్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన వివరాలు విలేకరులతో తెలిపారు. ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ విశ్వవిద్యాలయం, ఏజీ హబ్ మరియు ఎస్బిఐ ఫౌండేషన్ ఆధ్వర్యంలో కృత్రిమ మేధస్సు (ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్), ఐఓటి (ఇంటర్నెట్ ఆఫ్ థింగ్స్), రోబోటిక్స్ వంటి అంశాలతో కూడిన స్మార్ట్ అగ్రికల్చర్‌పై మూడు రోజుల కార్యక్రమం ప్రారంభించబడింది. ఇటువంటి సమగ్ర సాంకేతిక వ్యవసాయ కార్యక్రమాన్ని ఒక విశ్వవిద్యాలయం ద్వారా భారతదేశంలో తొలిసారిగా చేపట్టడం ఇదే. ఇంతటి ప్రాధాన్యత కలిగిన సాంకేతిక వ్యవసాయ కార్యక్రమాన్ని మన ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ విశ్వ విద్యాలయం చేపట్టినందుకు ఎంతో గర్వంగా ఉంది. ఈ మూడు రోజుల విస్తృతమైన, ప్రభావవంత మైన స్మార్ట్ అగ్రికల్చర్ కార్యక్రమంలో భాగస్వామ్యం కావడం ఆనందకరమైన చిరస్మరణీయ అనుభవంగా నిలిచిందన్నారు. ఈ సందర్భంగా ఆయనకు ప్రత్యేకంగా గుర్తింపు పత్రాన్ని అందజేసి అభినందించారు.

## ఆలేరులో బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో నిరసన

**ఆలేరు, ఫిబ్రవరి 1, ప్రభాతవార్త :**

తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర రావు కు అక్రమ నోటీసులు జారీ చేసి సిట్ విచారణకు పిలవడాన్ని వ్యతిరేకిస్తూ బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో ఆలేరు పట్టణంలో శుక్రవారం నిరసన కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు నల్లజెండాలు ధరించి నిరసన తెలుపుతూ, కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజాస్వామ్య విరుద్ధంగా వ్యవహరిస్తోందని ఆరోపించారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి, కాంగ్రెస్ సర్కార్‌కు సద్బుద్ధి కలగాలని కోరుతూ డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ విగ్రహానికి వినతి పత్రం సమర్పించారు. ఈ కార్యక్రమంలో ఆలేరు మాజీ ఎమ్మెల్యే, బీఆర్ఎస్ నియోజకవర్గ ఇన్‌చార్జ్ గొంగిడి సునీత మహేందర్ రెడ్డి పాల్గొని మాట్లాడుతూ, కేసీఆర్ పై సాగుతున్న సిట్ విచారణ రాజకీయ కక్ష సాధింపులో భాగమేనని విమర్శించారు. తెలంగాణ రాష్ట్రాన్ని సాధించిన నాయకుడిపై తప్పుడు ఆరోపణలు చేస్తూ కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజల దృష్టిని మళ్లించే ప్రయత్నం చేస్తోందని అన్నారు. ఈ నిరసన కార్యక్రమంలో బి ఆర్ ఎస్ పార్టీ పట్టణ అధ్యక్షులు పుట్ట మల్లేష్,మాజీ మున్సిపల్ చైర్మన్ వస్పరి శంకరయ్య,పట్టణ సెక్రటరీ జెనరల్ కుండే సంపత్,జెల్లీ నర్సింహులు, మాజీ కౌన్సిలర్ రాయపురం నర్సింహులు, బేతి రాములు, జంపాల దశరథ, దొంతుల ఎల్లేష్, మహిళా అధ్యక్షులు సీసా మహేశ్వరీ, బింగి లతా, నీలం కవిత, మొరిగాడి ఇందిరా, పోరెడ్డి జయ, కటకం బాలరాజు, ప్రశాంత్ తదితరులు పాల్గొన్నారు.



# సిట్ పేరుతో కెసిఆర్ ను విచారణ పై నిరసనగా ర్యాలీ

**తిరుమలగిరి ఫిబ్రవరి 1 ప్రభాతవార్త.**

సిట్ విచారణ పేరుతో తెలంగాణ జాతిపిత, బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ పై కుట్ర పూరితంగా వ్యవహరిస్తున్న కాంగ్రెస్ పార్టీ తీరుకు నిరసనగా తిరుమలగిరి పట్టణంలో బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో 1200 వందల బైకులతో భారీ ర్యాలీ నిర్వహించి నిరసన కార్యక్రమం నిర్వహించారు ఈ కార్యక్రమానికి తుంగతుర్తి మాజీ శాసనసభ్యులు గాదరి కిశోర్ కుమార్ మరియు సమన్వయకర్త బీఆర్ఎస్ రాష్ట్ర కార్యదర్శి వై.వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో భారీ బైక్ ర్యాలీ. నిర్వహించారు. అనంతరం మాజీ ఎమ్మెల్యే ఇంటిలో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ. సీఎం రేవంత్ రెడ్డి ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు ప్రభుత్వం రాజకీయ కక్ష సాధింపు చర్యలకు పాల్పడుతోంది. ఆయన చెప్పారు ఇచ్చిన హామీలను అమలు చేయలేకనే ఇలాంటి కుట్రలకు తెరలేపిందని రేవంత్ రెడ్డిపై మండిపడ్డారు ఫోన్ ట్యాపింగ్ కేసు విచారణకు కేసీఆర్ కి నోటీసులివ్వడం శోచనీయమన్నారు నోటీసులు, విచారణల పేరుతో ఎన్ని ఇబ్బందులు పెట్టినా ఇచ్చిన హామీలు అమలయ్యే వరకు బీఆర్ఎస్ శ్రేణుల



పోరాటం ఆగదన్నారు. ఎన్ని కుట్రలు, డైవర్షన్లు చేసినా ప్రభుత్వ అవినీతి, కుంభకోణాలపై తమ ఉద్యమం కొనసాగుతూనే ఉంటుందిచెప్పారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు సంకేపల్లి రఘునందన్ రెడ్డి రజాక్ మాజీ ఎంపీపీ కొమ్మినేని సతీష్ కుమార్ బత్తుల శ్రీధర్ రావు మర్ల వెంకన్న కందుకూరి బాబు రవీందర్ ఆకుల వీరయ్య చంద్రమౌళి బిఆర్ఎస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# సిట్ పేరుతో చిల్లర రాజకీయాలు చేస్తున్న కాంగ్రెస్

**బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు మున్న మల్లయ్య యాదవ్**

**నూతనకల్.. ఫిబ్రవరి 01 ప్రభాతవార్త.**

.. తెలంగాణ జాతిపిత కోట్లాదిమంది ప్రజల ఆరాధ్యుడు కేసీఆర్ పై కాంగ్రెస్ పార్టీ సిట్ పేరుతో చిల్లర రాజకీయాలు చేస్తుందని బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు మున్న మల్లయ్య యాదవ్ అన్నారు ఆదివారం మండల కేంద్రంలోని బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పిలుపుమేరకు మాజీ ఎమ్మెల్యే గాదరి కిషోర్ కుమార్ ఆదేశానుసారం మండల కేంద్రంలో సూర్యాపేట దంతాలపల్లి ప్రధాన రహదారిపై ధర్నా రాస్తారోకో నిర్వహించారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ స్వరాష్ట్ర స్వప్నాన్ని సహకారం చేసి దశాబ్ద కాలం పాటు తెలంగాణను దేశంలోనే అగ్రగామిగా నిలిచిన నేతపై రాజకీయ కక్ష సాధింపులు మానుకోవాలని అన్నారు ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ ప్రధాన కార్యదర్శి బత్తుల సాయిల్ గౌడ్



సర్పంచులు మహేశ్వరం మల్లికార్జున్ గాదుదుల లింగరాజు యాదవ్ జటంగి సరిత కృష్ణ మాదాసు వెంకన్న నాయకులు మొగుళ్ళ వెంకన్న రేసు వెంకటేశ్వర్లు మురగుండ్ల సైదులు విద్యాసాగర్ విజయ్ ఉప్పుల వీరు యాదవ్ సురేందర్ గోవర్ధన్ అనిల్ లింగారెడ్డి ఏకయ్య సత్తిరెడ్డి కిరణ్ తదితరులు పాల్గొన్నారు

## మాజీ సీఎం కెసిఆర్‌కి సిట్ నోటీసులు

**జాజిరెడ్డిగూడెం ఫిబ్రవరి 01 (ప్రభాత వార్త):**



మాజీ ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్‌రావుకు సిట్ అధికారులు ఇచ్చిన నోటీసులను తీవ్రంగా ఖండిస్తూ అర్వపల్లి మండల కేంద్రంలో బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో రాస్తారోకో చేపట్టారు. తుంగతుర్తి మాజీ ఎమ్మెల్యే డాక్టర్ గాదరి కిషోర్ కుమార్ ఆదేశాలపై జరిగిన ఈ ఆందోళనలో నాయకులు సిట్ నోటీసులు రాజకీయ ప్రేరేపితమని, కాంగ్రెస్ ప్రభుత్వం ప్రతిపక్షాలపై కోపతాపాలు చూపుతోందని ఆరోపించారు. ఒక మాజీ ముఖ్యమంత్రికి ఇలాంటి విధంగా నోటీసులు ఇవ్వడం రాష్ట్ర ప్రజల ఆత్మాభిమానానికి దెబ్బగా పేర్కొన్నారు. నిరసనలో మండల పార్టీ అధ్యక్షుడు గుండగాని సోమేశ్ గౌడ్, మొరిశెట్టి ఉపేందర్, బొడ్డు రామలింగయ్య, తాడూరి రామకోటి, యాళ్లరాజు, కడారి నరేష్, కట్టెల మల్లేష్, గొలుసుల విజయకుమార్, మన్నె సింహాద్రి, పొట్టిపాక సైదులు, శేఖర్ రెడ్డి, చీరాబోయిన వెంకన్నతో పాటు అన్ని గ్రామాల సర్పంచులు, ఉపసర్పంచులు, గ్రామ శాఖలు, వార్డు సభ్యులు, కార్యకర్తలు, అభిమానులు

## శ్రీ సూర్యనారాయణ స్వామి క్షేత్రంలో ఆదివారం భక్తుల రద్దీ



**జాజిరెడ్డిగూడెం, ఫిబ్రవరి 01 (ప్రభాత వార్త)**

:ఓం నమో భగవతే సూర్యాయ నమః!!అఖండ జ్యోతి స్వరూప శ్రీ సూర్యనారాయణ స్వామి దర్శనానికి ఈరోజు ఆదివారం కావడంతో భక్తులు తెల్లవారుజాము నుంచే భారీగా తరలివచ్చారు. ఉదయం స్వామివారికి అభిషేకం, అలంకరణలు నిర్వహించగా, మధ్యాహ్నం 12 గంటలకు మహా సౌర హోమం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమంలో క్షేత్ర వ్యవస్థాపకులు కాకులారపు రజిత, జనార్దన్, గణపురం నరేష్, గణపురం రాజేష్, బాలమురళీకృష్ణ, ఇంద్రారెడ్డి పాల్గొన్నారు.

## ఊరూరా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిదిష్టిబొమ్మల దహనం

**తుంగతుర్తి. ఫిబ్రవరి 1.(ప్రభాత వార్త)**

రాష్ట్ర తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ కు సిట్ పేరుతో నోటీసులు ఇవ్వడాన్ని నిరసిస్తూ ఆదివారం మండల పరిధిలోని అన్ని గ్రామాలలో మాజీ ఎమ్మెల్యే గాదరి కిషోర్ కుమార్ ఆదేశాల మేరకు బిఆర్ఎస్ పార్టీ మండల కమిటీ ఆధ్వర్యంలో గ్రామ శాఖ అధ్యక్షులు నాయకులు కార్యకర్తలు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దిష్టిబొమ్మను దహనం చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం సీఎం రేవంత్ రెడ్డికి వ్యతిరేకంగా నినాదాలు చేస్తూ గ్రామాల్లో నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా పలువురు నాయకులు మాట్లాడుతూ ఎన్నికల సమయంలోనే కాంగ్రెస్ ప్రభుత్వానికి బీఆర్ఎస్ నాయకులపై కేసులు పెట్టడం గుర్తుకు వస్తుందా? అని ప్రశ్నించారు. రాజకీయంగా ఎదుర్కోలేకనే ఫోన్ టాపింగ్ కేసు పేరుతో సిట్ ద్వారా మాజీ సీఎం కేసీఆర్ కు కాంగ్రెస్ ప్రభుత్వం నోటీసులిచ్చిందని మండిపడ్డారు. . నిరసన కార్యక్రమాల్లో బిఆర్ఎస్ పార్టీ సర్పంచులు కుంచాల శ్రీనివాసరెడ్డి, చింతకుంట్ల మనోజ్, తప్పట్ల ఎల్లయ్య, మాతంగి వెంకటమ్మ కరుణాకర్, మేడుదుల రమేష్,జిల్లా నాయకులు గుండగాని రాములు గౌడ్,దొంగరి శ్రీను, మల్యాల రాములు,గౌడ్ చర్ల సత్యనారాయణ, మహిళా మండల కమిటీ అధ్యక్షురాలు తునికి లక్ష్మమ్మ, మల్లెపాక రాములు, గుడిపాటి వీరయ్య, గడ్డం సోమేష్, కడారి దాసు, మట్టిపల్లి వెంకట్, గునిగంటి యాదగిరి, గోపగాని రమేష్,శ్రీను, తడకమళ్ళ రవి,మండల, గ్రామస్థాయి నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# సూర్యాపేట వార్త

## పోలీసు అనుమతి లేకుండా ర్యాలీలు,సమావేశాలు,బహిరంగసభలు నిర్వహించవద్దు

**సూర్యాపేట, ఫిబ్రవరి 01, ప్రభాతవార్త**



:శాంతి భద్రతల పరిరక్షణ దృష్ట్యా సూర్యాపేట జిల్లా వ్యాప్తంగా ఫిబ్రవరి 28 వ తేది వరకు "30 పోలీస్ ఆక్ట్" అమల్లో ఉంటుందని జిల్లా ఎస్పీ శ్రీ ..నరసింహ ఐపిఎస్ గారు ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ.. జిల్లాలో పోలీసు అధికారుల అనుమతులు లేకుండా ఎలాంటి ర్యాలీలు, సమావేశాలు, ఊరేగింపులు, ధర్నాలు, బహిరంగ సభలు, ప్రజలు గుమిగూడి ఉండే విధంగా కార్యక్రమాలు నిర్వహించడానికి సన్నాహాలు చేయరాదని తెలిపారు. అనుమతులు లేకుండ పై కార్యక్రమాలు నిర్వహిస్తే నిర్వాహకులపై చట్టపరమైన చర్యలు తప్పవని తెలిపారు. ప్రజా జీవనానికి ఇబ్బంది కలిగించేందుకు దారి తీసే సమావేశాలు, జన సమూహం చేయడం పూర్తిగా నిషేధమని తెలిపారు. సోషల్ మీడియా నందు అనవసరమైన విషయాలను, అసత్యాలను వ్యాప్తి చేసిన వారిపై కేసులను నమోదు చేయబడతాయని తెలిపారు. చట్టపరంగా జారీ చేసిన ఆదేశాలను ఎవరైనా ఉల్లంఘించినట్లయితే 30 పోలీస్ ఆక్ట్ ప్రకారం చర్యలు తప్పవు అని తెలిపారు. బాణాసంచా, లు ఉపయోగించవద్దు అన్నారు.

## కన్నయ్య మృతి సిపిఐ పార్టీకి తీరని లోటు

**నూతనకల్.. ఫిబ్రవరి 01 ప్రభాతవార్త..**

.. మండల కేంద్రానికి చెందిన ఎనగందుల కన్నయ్య మృతి సిపిఐ పార్టీకి తీరని లోటు అని సిపిఐ పార్టీ మండల ప్రధాన కార్యదర్శి తొట్ల ప్రభాకర్ గౌడ్ అన్నారు ఆదివారం మండల కేంద్రంలోని ఆయన మృతి దేహం పై పార్టీ జెండా కప్పి పూలమాలవేసి నివాళులర్పించారు ఈ కార్యక్రమంలో యానాల వెంకటరెడ్డి మద్దెల రామ్మూర్తి ఎనగందుల నారాయణ కుటుంబ సభ్యులు తదితరులు ఉన్నారు

## కెసిఆర్ సిట్ విచారణ పట్ల బగ్గుమన్న బిఆర్ఎస్ శ్రేణులు.

**జిల్లా కేంద్రంలో బి ఆర్ఎస్ భారీ నిరసన ర్యాలీ**

**.సూర్యాపేట, ఫిబ్రవరి 01, ప్రభాతవార్త**

:కెసిఆర్ సిట్ విచారణ పట్ల బగ్గుమన్న బిఆర్ఎస్ శ్రేణులు,బిఆర్ఎస్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పిలుపుతో.. మాజీ మంత్రి, సూర్యాపేట ఎమ్మెల్యే గుంటకండ్ల జగదీష్ రెడ్డి ఆదేశాల మేరకు పేటలో భారీ నిరసన ర్యాలీ విజయవంతం.సుమారు 500 బైకులతో సూర్యాపేట వీదులో నిరసన ర్యాలీ.కోర్టు చౌరస్తా నుంచి ప్రారంభమైన ర్యాలీ పి ఎస్ ఆర్ సెంటర్, వాణిజ్య భవన్ సెంటర్, శంకర్ విలాస్ సెంటర్, ఎంజీ రోడ్డు, తెలంగాణ తల్లీ చౌరస్తా, కొత్త బస్టాండ్ మీదుగా కొనసాగిన ర్యాలీ.తెలంగాణ తల్లీ చౌరస్తాలో బైటాయించి భారీ నిరసన తెలిపి కెసిఆర్ పై సిట్ విచారణ ను ఖండిస్తూ కాంగ్రెస్, రేవంత్ తీరుపై మండిపడ్డ మాజీ ఎంపీ, బి ఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు బడుగుల లింగయ్య యాదవ్, ట్రేకర్ మాజీ చైర్మన్ సూర్యాపేట మున్సిపల్ ఎన్నికల ఇన్చార్జి రాంచందర్ నాయక్.

## ప్రభుత్వ ఆదేశాలకే తూట్లు మహిళా సంఘం

తుంగతుర్తి. ఫిబ్రవరి 1. ప్రభాత వార్తప్రభుత్వం మహిళా స్వయం సహాయక సంఘాల సభ్యుల కోసం ప్రత్యేకంగా పంపిణీ చేసిన చీరలను తుంగతుర్తి మండల పరిధిలోని పలు గ్రామాలకు సంబంధిత వివోఏలు ఇప్పటివరకు పంపిణీ చేయకపోవడం విచారకరమని బాపన్ బావి తండా సర్పంచ్ బిక్షోజి అన్నారు. ఆదివారం మండల కేంద్రంలో ఆయన విలేకరులతో మాట్లాడుతూ ప్రభుత్వ నిధులతో అందించిన చీరలు గోదాములకే పరిమితమవడంతో మహిళా సంఘాల సభ్యులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారనీ అన్నారు. తక్షణమే చీరల పంపిణీ చేపట్టాలని, చీరలను తమ దగ్గర ఉంచుకున్న వివోఏ ల పై చర్యలు తీసుకోవాలనీ అన్నారు. ఈ విషయంలో ఉన్నతాధికారులు స్పందించి బాధ్యత వహించాలని వారిపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.

## దేశవ్యాపిత సార్వత్రిక సమ్మెలో పాల్గొనండి



మద్దిరాల ఫిబ్రవరి01ప్రభాత వార్త :29

కార్మిక చట్టాలను నాలుగు లేబర్ కోడులుగా కుదించి కార్మికుల ప్రయోజనాలను, హక్కులను కాలరాస్తున్న మోడీ ప్రభుత్వ కార్మిక వ్యతిరేక విధానాలపై కార్మిక వర్గం ఐక్యంగా ఉద్యమించాలని ఐఎఫ్ టి యు జిల్లా ప్రధాన కార్యదర్శి గంటా నాగయ్య అన్నారు.సార్వత్రిక సమ్మెను జయప్రదం చేయాలంటూ మద్దిరాల మండల కేంద్రంలో తెలంగాణ ప్రగతిశీల భవన ఇతర నిర్మాణ కార్మిక సంఘం గ్రామ కమిటీ ఆధ్వర్యంలో పోస్టర్ ను ఆవిష్కరించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మోడీ బీ జే పీ కేంద్ర ప్రభుత్వం పార్లమెంట్ లో స్వేచ్ఛాయుత వాతావరణం కల్పించకుండా గందరగోళం మధ్యన ఎలాంటి చర్చలు లేకుండానే 201920 లో ఆమోదించారని, ఈ లేబర్ కోడ్ లు నేడు దేశ కార్మిక వర్గానికి గొడ్డలి పెట్టుగా మారి భవిష్యత్ ను చీకటి చేస్తుందని అసలు సోషల్ సెక్యూరిటీ సామాజిక భద్రత అనేదే లేకుండా చేస్తాయని కార్మికులను యజమానులు కట్టుబానిసలుగా చేసి మనిషి రక్తాన్ని జలగ ఎలా పీలుస్తుందో కార్మికుల శ్రమను యజమానులు యదేచ్ఛగా దోచుకుంటారని ఇది బీ జే పీ ఈ దేశ కార్మిక వర్గానికి చేస్తున్న తీరని ద్రోహం అని నాలుగు కార్మిక వ్యతిరేక లేబర్ కోడ్ లను వ్యతిరేకిస్తూ,బీ జే పీ కార్మిక వ్యతిరేక విధానాలను ప్రతిఘటించకుంటే కార్మికుల ఉనికికే పెద్ద ప్రమాదమని ఈ ప్రమాదాన్ని కార్మిక వర్గ ప్రతిఘటన ద్వారా ఎదుర్కోవాలని అందులో భాగంగానే ఫిబ్రవరి 12 దేశ వ్యాప్త సార్వత్రిక సమ్మె కు కార్మిక సంఘాలు పిలుపు నిచ్చాయని ఈ సమ్మెలో సంఘటిత అసంఘటిత రంగ ఉద్యోగ సంఘాలు పాల్గొని విజయవంతం చేయాలని పిలుపు నిచ్చారు.ఈ కార్యక్రమంలో ఐ ఎఫ్ టి యు జిల్లా నాయకులు మాదాసు యాదగిరి, మండల ఉపాధ్యక్షులు మాతంగి ఉప్పలయ్య, గ్రామ అధ్యక్ష కార్యదర్శులు రాంపాక ఉప్పలయ్య నాగేల్లి వెంకన్న, గాదుదల కలింగం,రాంపాక వెంకన్న,గుంజ భాస్కర్,ఉయ్యాల వీరయ్య,మాదాసు రమేష్,రవి,సుర అప్పు రాములు పాల్గొన్నారు.

## చౌటుప్పల్ వార్త



## బిఆర్ఎస్ ఆధ్వర్యంలో ధర్నా

మద్దిరాల ఫిబ్రవరి 01ప్రభాత వార్త:



మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ కు సిట్ నోటీసులు జారీ చేయడాన్ని నిరసిస్తూ మండల కేంద్రంలోని సూర్యాపేట దంతాలపల్లి రహదారిపై బిఆర్ఎస్ నాయకుల ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు ఈ సందర్భంగా బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు ఎస్కే రజాక్ మాట్లాడుతూ ప్రభుత్వం కక్ష సాధింపు చర్యలకు పాల్పడుతుందని ఎన్నికల హామీలను నెరవేర్చలేక ప్రజల దృష్టి మళ్లించేందుకు కాంగ్రెస్ ప్రభుత్వం ఇలాంటి కుట్రలు చేస్తుందని మండిపడ్డారు. అనంతరం సీఎం రేవంత్ రెడ్డి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ వైస్ ఎంపీపీ బెజ్జంకి శ్రీరామ్ రెడ్డి,విష్ణువర్ధన్ రెడ్డి, రేసు వెంకన్న,కోడి శ్రీను,మల్లు కళింగ రెడ్డి,లౌడియా వెంకన్న, పాల్వాయి కరుణాకర్,శ్రీశైలం, వడ్డానం మధుసూదన్, ఉమామహేశ్వర్, తదితరులు పాల్గొన్నారు

# మారేపల్లి లో వెంకటేశ్వర స్వామి బ్రహ్మోత్సవాలు



హాలియా, ప్రభాతవార్త, ఫిబ్రవరి 1:

అనుముల మండలం మారేపల్లి గ్రామంలోని శ్రీ పద్మావతి అలివేలుమంగ సమేత శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయంలో దేవాదాయ, ధర్మాదాయ శాఖ ఆధ్వర్యంలో బ్రహ్మోత్సవాలు నిర్వహించడానికి ఘనంగా ఏర్పాటు చేశారు. ఉత్సవాలలో భాగంగా ఆదివారం హోమం, బలిహరణం ,శతఘటభిషేకం ఆలయ అర్చకులు శేషాచార్యులు ఆధ్వర్యంలో వారి బృందం సంప్రదాయ బద్ధంగా ఘనంగా నిర్వహించారు. సోమవారం తెల్లవారుజామున స్వామి వారి తిరు కళ్యాణం, తలంబ్రాలు, గజవాహన సేవ, గరుడసేవ, అదేవిధంగా మంగళవారం తెల్లవారుజామున హనుమంత సేవ, హోమం, బలిహరణం, ఆరగింపు, రథోత్సవం, నిర్వహించడానికి ఏర్పాట్లు పూర్తి చేశారు. 5వ తేదీన నవకలాభిషేకం ,చక్రతీర్థం, ఏకాంతసేవ, పవళింపు సేవ నిర్వహించనున్నట్లు ఈవో నాగిరెడ్డి తెలిపారు. సాంస్కృతిక కార్యక్రమాలు కూడా ప్రతిరోజు సమయ అనుకూలంగా నిర్వహించనున్నారు. ఉత్సవాలను తిలకించడానికి భక్తుల అధిక సంఖ్యలో పాల్గొని స్వామివారి కృపకు పాత్రులు కావాలని కోరారు. అదేవిధంగా తిరు కళ్యాణంలో తిరుమల శ్రీనివాసచార్యులు, రంగా లక్ష్మి ృ, కందాల శ్రీనాథచార్యులు, హరిప్రియ, అదే విధంగా రథోత్సవం రోజు మాజీ సర్పంచ్ గుండెబోయిన వెంకన్న యాదవ్ కవిత దంపతులు అన్నప్రసాదాన్ని భక్తులకు వితరణగా అందజేయనున్నారు. వెంకటేశ్వర స్వామి బ్రహ్మోత్సవాల సందర్భంగా ఈ సంవత్సరం దేవాలయ అభివృద్ధికి మారేపల్లి వంశీ, గౌతమ్ దంపతులు 46 తులాల వెండి, కోట్ల వసంత, తిరుమల వెంకటాచార్యులు, కుర్ర సత్యనారాయణ, మంచి కంటి భాస్కర్, రాజయ్య, కోట్ల సూర్య ప్రకాష్, అన్న బీమోజు మధు తదితరులు వివిధ రూపాల్లో స్వామివారి కల్యాణానికి దేవస్థానం అభివృద్ధికి సహకరించినట్లు దేవాదాయ శాఖ వారు తెలిపారు.

## రాములమ్మ కుటుంబానికి కాంగ్రెస్ అండ

జాజిరెడ్డిగూడెం ఫిబ్రవరి 01 (ప్రభాత వార్త):



కాసర్లపహాడ్ గ్రామ వాస్తవ్యులైన శ్రీమతి కోరివి రాములమ్మ గారు అకాల మరణం చెందడంతో, వారి కుటుంబాన్ని కాంగ్రెస్ నాయకులు పరామర్శించి ..22,000 ఆర్థిక సహాయం అందించారు. రాములమ్మ కుటుంబానికి అండగా నిలిచిన ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ మంచాల లలిత రామ్మూర్తి, ఉపసర్పంచ్ బుష్పాక శ్రీనివాస్, మండల ఉపాధ్యక్షులు వేముల బిక్షం, గ్రామ శాఖ అధ్యక్షులు కురకుల యుగేందర్, యూత్ అధ్యక్షులు షేక్ అజారుద్దీన్, వార్డు సభ్యులు వేముల రమేశ్, కొంగర సంజీవ, దిర్శనపు రాజేష్, షేక్ అజిముద్దీన్, బోల్లం వీరమల్లు, లింగంపల్లి విజయ్, సిరికొండ రవి, నిమ్మల క్రాంతి తదితరులు పాల్గొని కుటుంబ సభ్యులను ధైర్యం చెప్పారు.

## చదరంగంతో సృజనాత్మకత పెంపొందుతుంది



చెస్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు గండూరి కృపాకర్

సూర్యాపేట టౌన్, ఫిబ్రవరి 01, ప్రభాతవార్త:

చదరంగంతో సృజనాత్మకత, మానసిక ధారుఢ్యం పెంపొందుతుందని జిల్లా చెస్ అసోసియేషన్ అధ్యక్ష కార్యదర్శులు గండూరి కృపాకర్, ఎల్. సతీష్ కుమార్ అన్నారు. జిల్లా కేంద్రంలోని టిటిడీ కళ్యాణ మండపం వద్ద ఆదివారం ఉమ్మడి నల్లగొండ జిల్లా అండర్ 10, 14, 18, చెస్ క్రీడా పోటీలను నిర్వహించారు. అనంతరం గెలుపొందిన బాల బాలికలకు, షీల్డ్ లను అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పాఠశాల స్థాయిలోనే విద్యార్థిని, విద్యార్థులకు క్రీడలకు కొంత సమయం కేటాయిస్తే క్రీడల్లో రాణించవచ్చని చెప్పారు. చెస్ క్రీడా పోటీలను త్వరలో రాష్ట్రస్థాయిలో నిర్వహిస్తామని చెస్ క్రీడాకారులు జాతీయ, అంతర్జాతీయ స్థాయి క్రీడా పోటీల్లో పాల్గొని సూర్యాపేటకు పేరు ప్రఖ్యాతలు తీసుకురావాలని ఆకాంక్షి ంచారు.కార్యక్రమంలో జిల్లా చెస్ అసోసియేషన్ ఉపాధ్యక్షులు సాయికుమార్, జిల్లా సంయుక్త కార్యదర్శి గడ్డం లింగారెడ్డి, కోశాధికారి వెంకట మురళి, నరసింహారావు, వరప్రసాద్, బాల,బాలికలు పాల్గొన్నారు.

## ఆశీర్వదించండి... అండగా వుంటాను

సూర్యాపేట టౌన్, ఫిబ్రవరి 01, ప్రభాతవార్త:



పట్టణంలోని 38వ వార్డులో కాంగ్రెస్ పార్టీ తరపున నామినేషన్ వేసిన వైఎల్ ఎన్ గౌడ్ ఆదివారం ప్రచారం ప్రారంభించారు. వార్డులో కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలతో కలిసి పెద్ద ఎత్తున ర్యాలీ తీశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తాను పోటీ చేయడానికి అవకాశం కల్పించిన ఏఐసిసి సభ్యులు రాంరెడ్డి సర్వోత్తమ్ రెడ్డి, మార్కెట్ కమిటీ చైర్మన్ కొప్పుల వేణారెడ్డి , కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు పోతు భాస్కర్ కి , డిసిసి అధ్యక్షులు గుడిపాటి నర్సయ్య కు ధన్యవాదాలు తెలియజేశారు. తాను 1995 లో సూర్యాపేటలో ఈ వార్డులో కౌన్సిలర్ గా పనిచేసి అనేక అభివృద్ధి కార్యక్రమాలు చేశానని, సిసి రోడ్ నిర్మాణం డ్రైనేజీ నిర్మాణం చేశానని, ఇంటింటికి నల్ల సౌకర్యం కల్పించానని చెప్పారు. కరోనా సమయంలో ప్రజలకు కూరగాయలు, నిత్యావసర సరుకులు పంపిణీ చేశానని చెప్పారు. ఈసారి గెలిపిస్తే తాను వార్డు ప్రజల అభివృద్ధి కోసం నిరంతరం పాటుపడతానని ఎవరికి ఏ కష్టం వచ్చినా తాను ఆదుకుంటానని , వార్డు అందుబాటులో ప్రజలకు ఉంటానని, వార్డులో పెన్షన్ రాని వాళ్ళకి పెన్షన్లు ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం కోసం కృషి చేస్తానని చెప్పారు. వృద్ధులకు పెన్షన్లు వార్డులో ఇచ్చే విధంగా అధికారులతో మాట్లాడి చర్యలు చేపడతామని అన్నారు. తనను వార్డు ప్రజలు ఆశీర్వదించి గెలిపించాలని ఆయన ఈ సందర్భంగా విజ్ఞప్తి చేశారు.

## పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం

మోతె... ఫిబ్రవరి 1 ప్రభాత వార్త.

.మోతె మండలం లోని సిరికొండ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 6వ తరగతి నుండి పదో తరగతి వరకు చదివిన 19811986 బ్యాచ్ పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం ఆదివారం ఘనంగా జరిగింది. ఉద్యోగాలు, వివిధ రంగాల్లో స్థిరపడ్డ పూర్వ విద్యార్థులంతా ఒక్కచోట చేరారు. వారి చిన్ననాటి జ్ఞాపకాలను గుర్తు చేసుకున్నారు. ఈ సందర్భంగా పాఠాలు నేర్పిన నాటి గురువులను సన్మానించారు. ఈ కార్యక్రమంలో గురువులు నర్సి రెడ్డి,సోమచారి,ధర్మారెడ్డి, పూర్వ విద్యార్థులు మాజీ జడ్పీటీసీ పుల్లారావు, నర్సి రెడ్డి , రవీందర్ రెడ్డి, పాల్గొన్నారు



# సార్వత్రిక సమ్మెను జయప్రదం చేయాలి

హుజూర్ నగర్ టౌన్, ఫిబ్రవరి 1, ప్రభాతవార్త.



ఫిబ్రవరి 12న దేశవ్యాప్తం గా అఖిలపక్ష ట్రేడ్ యూని యన్ల ఆధ్వర్యం లో నిర్వహించే సార్వత్రిక సమ్మెను జయప్రదం చేయాలని పలువురు కార్మిక సంఘాల నాయకులు కోరారు. దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెను జయప్రదం చేయాలని ఐ ఎన్ టీ యూ సీ, ఏఐటీయూసీ, సీఐ టీయూ, టీ ఎన్టీయూసీ, బీఆర్ఎస్ టు యు కార్మిక సంఘాల ఆధ్వర్యం లో హుజూ ర్ న గర్ పట్టణంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఐ ఎన్ టి యు సి నియోజకవర్గ అధ్యక్షు లు బెల్లంకొండ గురవ య్య అధ్యక్షతన సమన్వయ సమా వేశం నిర్వహించారు ఈ సంద ర్భంగా వారు మాట్లాడుతూ కేంద్రంలోని బీజేపీ ప్రభు త్వం కార్మిక వర్గం హక్కులను కాలరాస్తూ కార్మిక వ్యతిరేక విధానాలను అమలు చేస్తోందని తీవ్రంగా విమర్శించారు. లేబర్ కోడ్స్ పేరుతో కార్మికు లకు ఉన్న హక్కులను కాలరాస్తుందన్నా రు. కార్మికులంతా సంఘటితం గా సమ్మె ఉద్యమం లో పాల్గొ నాలని ఈ సందర్భం గా పిలు పునిచ్చారు. ఈ కార్యక్రమంలో బ్లాక్ ఐ ఎన్ టి యు సి అధ్యక్షు లు చిట్యాల అమర్నాథ్ రెడ్డి, వివిధ కార్మిక సంఘాల నాయకు లు జడ శ్రీనివాస్, శీతల రోషవ తి మేళ్ళచెరువు ముక్కంటి, వల్లపుదాసు రాజు, సావిత్రి. సలిగంటి జానయ్య, వీరబాబు, కందుల వెంకన్న కత్తుల రవీంద ర్, వెంకటేశ్వర్లు, రాంమూర్తి. మల్లయ్య, పద్మ, నాగేశ్వరరావు, పర్వతాలు, అంజయ్య. చలవా ది సైదులు. గుండే బోయిన వెంకన్న తదితరులు పాల్గొన్నా రు.

# ఘనంగా వేణుగోపాల స్వామి కళ్యాణం

గరిడేపల్లి, ఫిబ్రవరి 1, ప్రభాతవార్త :



గరిడేపల్లి మండలం పొనుగోడు గ్రామంలో చారిత్రాత్మక శ్రీ రుక్మిణి సత్యభామ సమేత శ్రీ వేణుగోపాల స్వామి కళ్యాణం ఆదివారం అంగరంగ వైభవంగా జరిగింది. ఉదయం సుప్రభాత సేవతో ప్రారంభించి తోరణ అలం కరణ శ్రీ ఆంజనేయ స్వామి వారికి అభిషేకం, నవగ్రహ హోమం, సుదర్శన హోమం, అత్యంత భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. స్వామి వారికి ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం వేద పండితులు, ఆలయ అర్చకులు అలహరి నరసింహాచార్యులు రవి ఆధ్వర్యంలో శ్రీ రుక్మిణి సత్యభామ సమేత శ్రీ వేణుగోపాల స్వామి కళ్యాణం వేదమంత్రాల నడుమ కన్నుల పండుగలా నిర్వహించారు. అధిక సంఖ్యలో పాల్గొన్న భక్తులు స్వామి వారి కళ్యాణాన్ని కనులారా తిలకించారు. దేవాదాయ ధర్మాదాయ శాఖ మేనేజర్ కొంకపాక మృత్యుంజయ శాస్త్రి ఆధ్వర్యంలో వేడుకలు నిర్వ హించారు. స్వామి వారి కళ్యాణం అనంతరం అన్నప్రసాద పంపిణీ నిర్వ హించారు. కళ్యాణ ఉత్స వ కార్యక్రమంలో పొనుగోడు గ్రామ సర్పంచ్ కటకం వేణు, ఉప సర్పంచ్ జోగు అరవింద రెడ్డి, కటకం రమేష్, అలుగుబెల్లి రవీందర్ రెడ్డి, ఎల్లావుల పిచ్చయ్య, కంది బండ చిన్న రామయ్య, రామదాసు, శ్రీ వాణి స్కూల్ ప్రిన్సిపల్ కొణతం సీతారాం రెడ్డి , కందిబండ నాగేశ్వరరావు,అలుగుబెల్లి దేవి రెడ్డి, బాల్సు సుధాకర్, జోగు లింగారెడ్డి, చందా మోహన్ రెడ్డి, నక్కమట్టయ్య, అనంతు వెంకన్న గౌడ్, చంద రామకోటమ్మ, ఏడిపాల శ్రీదేవి, అలుగుబెల్లి మాధవి, మట్టా నర్సదా రెడ్డి, సునీత, వాణి, స్వర్ణ, నాగమణి, యశోద తదితరులు పాల్గొన్నారు.

# పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం

**మోటకొండూర్, ఫిబ్రవరి 01, ప్రభాత వార్త:** మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 19891990 సంవత్సరం పదవ తరగతి చదివిన పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఇక్కడ విద్యనభ్యసించిన పూర్వ విద్యార్థులు వివిధ స్థాయిలో ఉన్నవారు అందరూ హాజరయ్యారు. పూర్వ విద్యార్థులు నాటి మధుర జ్ఞాపకాలను గుర్తు చేసుకుంటూ ఆనందంగా గడిపారు. ఈ కార్యక్రమంలో పూర్వ విద్యార్థులు రావుల శ్రీనివాస్ రెడ్డి, మోదుగుంట సర్పంచ్ సూలిపురం ఎల్లారెడ్డి, సింగి రెడ్డి నిర్మల, యాస అలివేళ, పరమేశ్వరి, రాజలక్ష్మి, నవనీత ,అనుసూయా రజని, ఉపాధ్యాయులు కొంతం అంజిరెడ్డి, రాజ మల్లయ్య, శ్రీనివాస్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

# కేంద్ర బడ్జెట్‌లో బీసీలకు తీరని అన్యాయం

బీసీ హక్కుల సాధన సమితి ధనుంజయ నాయుడు



**నేరేడుచర్ల ఫిబ్రవరి I ప్రభాతవార్త** కేంద్ర బడ్జెట్ లో బీసీలకు తీరని అన్యాయం చేసిన కేంద్ర ప్రభుత్వ వైఖరి ని తెలంగాణ ప్రజలంతా తీవ్రంగా వ్యతిరేకించాలని బీసీ హక్కుల సాధన సమితి తెలంగాణ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ధూళిపాళ ధనుంజయ నాయుడు కోరారు , ఆదివారం ఆయన నేరేడుచర్ల లో పత్రికా ప్రకటన విడుదల చేశారు కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ ఇప్పటికీ 9 సార్లు బడ్జెట్ ప్రవేశపెట్టిందని ఆమె బడ్జెట్ ప్రవేశపెట్టిన ప్రతిసారి తెలంగాణకు అన్యాయం చేస్తూనే ఉందని తెలంగాణకు జరిగిన అన్యాయం పట్ల బీజేపీ నేతలు మౌనం విడాలని తెలంగాణకు ద్రోహం చేసిన బిజెపికి త్వరలో జరగనున్న మున్సిపల్ ఎన్నికల్లో ఆ పార్టీకి తెలంగాణ ప్రజలు తగు గుణపాఠం నేర్పాలని ఆయన అన్నారు ఈరోజు కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన 2026 27 వార్షిక బడ్జెట్లో తెలంగాణ ప్రజల ఆశలపై నీళ్లు చల్లిందని ఇది పూర్తిగా నిరాశ జనకమైన బడ్జెట్ అని రాష్ట్రం నుండి కేంద్రానికి వేల కోట్ల రూపాయలు పన్నుల రూపంలో వెళుతున్నప్పటికీ తిరిగి నిధులు కేటాయించడంలో కేంద్రం మరోసారి తెలంగాణ పట్ల వివక్షత చూపిందని విభజన హామీలైన కాజీపేట కోచ్ ఫ్యాక్టరీ బయ్యారం ఉక్కు పరిశ్రమ ఊసే ఎత్తకపోవడం కేంద్ర ప్రభుత్వం చిత్తశుద్ధి లేమికి నిదర్శనమని ఆయన అన్నారు , వ్యవసాయ ఆధారిత దేశంలో రైతుల సంక్షేమాన్ని కేంద్రం విస్మరించినని అయితే వ్యవసాయం తర్వాత ప్రజలకు ఉపాధి కల్పించిన కల్పించడంలో ప్రధాన రంగమైన చేనేత రంగంలో వారు కోరుతున్నట్లుగా చేనేత ఉత్పత్తులపై జీఎస్టి ని ఎత్తివేయలేదని అలాగే పెట్రోల్ డీజిల్ జీఎస్టీ పరిధిలోకి తెస్తామని ఆయా రాష్ట్రాల్లో శాసనసభ ఎన్నికల సందర్భంగా ప్రకటిస్తారని ఎన్నికలు అయిపోగానే ఆ ఊసే ఎత్తకపోవడం అని ఆయన అన్నారు. కేంద్ర ప్రభుత్వం దేశంలోని అన్ని రాష్ట్రాలను సమ దృష్టితో చూడాలి తప్ప తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలో ఉన్నది కాబట్టి ఆ రాష్ట్రం పట్ల సవతి తల్లి ప్రేమ చూపించడం తగదని అన్నారు

# సీఎం రేవంత్ రెడ్డి ప్రోద్బలంతోనే కెసిఆర్‌కు సిట్ నోటీసులు

హుజూర్ నగర్ టౌన్, ఫిబ్రవరి 1, ప్రభాతవార్త :



తెలంగాణ రాష్ట్ర సాధకుడు, ఉద్యమ నేత మాజీ సీఎం కెసిఆర్ తో పాటు కుటుంబ సభ్యులపై కాంగ్రెస్ సీఎం రేవంత్ రెడ్డి ప్రోత్సలంతోనే అక్రమంగా కక్షపూరితంగా పెడుతున్న రాజకీయ కేసుల్లో భాగంగానే ఈరోజు కేసీఆర్ సిట్ నోటీసులను జారీ చేయడం జరిగిందని బిఆర్ఎస్ పార్టీ నాయకులు మాజీ జెడ్పిటిసి కొప్పుల సైదిరెడ్డి అన్నారు. ఆదివారం స్థానిక విలేకరుల సమావేశంలో ఆయన మాట్లా డుతూ కేసీఆర్ పై సిట్ విచా రణ చేపట్టడం రాజ్యాంగ విరుద్ధ అప్రజాస్వామిక చర్య అని కద్యజమెత్తారు కాంగ్రెస్ ప్రభుత్వం సుప్రీంకోర్టు మార్గదర్శకాలను, రాజ్యాంగ వ్యవస్థలను పరిగణలోకి తీసుకోకుండా పక్షపాత ధోరణి తో వ్యవహరిస్తుందని విమ ర్శించారు. ఇచ్చిన హామీలను అమలు చేయలేక చేతగాని దద్దమ్మ కాంగ్రెస్ ప్రభుత్వం ముందు ఎన్నికల్లో ఇచ్చిన వాగ్దానాలను అమలు చేయా లని కోరారు. బొగ్గు గనుల కుంభకోణం నుంచి ప్రజల దృష్టి ని మళ్లించేందుకు డైవర్షన్ పాలిటిక్స్ లో భాగంగా తల తోక లేని ఫోన్ ట్యాపింగ్ కేసును తెర పైకి తెచ్చారన్నారు. కాంగ్రెస్ పాలనలో ప్రజల వాక్ స్వాతం త్ర్యాన్ని హరించే విధంగా నిరసన తెలిపే స్వేచ్ఛను కూడా లేకుండా చేస్తుందన్నారు. ప్రభుత్వం పోలీసులను అడ్డం పెట్టుకొని అక్రమ కేసులు ముందస్తు అరెస్టులతో ప్రజలను నిలవరించాలనుకోవడం ప్రభుత్వ అవివేకానికి నిదర్శనం అన్నారు. హుజూర్ నగర్ లో నిరసన కార్యక్రమానికి బయలు దేరిన బిఆర్ఎస్ పార్టీ శ్రేణులను ముందస్తు అరెస్టు చేయడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామని అన్నారు. ఈ సమావేశంలో మండల ప్రధాన కార్యదర్శి సయ్యద్ అబ్దుల్ నబి సర్పంచులు అద్దంకి సైదేశ్వర రావు గవిని లింగస్వామి మాజీ సర్పంచులు అన్నెం శిరీష కొండారెడ్డి షేక్ అలీ ఉప సర్పంచ్ వెంగళరావు మాజీ పిఎసిఎస్ చైర్మన్ కామిశెట్టి వెంకటేశ్వర్లు బిఆర్ఎస్ నాయకులు సారెడ్డి భాస్కర్ రెడ్డి ఎండి ముజీబ్ నంది రెడ్డి సైదిరెడ్డి షేక్ హుస్సేన్ మియా వీరమల్ల సుందరయ్య దుర్గి నరసింహారావు మేడి రాము కడియాల రమేష్ ఇస్మా యిల్, సుందర్ రాంబాబు సతీష్ సైదా రాము, కిత కృష్ణ మోహన్ నకిరేకంటి కోటయ్య తదితరు లు పాల్గొన్నారు

# గరిడేపల్లి లో బి ఆర్ ఎస్ రాస్తారోకో

గరిడేపల్లి, ఫిబ్రవరి1, ప్రభాతవార్త :



కేంద్రమైన గరిడేపల్లి లో బి ఆర్ ఎస్ ఆధ్వర్యంలో రాష్ట్ర పార్టీ పిలుపుమేరకు ఆదివారం రాస్తారోకో నిర్వహించి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దిష్టి బొమ్మను దగ్ధం చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం తెలంగాణ తొలి ముఖ్య మంత్రి బి ఆర్ ఎస్ పార్టీ అధినేత కెసిఆర్ కు కాంగ్రెస్ ప్రభుత్వం కుట్ర పూరితంగా ఇచ్చిన సిట్ నోటీసులకు నిరసనగా ఈ కార్యక్రమాన్ని నిర్వహించి నట్లు బి ఆర్ ఎస్ నాయకులు తెలిపారు. ఈ సందర్భంగా బి.ఆర్.ఎస్ పార్టీ హుజూర్నగర్ నియోజకవర్గ సమన్వయకర్త ఒంటెద్దు నరసింహారెడ్డి మాట్లాడుతూ రేవంత్ ప్రభుత్వం దుర్మార్గపు పాలన అందిస్తూ రాజ్యాంగ విలువలను ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేస్తూ సిట్ విచారణ నోటీసుల పేరుతో నియంతృత్వ చర్యలకు పాల్పడుతుందని ఆరోపించారు. కాంగ్రెస్ ప్రభుత్వం అవలంబిస్తున్న అరాచక పాలనకు నియంతృత్వ పోకడలకు వ్యతిరేకంగా బి.ఆర్.ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కల్వకుంట్ల తారక రామారావు పిలుపు మేరకు మాజీ మంత్రి జగదీశ్వర్ రెడ్డి ఆదేశాలతో ఈ కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగిందని తెలిపారు. కార్యక్రమంలో హుజూర్నగర్, నేరేడుచర్ల మున్సిపాలిటీ ఎన్నికల ఇన్చార్జులు కంచర్ల కృష్ణారెడ్డి, రేగట్టే మల్లికార్జున్ రెడ్డి, గరిడేపల్లి మండల పార్టీ అధ్యక్షులు గుబులోతు కృష్ణ నాయక్, హుజూర్నగర్ మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ కడియం వెంకట్ రెడ్డి, వీరం రెడ్డి షంబిరెడ్డి, గుత్తికొండ ప్రమీల వెంకటరమణారెడ్డి, కీత జ్యోతి రామారావు, మా శక్తి శ్రీహరి, బొలిశెట్టి సుధీర్ కుమార్, రామ్ సైదులు, సర్పంచులు బొల్లెపల్లి రామనాథం, బచ్చలకూరి శ్రీనివాస్, నకిరేకంటి నాగరాజు, బెక్కం విజయ్, కడియం చిన్న వెంకటరెడ్డి, కుసుమ శ్రీనివాస్ రెడ్డి, కుక్కునూరు అంజయ్య, మండవ నాగేశ్వరరావు, పెండెం వీరయ్య గౌడ్, షేక్ దస్తగిరి, పిడమర్తి అంజి, కర్నాటి నాగిరెడ్డి, గాలి రామకృష్ణ, మీసాల వెంకన్న, హేమ్లు నాయక్, పెండెం వెంకట్ రాములు, బానోతు వెంకటేశ్వర్లు, ప్రధాని సైదులు, అంజయ్య, రాంబాబు, అచ్చయ్య, రాంబాబు, సతీష్ రెడ్డి, అంజిరెడ్డి, నరేందర్ తదితరులు పాల్గొన్నారు.

# పాలకవీడు మండల కేంద్రంలో బిఆర్ యస్ పార్టీ ధర్నా

పాలకవీడు ఫిబ్రవరి, 1 , ప్రభాతవార్త

పాలకవీడు మండల కేంద్రంలో మండల బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు కిష్టపాటి అంజిరెడ్డి ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున నిరసనలు చేపట్టారు. ఈ కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వానికి పరిపాలన చేతకాక, ప్రజల దృష్టిని మళ్లించే పని పెట్టుకుందని విమర్శించారు. ఇందులో భాగంగానే తమ నాయకుడు కేసీఆర్, కేటీఆర్, హరీష్ రావులను టార్గెట్ చేశారని మండిపడ్డారు. కనీసం రైతులకు యూరియా సరఫరా చేయలేదని, పెట్టుబడి సహాయం కింద రైతుబంధు ను ఈ ప్రభుత్వం ఇవ్వలేకపోయిందని విమర్శించారు. ఈ కార్యక్రమంలో ఆ పార్టీ మండల నాయకులు తాటికొండ వెంకటరెడ్డి, పసుపులేటి సైదులు, సర్పంచులు మంద నాగయ్య, మాజీ సర్పంచులు లక్ష్మీనారాయణ, సైదిరెడ్డి, అన్ని గ్రామ పార్టీల అధ్యక్షులు , మహిళలు తదితరులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.



# సిట్ విచారణకు పిలవడం ప్రజాస్వామికమైన చర్య

### బిఆర్ఎస్ మండల అధ్యక్షుడు మల్లేశం



**రామన్నపేట, ఫిబ్రవరి 1 ప్రభాతవా**

తెలంగాణ రాష్ట్ర సాధకుడు, తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ ను సిట్ విచారణకు ప్రభుత్వం పిలవడం ప్రజాస్వామ్యానికి విరుద్ధమని బి.ఆర్.ఎస్ మండల అధ్యక్షుడు పోచబోయిన మల్లేశం అన్నారు. సిట్ కె.సి.ఆర్ ను విచారణకు పిలవడానికి నిరసిస్తూ ఆదివారం ఆ పార్టీ ఆధ్వర్యంలో స్థానిక సుభాష్ సెంటర్లో ప్రభుత్వ దిష్టిబొమ్మను దగ్ధం చేసి నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా మల్లేశం మాట్లాడుతూ విచారణకు పిలవడం రాజకీయ కక్షతో విచారణ పేరుతో వేధించడం తగదని కె.సి.ఆర్ ప్రతిష్టను దెబ్బతీయాలని ఉద్దేశంతో సీట్ విచారణ చేస్తున్నారని ఆరోపించారు. ఈ కార్యక్రమంలో మాజీ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ బందెల రాములు వివిధ గ్రామాల సర్పంచులు కూనూరు సాయికుమార్ ,పులిపలుపుల వీరస్వామి, మాజీ ఎంపీటీసీలు వేమవరం సుధీర్ బాబు, పున్న వెంకటేశం, ఎం.డి ఆమీర్, జిల్లా నాయకులు కన్నెబోయిన బలరాం, బద్దుల రమేష్, ఎస్.కె చాంద్ ,పట్టణ కార్యదర్శి జాడ సంతోష్, యువజన విభాగం మండల అధ్యక్షుడు బత్తుల వెంకన్న, జనం పెల్లి ఉపసర్పంచ్ చొప్పరి నరసింహ, నాయకులు మిరియాల మల్లేశం, గంగుల రాఘవరెడ్డి, నక్క నరేందర్ ,నల్ల సైదులు, నక్క రాములు ,బొడ్డుపల్లి రాజు, మధ్య పూరి ఐలయ్య, మేకల రాములు, ఆవుల శ్రీధర్, జాల అమరేందర్ రెడ్డి ,నక్క రాంనర్సయ్య, మాంద్ర ఉపేందర్ ,నోముల గణేష్, కల్లూరి నరేష్, గట్టు శేఖర్, వంగాల సాయికుమార్ ,కొసని అంజయ్య, ఏసబోయిన బిక్షం, ఎర్రబోయిన గోపాల్ ,కోనేటి యాదయ్య, ఎర్రబోయిన సత్తయ్య తదితరులు పాల్గొన్నారు.

## నరసింహ స్వామి బ్రహ్మోత్సవాల్లో కాంగ్రెస్ నాయకుల భక్తి సేవా

**జాజిరెడ్డిగూడెం ఫిబ్రవరి 01 (ప్రభాత వార్త):**



అర్వపల్లి శ్రీ యోగానంద లక్ష్మీ నరసింహ స్వామి వారి బ్రహ్మోత్సవాల సందర్భంగా రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు సామ అభిషేక్ రెడ్డి భక్తి శ్రద్ధలతో స్వామివారిని దర్శించుకుని, ఆలయ అభివృద్ధికి తమ వంతు సహాయంగా రూ.1 లక్ష విరాళాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో డీసీసీ ఉపాధ్యక్షులు దరూరి యోగానంద చార్యులు, మారోజు బ్రహ్మచారి, దేవస్థాన చైర్మన్ అనిరెడ్డి రాజేందర్ రెడ్డి, మండల కాంగ్రెస్ అధ్యక్షుడు మోరపాక సత్యం, గ్రామ సర్పంచ్ చిల్లంచర్ల విద్యాసాగర్, మాజీ జడ్పిటిసీ కొర్రపిడత అవిలయ్య, భైరబోయిన మహారాజు, దేవస్థాన పాలక మండలి సభ్యులు, గ్రామ నాయకులు పాల్గొని కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. దైవభక్తితో పాటు సేవాభావం, ఆలయాభివృద్ధికి తీసుకునే ముందడుగు కాంగ్రెస్ నాయకత్వం ప్రజల్లో మంచి సందేశాన్ని నింపుతోంది.

## కాంగ్రెస్‌లో కుదేలైన కమాండ్

### ఎమ్మెల్యే వర్సెస్ భువనగిరి ఎంపీ
### అభ్యర్థులకు అందని బీఫారాలు
### లోపించిన సమన్వయం

**మోత్కూర్‌లో చేజారనున్న గెలిచే అవకాశాలు**

**అందివచ్చే అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవడంలో నిమగ్నమైన బిఆర్ఎస్**

**మోత్కూర్, ఫిబ్రవరి 2 (ప్రభాతవార్త)**

:మోత్కూర్ మున్సిపాలిటీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అంతర్గత రాజకీయాలు తారాస్థాయికి చేరాయి. ఎమ్మెల్యే,ఎంపీ మధ్య సమన్వయం పూర్తిగా కుప్పకూలడంతో నేటికీ కాంగ్రెస్ అభ్యర్థులకు బీ–ఫారాలు అందకపోవడం తీవ్ర కలకలం రేపుతోంది. నామినేషన్ విరమణకు రేవు చివరి రోజు అయినా కాంగ్రెస్ శ్రేణుల్లో అయోమయం, టెన్షన్ పీక్‌కు చేరాయి. తుంగతుర్తి ఎమ్మెల్యే మందుల సామెల్ ,భువనగిరి పార్లమెంట్ సభ్యులు చామల కిరణ్ కుమార్ రెడ్డి మధ్య విభేదాలు మోత్కూర్ కాంగ్రెస్‌ను గజిబిజి చేశాయి. 12 వార్డుల్లో అభ్యర్థుల ఎంపిక విషయంలో ఎవరి మాట ఎవరు వినని పరిస్థితి నెలకొనడంతో పార్టీ వ్యవస్థ మొత్తం చేతులెత్తేసినట్టైంది. ప్రత్యేకంగా 9వ వార్డు టికెట్ అంశం కాంగ్రెస్‌లో అంతర్గత విభేదాలు మరోసారి బయటపడుతున్నాయి .మాజీ మున్సిపల్ చైర్‌పర్సన్ గుర్రం కవిత భర్త జి. లక్ష్మీ నరసింహారెడ్డిని గెలిపించి వైస్‌చైర్మన్ చేయాలన్న ఎమ్మెల్యే ప్రయత్నాలకు, ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి తన అనుచరుడు బీసు శ్రీకాంత్ కు టికెట్ ఇవ్వాలని తీవ్రంగా పట్టుబట్టడంతో ఇరువురి మధ్య విభేదాలు బహిర్గతం అవుతున్నాయి. నాయకుల మధ్య గొడవలు ఇంత తీవ్రంగా మారడంతో పాటుదళిత ఎమ్మెల్యేను బెదిరిస్తావంటూ ఎంపీపై నోరు పారేసే స్థాయికి రాజకీయ వాతావరణం దిగజారిందని కార్యకర్తలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. పార్టీ క్రమశిక్షణ, ఐక్యత అన్న మాటలే గాలికి వదిలేసినట్టుగా పరిస్థితి తయారైంది. ఇదే సమయంలో జిల్లా కాంగ్రెస్ ఉపాధ్యక్షుడు పైళ్ల సోమిరెడ్డి తన అనుచరులకు టికెట్లు ఇప్పించుకునే ప్రయత్నం చేస్తుండగా, ఎమ్మెల్యే వాటిని అడ్డుకునేందుకు ప్రయత్నిస్తున్నారనే ఆరోపణలు పార్టీలో చిచ్చురేపుతున్నాయి. ఫలితంగా కాంగ్రెస్ శిబిరంలో రెబల్ అభ్యర్థుల సంఖ్య పెరిగి పరిస్థితి అదుపుతప్పింది. ఈ అంతర్గత యుద్ధాన్ని అవకాశంగా మార్చుకున్న బీఆర్ఎస్ పార్టీ మాత్రం పక్కా వ్యూహంతో ముందుకెళ్తోంది. తుంగతుర్తి మాజీ ఎమ్మెల్యే గాదరి కిషోర్ కుమార్ నాయకత్వంలో అభ్యర్థుల ఎంపిక పూర్తిచేసి, ప్రచారంలో స్పీడ్ పెంచింది. ఇప్పటికే 9వ వార్డులో అభ్యర్థిని ప్రకటించి ప్రచారానికి తెరలేపడంతో కాంగ్రెస్ నిద్రలేమిలో పడింది. నేటికీ 12 వార్డుల్లో కాంగ్రెస్ అభ్యర్థుల ప్రకటన లేకపోవడం మోత్కూర్ మున్సిపాలిటీలో పార్టీ పరిస్థితి ఎంత దయనీయంగా మారిందో స్పష్టం చేస్తోంది. నామినేషన్ ఉపసంహరణకు రేపు చివరి రోజు కావడంతో బీ–ఫారాలు ఎవరికి? ఎవరు బలికావాలి? అన్న ప్రశ్న కాంగ్రెస్ శ్రేణుల్లో ఉత్కంఠను రేపుతోంది.

## ప్రభుత్వ వైఖరికి వ్యతిరేకంగా బీఆర్ఎస్ ఆందోళన

**గుండాల, ఫిబ్రవరి 01 ప్రభాతవార్తతెలంగాణ**




రాష్ట్ర సాధకుడు, రాష్ట్ర తొలి ముఖ్యమంత్రి కేసీఆర్‌ను వ్యక్తిగతంగా అవమానించడమే లక్ష్యంగా రాష్ట్ర ప్రభుత్వం అధికారాన్ని దుర్వినియోగం చేస్తోందని బీఆర్ఎస్ పార్టీ నాయకులు ఆరోపించారు. చట్టాలను లెక్కచేయకుండా న్యాయవ్యవస్థను కించపరుస్తూ సిట్ నోటీసుల పేరుతో రాజకీయ కక్ష సాధింపునకు పాల్పడుతున్నారని విమర్శించారు. బీఆర్ఎస్ పార్టీ రాష్ట్ర కమిటీ పిలుపుమేరకు గుండాల మండలంలో శాంతియుత నిరసన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ ప్రభుత్వం, సీఎం రేవంత్ రెడ్డి వైఖరికి వ్యతిరేకంగా నినాదాలు చేస్తూ తమ నిరసనను వ్యక్తం చేశారు. నాయకులు మాట్లాడుతూ ఎన్నికల సమయంలోనే కాంగ్రెస్ ప్రభుత్వం బీఆర్ఎస్ నాయకులపై కేసులు నమోదు చేసిన విషయం ప్రజలకు గుర్తుందా అని ప్రశ్నించారు. రాజకీయంగా ఎదుర్కోలేక ఫోన్ టాపింగ్ కేసు పేరుతో సిట్ ద్వారా మాజీ సీఎం కేసీఆర్‌కు నోటీసులు జారీ చేయడం దుర్మార్గమైన చర్యగా పేర్కొన్నారు. ఈ సందర్భంగా మాజీ జడ్పీ వైస్ చైర్మన్ గడ్డమీద పండరి, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ మందడి రామకృష్ణారెడ్డి లు మాట్లాడుతూ, ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను అమలు చేయడంలో కాంగ్రెస్ ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని విమర్శించారు. ప్రజా సమస్యలను పక్కనపెట్టి ప్రతిపక్షాలను అణిచివేయడమే లక్ష్యంగా పనిచేస్తోందని ఆరోపించారు. ప్రభుత్వ వైఖరి మారే వరకు ప్రజల పక్షాన పోరాటం ఆగదని స్పష్టం చేశారు. ఈ నిరసన కార్యక్రమంలో బీఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు ఎండి.ఖలీల్, మాజీ జెడ్పీటీసీ గడ్డమీది పాండరి, గ్రామ శాఖ అధ్యక్షులు గిరికత్తుల శ్రీనివాస్ గౌడ్, మద్దుల బాల్‌రెడ్డి, జక్కుల బిక్షమయ్య,రాజు, సర్పంచులు ఆలకుంట్ల సుధాకర్, కురుమిళ్ళ కవిత, శ్రీను, కునగళ్ళ లిల్లీ గణేష్, పంగ జయసుధ సతీష్ రెడ్డి, శేమిశెట్టి మహేష్‌తో పాటు నాయకులు సంఘీ బాల కొమురయ్య ,బండార శ్రీనివాస్ ,నేవురి పుల్లారెడ్డి , మాదర బోయిన శ్రీనివాస్ ,కోమ్మగల్ల దయాకర్ , మాదర బోయిన రామ్మల్లు ,కోడూరు రమేష్ ,వెలిమినేటి నాగరాజు, అట్లా నర్సిరెడ్డి ,మండల, గ్రామ స్థాయి నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## పల్లెర్లవాసి సోలాపూర్ లో కార్పొరేటర్ గా ఎన్నికైన చేనేత సంఘం సన్మానం

**ఆత్మకూరు ఎం ఫిబ్రవరి 1 ప్రభాత వార్త.**



ఆత్మకూరు ఎం మండలంలో పల్లెర్ల వాసి సోలాపూర్ లో కార్పొరేటర్ గా ఎన్నికైన గుర్రం సత్యనారాయణ కు పద్మశాలి చేనేత సహకార సంగం ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ పద్మశాలి సంఘం కోసం కష్టపడుతూ వారి సంక్షేమైనా దేంగా పనిచేస్తానని ఆయన హామీ ఇచ్చారు పద్మశాలీలు ఆర్థికంగా రాజకీయంగా ఎదగడానికి నా వంతు కృషి చేస్తానని ఆయన హామీ ఇచ్చారు అనంతరం సర్దాయ సర్వాయి పాపన్న, బిజెపి జండాలను పూలమాలవేసి జెండా అని ఆవిష్కరించారు అనంతరం అతనికి సర్పంచ్ తండా మంజుల నరసింహ గౌడ్ పూలమాలతో సత్కరించి ఘనంగా సన్మానించారు ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ నాయిని నరసింహారెడ్డి వార్డు సభ్యులు ఏలూరు సుదర్శన్ భార్గవి సత్యనారాయణ మణికాంత్ గౌడ్ అంబాజీ కృష్ణ చేనేత నాయకులు విశ్వనాథ చారి వెంకటేష్ నారాయణ వాసుదేవ్ గుర్రం మల్లేష్ గోరుపెల్లి మల్లారెడ్డి వెంకన్న తదితరులు పాల్గొన్నారు

## అంతరరాష్ట్ర గంజాయి సరఫరా ముఠా అరెస్ట్

**మిర్యాలగూడ, ఫిబ్రవరి 1 ప్రభాతవార్త**



గంజాయి అక్రమ రవాణా చేస్తున్న అయిదుగురు అంతర్రాష్ట్ర ముఠా సభ్యులను ఆదివారం వాడపల్లి పోలీసులు అరెస్ట్ చేశారు. మిర్యాలగూడ డీ ఎస్పీ రాజశేఖర్ రాజు తెలిపిన వివరాల ప్రకారం... బీహార్ కి చెందిఇంద్రజిత్ కుమార్ యాదవ్, ప్రిన్స్ యాదవ్, కన్నయ్య కుమార్, పాశ్వాన్, కమలేష్ యాదవ్, పంజాబ్ కి చెందిన మన్ మీత్ సింగ్ లు వై టీ పీ ఎస్ లో పని చేస్తున్నారు. వీరంతా వై టీ పీ ఎస్ సమీపంలో ఉన్నట్లు సమాచారం మేరకు మిర్యాలగూడ రూరల్ సీఐ పి ఎన్ డి ప్రసాద్, ఎస్సై శ్రీకాంత్ రెడ్డిలు ఆకస్మిక తనిఖీలు చేశారు. ఈ దాడుల్లోవారి వద్ద నుంచి1.5 కిలోల ఎండు గంజాయిని స్వాధీనం చేసుకున్నారు. వీరి వద్ద నుంచి 5 మొబైల్ ఫోన్లను స్వాధీనం చేసుకున్నారు. నిందితులు బీహార్ నుండి గంజాయి ప్యాకెట్లుగా తెచ్చి వైటీపీఎస్ ఉద్యోగులకు అధిక ధరకు విక్రయించడంతో పాటు సేవిస్తున్నారు. విశ్వసనీయ సమాచారం మేరకు తనిఖీలు చేస్తున్న వాడపల్లి పోలీసులకు పట్టుబడగా వారిని రిమాండ్ కి తరలించినట్లు పేర్కొన్నారు. నిందితులను పట్టు కోవడంలో ప్రతిభ చాటిన కానిస్టేబుళ్లు ఎం. వెంకటేష్, జి. గోపాలకృష్ణ, ఎం. కోటయ్య, కె. మధు, ఎన్. సైదులు, జె. పూజ, సంతోష్ రెడ్డి, పి. చంద్ర శేఖర్, వై. యాదగిరి లను డీ ఎస్పీ అభినందనలు తెలిపారు.

## కనుల పండువగా అర్వపల్లి శ్రీ లక్ష్మీనరసింహస్వామి కళ్యాణం

**జాజిరెడ్డిగూడెం, ఫిబ్రవరి 01 (ప్రభాత వార్త):**



అర్వపల్లి శ్రీ లక్ష్మీ నరసింహస్వామి వార్షిక కళ్యాణోత్సవం ఆదివారం రాత్రి అత్యంత వైభవంగా, కనుల పండువగా జరిగింది. మధ్యాహ్నం నుంచే భక్తులు భారీగా తరలి రావడంతో దేవాలయం పరిసరాలు సందడిగా మారాయి. గ్రామం మరియు చుట్టుపక్కల మండలాల నుంచి వచ్చిన భక్తులు మంగళహారతులు, తాళంబ్రాల బియ్యం సమర్పించి అర్వపల్లి చౌరస్తాలో స్వామివారిని ఘనంగా ఎదుర్కొన్నారు. గుడి డప్పు, డీజే ధ్వనులు, కళ్యాణ మండపం వరకు సాగిన ఊరేగింపుతో అర్వపల్లి పండుగ మూడ్‌లో మునిగిపోయింది. వీధులన్నీ అందమైన ముగ్గులతో నిండిపోగా పండుగ శోభ అర్వపల్లిని కళకళలాడించింది. కళ్యాణ దర్శనం అనంతరం భక్తులకు తాళంబ్రాలు, ప్రసాదాలు అందజేయగా, ప్రాంతమంతా ఆధ్యాత్మిక వాతావరణం నెలకొంది.

## కాంగ్రెస్ ,సీపీఐ పొత్తుభువనగిరి, భూదాన్ పోచంపల్లిలో కాంగ్రెస్ జెండా ఎగురవేస్తాం

**యాదాద్రి భువనగిరి బ్యూరో ప్రభాతవార్త:**

రానున్న మున్సిపల్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ, సీపీఐతో కలిసి పొత్తుతో ఎన్నికల బరిలోకి దిగనున్నట్లు భువనగిరి శాసనసభ్యులు కుంభం అనిల్ కుమార్ రెడ్డి స్పష్టం చేశారు. భువనగిరిలో నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు.రాష్ట్ర వ్యాప్త ఒప్పందంలో భాగంగానే కాంగ్రెస్–సీపీఐ పొత్తు కొనసాగుతుందని తెలిపారు. ప్రజా సమస్యలపై నిరంతర పోరాటంలో కమ్యూనిస్టులు ఎప్పుడూ ముందంజలో ఉంటారని, అలాంటి పార్టీలతో కలిసి ఎన్నికలకు వెళ్లడం సంతోషకరమని పేర్కొన్నారు.భువనగిరి, భూదాన్ పోచంపల్లి మున్సిపాలిటీలలో కాంగ్రెస్ జెండా ఎగురవేయడం ఖాయమని ధీమా వ్యక్తం చేశారు. ప్రజారంజక పాలనకు కేరాఫ్ అడ్రస్ కాంగ్రెస్ పార్టీ అని, ప్రజా పాలన–ప్రజా ప్రభుత్వం అన్న నినాదంతో ముందుకు సాగుతున్నామని చెప్పారు.హెచ్ఎండీఏ పరిధిలో భువనగిరి పట్టణానికి రూ.56 కోట్ల నిధులు తీసుకొచ్చిన ఘనత కాంగ్రెస్‌కే దక్కుతుందని అన్నారు. అధికారంలోకి వచ్చిన వెంటనే పట్టణంలో బృహత్తర అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టి, అభివృద్ధి అంటే ఏమిటో చూపించామని



తెలిపారు. ఇంకా చేయాల్సిన పనులు చాలా ఉన్నాయని, అవన్నీ దశలవారీగా పూర్తి చేస్తామని స్పష్టం చేశారు.బీఆర్ఎస్ పాలనలో జరగని అభివృద్ధిని కాంగ్రెస్ ప్రభుత్వం చేసి చూపిస్తుందని విమర్శించారు. అంతేకాకుండా, కేసీఆర్ అధికార దుర్వినియోగానికి పాల్పడి ఫోన్ ట్యాపింగ్‌కు పాల్పడ్డారంటూ తీవ్ర ఆరోపణలు చేశారు.మున్సిపల్ ఎన్నికల్లో ప్రజలు అభివృద్ధి, ప్రజాస్వామ్యాన్ని గెలిపిస్తారని, కాంగ్రెస్,సీపీఐ కూటమికి స్పష్టమైన మద్దతు లభిస్తుందని ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి విశ్వాసం వ్యక్తం చేశారు.

## బడ్జెట్‌తో సామాన్యులకు ఊరటబీజేపీ జిల్లా అధ్యక్షులు ఊట్కూరి అశోక్ గౌడ్

**యాదాద్రి భువనగిరి బ్యూరో ప్రభాతవార్త:**

కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన తాజా బడ్జెట్ సామాన్య ప్రజలకు ఊరటనిచ్చేదిగా ఉందని భారతీయ జనతా పార్టీ జిల్లా అధ్యక్షులు శ్రీ ఊట్కూరి అశోక్ గౌడ్ అన్నారు. కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ ప్రవేశపెట్టిన బడ్జెట్‌లో ప్రజాప్రయోజనాలకు ప్రాధాన్యం ఇచ్చారని ఆయన పేర్కొన్నారు.ఈ బడ్జెట్‌లో భాగంగా పలు అవసర వస్తువులపై దిగుమతి సుంకాలను తగ్గిస్తున్నట్లు ప్రభుత్వం ప్రకటించిందని తెలిపారు. ముఖ్యంగా క్యాన్సర్ డ్రగ్స్, డయాబెటిస్ ఔషధాలు, ఈవీ బ్యాటరీలు, సోలార్ ప్యానెల్స్, లెదర్ ఉత్పత్తులు, మైక్రోవేవ్ ఓవెన్స్ వంటి వస్తువుల ధరలు తగ్గే అవకాశం ఉందని తెలిపారు. దీని వల్ల సామాన్య, మధ్యతరగతి ప్రజలకు నేరుగా లాభం చేకూరుతుందన్నారు.అదేవిధంగా దేశంలోని ప్రధాన మెట్రో నగరాల మధ్య 7 హైస్పీడ్ రైల్ కారిడార్ల ఏర్పాటు ప్రతిపాదన మౌలిక



సదుపాయాల అభివృద్ధికి దోహదపడుతుందని అన్నారు. పర్యాటక రంగ అభివృద్ధికి ప్రత్యేక కార్యచరణ ప్రకటించడం ద్వారా ఉపాధి అవకాశాలు పెరుగుతాయని ఆశాభావం వ్యక్తం చేశారు.పన్ను వివాదాల విషయంలో జైలు శిక్షను రెండేళ్లకు తగ్గించడం వ్యాపార వాతావరణానికి అనుకూలంగా మారుతుందని చెప్పారు. అలాగే క్యాన్సర్ రోగులు ఉపయోగించే కొన్ని ఔషధాలపై దిగుమతి సుంకాలు తగ్గించడం మానవీయ నిర్ణయమని కొనియాడారు.2047 వరకు డేటా సెంటర్లు ఏర్పాటు చేసే సంస్థలకు టాక్స్ హాలిడే ప్రకటించడం వల్ల ఐటీ, క్లౌడ్ సేవల రంగాలకు భారీ ప్రోత్సాహం లభిస్తుందని ఊట్కూరి అశోక్ గౌడ్ తెలిపారు. ఈ బడ్జెట్ దేశ ఆర్థికాభివృద్ధితో పాటు ప్రజల జీవన ప్రమాణాలను మెరుగుపర్చే దిశగా ముందుకు సాగుతుందని ఆయన వ్యాఖ్యానించారు

## కక్ష సాధింపు రాజకీయాలు మానుకోవాలి

**మాజీ శాసనసభ్యులు పైళ్ల శేఖర్ రెడ్డి**

**భువనగిరి రూరల్ ఫిబ్రవరి 1 ప్రభాతవార్త:**

రాష్ట్ర ప్రభుత్వం ఫోన్ టాపింగ్ నెపంతో తెలంగాణ జాతిపిత, తొలి ముఖ్యమంత్రి కలువసికుంట్ల చంద్రశేఖర రావు ని సిట్ విచారణ పేరుతో కక్ష సాధింపు రాజకీయాలను చేయడం మానుకోవాలని భువనగిరి మాజీ శాసనసభ్యులు పైళ్ల శేఖర్ రెడ్డి హెచ్చరించారు.బిఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పిలుపుమేరకు ఆదివారం నియోజకవర్గ వ్యాప్తంగా నిరసన కార్యక్రమాలు చేపట్టారు. పట్టణ కేంద్రంలోని ప్రిన్స్ చౌరస్తాలో నిరసన కార్యక్రమానికి హాజరైన సందర్భంగా ఆయన మాట్లాడుతూ అభివృద్ధి పేరిట అనేక దొంగ హామీలు ఇచ్చి గద్దెనెక్కిన కాంగ్రెస్ హామీలు నెరవేర్చకుండా విఫలమై ప్రతిపక్ష నాయకుల పై కక్ష సాధింపు రాజకీయాలు చేస్తున్నారని అన్నారు. ప్రజా క్షేత్రంలో ప్రజలే న్యాయ నిర్ణేతలని స్థానిక



మున్సిపల్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి కర్రు కాల్చి వాత పెట్టాలని అన్నారు. బిఆర్ఎస్ ఆధ్వర్యంలో జరిగిన అభివృద్ధి తప్ప సొంతంగా ఏం చేశారో చెప్పాలని ప్రజలు నిలదీయాలని పిలుపునిచ్చారు. ఇప్పటికైనా కక్ష సాధింపు రాజకీయాలు మానుకొని అభివృద్ధిపై దృష్టి సారించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షుడు కంచర్ల రామకృష్ణారెడ్డి,మాజీ మున్సిపల్ చైర్మన్ ఆంజనేయులు, పట్టణ, మండల పార్టీ అధ్యక్షులు, జిల్లా నాయకులు ర్యాఖల శ్రీనివాస్, మాజీ కౌన్సిలర్లు, నాయకులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ వైఖరికి వ్యతిరేకంగా బీఆర్ఎస్ ఆందోళన

**గుండాల, ఫిబ్రవరి 01 ప్రభాతవాత్తెలంగాణ**

రాష్ట్ర సాధకుడు, రాష్ట్ర తొలి ముఖ్యమంత్రి కేసీఆర్‌ను వ్యక్తిగతంగా అవమానించడమే లక్ష ్యంగా రాష్ట్ర ప్రభుత్వం అధికారాన్ని దుర్వినియోగం చేస్తోందని బీఆర్ఎస్ పార్టీ నాయకులు ఆరోపించారు. చట్టాలను లెక్కచేయకుండా న్యాయవ్యవస్థను కించపరుస్తూ సిట్ నోటీసుల పేరుతో రాజకీయ కక్ష సాధింపునకు పాల్పడుతున్నారని విమర్శించారు.బీఆర్ఎస్ పార్టీ రాష్ట్ర కమిటీ పిలుపుమేరకు గుండాల మండలంలో శాంతియుత నిరసన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ ప్రభుత్వం, సీఎం రేవంత్ రెడ్డి వైఖరికి వ్యతిరేకంగా నినాదాలు చేస్తూ తమ నిరసనను వ్యక్తం చేశారు.నాయకులు మాట్లాడుతూ ఎన్నికల సమయంలోనే కాంగ్రెస్ ప్రభుత్వం బీఆర్ఎస్ నాయకులపై కేసులు నమోదు చేసిన విషయం ప్రజలకు గుర్తుందా అని ప్రశ్నించారు. రాజకీయంగా ఎదుర్కోలేక ఫోన్ టాపింగ్ కేసు పేరుతో సిట్ ద్వారా మాజీ సీఎం కేసీఆర్‌కు నోటీసులు జారీ చేయడం దుర్మార్గమైన చర్యగా పేర్కొన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వంపై పెరుగుతున్న ప్రజా వ్యతిరేకత నుంచి దృష్టి మళ్లించేందుకే ఇలాంటి చర్యలకు పాల్పడుతున్నారని ఆరోపించారు.ఈ సందర్భంగా మాజీ జడ్పీ వైస్ చైర్మన్ గడ్డమీద పండరి, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ మందడి రామకృష్ణారెడ్డి లు మాట్లాడుతూ, ఎన్నికల



సమయంలో ఇచ్చిన హామీలను అమలు చేయడంలో కాంగ్రెస్ ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని విమర్శించారు. ప్రజా సమస్యలను పక్కనపెట్టి ప్రతిపక్షాలను అణిచివేయడమే లక్ష ్యంగా పనిచేస్తోందని ఆరోపించారు. ప్రభుత్వ వైఖరి మారే వరకు ప్రజల పక్షాన పోరాటం ఆగదని స్పష్టం చేశారు.ఈ నిరసన కార్యక్రమంలో బీఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు ఎండి.ఖలీల్, మాజీ జెడ్పీటీసీ గడ్డమీది పాండరి, గ్రామ శాఖ అధ్యక్షులు గిరికత్తుల శ్రీనివాస్ గౌడ్, మద్దుల బాల్‌రెడ్డి, జక్కుల బిక్షమయ్య,రాజు, సర్పంచులు ఆలకుంట్ల సుధాకర్, కురుమిళ్ళ కవిత, శ్రీను, కునగళ్ళ లిల్లీ గణేష్, పంగ జయసుధ సతీష్ రెడ్డి, శేమిశెట్టి మహేష్‌తో పాటు నాయకులు సంఘీ బాల కొమురయ్య ,బండార శ్రీనివాస్ ,నేవురి పుల్లారెడ్డి , మాదర బోయిన శ్రీనివాస్ ,కోమ్మగల్ల దయాకర్ , మాదర బోయిన రామ్మల్లు ,కోడూరు రమేష్ ,వెలిమినేటి నాగరాజు, అట్లా నర్సిరెడ్డి ,మండల, గ్రామ స్థాయి నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## యాదవ్ సంఘం మండల అధ్యక్షునిగా రాసాల ప్రవీణ్

**బొమ్మలరామారం ఫిబ్రవరి 1 ప్రభాతవార్త**



: బొమ్మలరామారం మండల కేంద్రానికి చెందిన రాసాల ప్రవీణ్ కుమార్ యాదవ్ మల్లికార్జున యాదవ సంఘం అధ్యక్షుడిగా ఆదివారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు .ఉపాధ్యక్షులు ముక్కర్ల మధు యాదవ్, ప్రధాన కార్యదర్శి గూదే యాదగిరి, కోశాధికారి మల్లెబోయిన నరసింహ, కార్యదర్శి రాజును ఎన్నుకున్నారు. రాసాల ప్రవీణ్ కుమార్ మాట్లాడుతూ.. యాదవ సంఘం నాయకులు అన్ని రంగాల్లో ముందుండాలన్నారు. ఎన్నికకు సహకరించిన ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పలువురు యాదవ సంఘం నాయకులు పాల్గొన్నారు.

## బి ఆర్ఎస్ భారీ బైక్ ర్యాలీ

**మోత్కూర్ ఫిబ్రవరి 2 ప్రభాతవార్త**

మాజీ ముఖ్యమంత్రి కే చంద్రశేఖర రావుకు సిట్ నోటీసులు ఇవ్వడం పట్ల బి ఆర్ఎస్ పార్టీ తీవ్ర నిరసన వ్యక్తం చేస్తూ మోత్కూర్ లో భారీ ర్యాలీ నిర్వహించారు. ఆదివారం బి ఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో మండల పార్టీ కార్యాలయం నుండి కొత్త బస్టాండ్ నుండి అంబేద్కర్ చౌరస్తా వరకు భారీ ర్యాలీ నిర్వహించి కాంగ్రెస్ పార్టీకి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. కాంగ్రెస్ పార్టీ ఉద్దేశపూర్వకంగానే మాజీ ముఖ్యమంత్రి అరెస్టు చేయడానికి కుట్ర చేసిందని పార్టీ శ్రేణులు తీవ్రంగా విమర్శించారు.ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు పున్నబోయిన రమేష్, కొమ్మిడి ప్రభాకర్ రెడ్డి మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ కొనతం యాకూబ్ రెడ్డి పట్టణ బి ఆర్ ఎస్ అధ్యక్షుడు జంగ శ్రీను సిహెచ్ సత్యం గౌడ్, మరి అనిల్ మాజీ కౌన్సిలర్ విజయ డబ్బెట్టి రమేష్ దబెటి శైలజ రమేష్ గౌడ్, పురుగుల మల్లయ్య, కలవల రాము డాక్టర్ మల్లేశం మరి వెంకన్న బాల గాని శీను,బి పాల్గొన్నారు.

## మృతుడి కుటుంబ సభ్యులకు ఆరు లక్షల చెక్కు పంపిణీ

**భువనగిరి రూరల్ ఫిబ్రవరి 1 ప్రభాతవార్త:**




ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ మండల శాఖ ప్రధాన కార్యదర్శి పంతంగి రవీందర్ మరణించిన సందర్భంగా ఆదివారం తెలంగాణ రాష్ట్ర ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ ఆధ్వర్యంలో మృతుడి కుటుంబ సభ్యులకు పెన్షనర్ భవన్ లో టీఎస్ యుటిఎఫ్ యాదాద్రి భువనగిరి జిల్లా అధ్యక్షులు ముక్కెర్ల యాదయ్య అధ్యక్షతన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా తెలంగాణ రాష్ట్ర ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఆదిమూలం వెంకట్ , రాష్ట్ర ఎఫ్ డబ్ల్యూ ఎఫ్ చైర్మన్ రాజశేఖర్ రెడ్డి , రాష్ట్ర కార్యదర్శులు సింహాచలం , పెరుమాళ్ళ వెంకటేశం , రాష్ట్ర ఆడిట్ కమిటీ కన్వీనర్ యాకయ్య హాజరయ్యారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ పంతంగి రవీందర్ మరణం ఉద్యమానికి, ప్రభుత్వ విద్యారంగానికి తీరని లోటని అన్నారు. ఎఫ్ డబ్ల్యూ ఎఫ్ అనేది చారిత్రాత్మక పథకమని ఎఫ్ డబ్ల్యూ ఎఫ్ పథకం అనేది అకాల మరణం పొందిన ఉపాధ్యాయుల కుటుంబానికి అండగా ఉంటుందని అన్నారు. ఈ సందర్భంగా రవీందర్ సతీమణి అమృతాదేవి, కుమారుడు సంజయ్ లకు ఆరు లక్షల చెక్కులు అందజేశారు.ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి మెతుకు సైదులు , ఉపాధ్యక్షులు వెంకటాచారి , కోశాధికారి బొమ్మకంటి ముత్యాలు , రాష్ట్ర కమిటీ సభ్యులు సిహెచ్ లక్షి ్మ, జిల్లా కార్యదర్శులు దొడ్డి స్వామి , సుధర్మా రెడ్డి, జీ వి రమణారావు, ఎఫ్ డబ్ల్యూ ఎఫ్ కన్వీనర్ కంచి రవికుమార్ , జిల్లా ఆడిట్ కమిటీ కన్వీనర్ జూకంటి కరుణాకర్ , సోషల్ మీడియా కన్వీనర్ అనిల్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## ఆదరించి ఆశీర్వదించండి అభివృద్ధి చేస్తా

చల్లా నాగమ్మ వెంకన్న యాదవ్.



**మిర్యాలగూడ, ఫిబ్రవరి 1. ప్రభాతవార్త:.**
పట్టణంలోని శివారు ప్రాంతమైన 4వ వార్డ్ అభివృద్ధిని కొనసాగించేందుకు మీ ఇంటి ఆడబిడ్డగా మరోసారి మీ ముందుకు వస్తున్న తనను ఆదరించి ఆశీర్వదించి అవకాశమిస్తే వార్డు సర్వతో ముఖాభివృద్ధికి ప్రత్యేక ప్రణాళికతో పని చేస్తానని నాల్గవ వార్డు కాంగ్రెస్ అభ్యర్థిని చల్లా నాగమ్మ వెంకన్న యాదవ్ అన్నారు. ఆదివారం స్థానికంగా ఆమె వార్డు ఎమ్మెల్యే బి ఎల్ ఆర్ సహకారంతో వార్డులోని డంపింగ్ యార్డ్ సమస్య శాశ్వత పరిష్కారానికి కృషి చేస్తానన్నారు. నిస్వార్ధమైన ప్రజా నాయకురాలిగా, వార్డు ప్రజలకు అందుబాటులో ఉంటూ నిజాయితీగా వారి సేవకు పనిచేస్తానన్నారు. వార్డు సమస్యలపై పూర్తిగా తమకు అవగాహన ఉందని వాటి పరిష్కారానికి మీ అందరి సహకారంతో మీ భాగస్వామ్యంతో కృషి చేస్తానన్నారు.

## ఆడబిడ్డను ఆశీర్వదించండి అభివృద్ధి చేస్తా

గుడు గుంట్ల శరణ్య గణేష్.

**మిర్యాలగూడ, ఫిబ్రవరి 1. ప్రభాతవార్త:.**
ప్రజా సమస్యల పరిష్కారమే ధ్యేయంగా సమస్యలపై అవగాహన గల తాను మీ అందరికీ అందుబాటులో ఉంటూ మీ అందరి భాగస్వామ్యంతో వార్డు అభివృద్ధికి కృషి చేస్తానని 20వ వార్డు బారాస అభ్యర్థి గుడుగుంట్ల శరణ్య గణేష్ అన్నారు. మున్సిపల్ ఎన్నికల ప్రచారంలో భాగంగా ఆదివారం వార్డు పార్టీ కార్యాలయంలో ఆమె మాట్లాడుతూ నిస్వార్థమైన ప్రజాసేవే లక్ష్యంగా 20 వార్డు ప్రజలకు సేవ చేసేందుకు తాను పోటీ చేస్తున్నానని, మాజీ ఎమ్మెల్యే నల్లమోతు భాస్కరరావు సహకారంతో వార్డు సమస్యలపై పూర్తి అవగాహన కలిగిన తాను వార్డులో కనీస మౌలిక వసతుల కల్పనకు కృషి చేస్తానన్నారు. వార్డులో ప్రధానమైన త్రాగునీరు, డ్రైనేజీ,పారిశుధ్యం, విద్యుత్ సమస్యల పరిష్కారంతోపాటు పట్టణ అభివృద్ధిలో భాగంగా ప్రభుత్వం అందిస్తున్న పథకాలను అర్హులైన వారందరికీ అందేలా కృషి చేస్తానన్నారు. తనను మీ కుటుంబ సభ్యురాలుగా భావించి ఆడబిడ్డగా అభిమానించి ఆశీర్వదించి అవకాశం ఇస్తే అభివృద్ధి చేస్తానన్నారు. ఈ కార్యక్రమంలో రంగ రమ్య,రాధిక, ఝాన్సీ, లక్ష్మి మ్మ,శ్రీలక్ష్మి మ్మ,శ్రీదేవి, సంతోషి,సత్యవేణి, కందుకట్ల అశోక్, నాయకులు ఇంజం శ్రీధర్, వేణు, రాష్ట్ర యువజన నాయకులు, వార్డు ఇన్చార్జ్ తుమ్మల ఫణి కుమార్ తదితరులు ఉన్నారు.

## ఉపాధ్యాయుల సమస్యలపై ఐక్య పోరాటం

**కోదాడ టౌన్ ఫిబ్రవరి 1 ప్రభాతవార్త**
ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారానికి అన్ని సంఘాలు ఏకమై ఉమ్మడి కార్యచరణతో పోరాడాలని స్టేట్ టీచర్స్ యూనియన్ ఎస్ టి యు రాష్ట్ర అధ్యక్షులు సదానంద గౌడ్ పిలుపునిచ్చారు.స్థానిక జిల్లా పరిషత్ పాఠశాలలో ఆదివారం జరిగిన ఆ సంఘ జిల్లా కార్యవర్గ సమావేశంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు సర్వీస్ రూల్స్ విషయంలో ప్రభుత్వం స్పష్టమైన విధానాన్ని ప్రకటించాలని, 398 టీచర్ల అప్రెంటిస్ పీరియడ్ ఇంక్రిమెంట్లను పదవి విరమణ సమయానికైనా మంజూరు చేయాలని ప్రభుత్వాన్ని కోరారు వెంటనే పిఆర్సి, హెల్త్ కార్డులు, డిఏ బకాయిలను విడుదల చేయాలని కోరారు. ఇన్ సర్వీస్ ఉపాధ్యాయులకు టెట్ నుండి మినహాయింపు ఇవ్వాలని డిమాండ్తో ఈ నెల ఐదున దేశ రాజధాని ఢిల్లీ నందు జంతర్ మంతర్ వద్ద ధర్నా నిర్వహిస్తున్నట్లు ఆయన తెలిపారు. ఈ ధర్నాలో అధిక సంఖ్యలో ఉపాధ్యాయులుహాజరై విజయవంతం చేయాలని ఆయన కోరారు. ఈ సమావేశంలో ఆ సంఘ జిల్లా అధ్యక్షుడు బి వెంకటేశ్వర్లు, ప్రధాన కార్యదర్శి పి అంజయ్య, రాష్ట్ర ఉపాధ్యక్షులు ఎన్ సైదులు తదితరులు పాల్గొన్నారు

## మానవీయ విలువల పెంపుకు మరో గ్రంథాలయ ఉద్యమం

సృజనాత్మకతను వెలికి తీయడమే లక్ష్యం

**యాదాద్రి భువనగిరి బ్యూరో ప్రభాతవార్త:**
నేటి ఆధునిక జీవనంలో అంతరించిపోతున్న మానవీయ విలువల పెంపు కోసం, చరవాణీ మోజులో పడి పిల్లలు కోల్పోతున్న సృజనాత్మక శక్తులను వెలికి తీయడం లక్ష్యంగా ప్రారంభమైన మరో మాతృభాష ఉద్యమమే మరో గ్రంథాలయ ఉద్యమని మరో గ్రంథాలయ ఉద్యమ బస్సు యాత్ర నాయకులు మంచికంటిబండారు విజయ పేర్కొన్నారు.ఆదివారం హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీలో ప్రారంభమైన బస్సు యాత్ర మధ్యాహ్నం భువనగిరి చేరుకుంది. ఈ సందర్భంగా భువనగిరి పట్టణంలోని హైదరాబాద్ చౌరస్తాలో భువనగిరి సాహితీ మిత్రులు, ప్రజాసంఘాల ప్రతినిధులు బస్సు యాత్రకు ఘన స్వాగతం పలికారు.అనంతరం జిల్లా గ్రంథాలయ ఆవరణలో నిర్వహించిన సమావేశంలో బస్సు యాత్ర రాష్ట్ర బాధ్యులు బండారు విజయ మాట్లాడుతూ, ప్రజల నుంచి ప్రభుత్వం గ్రంథాలయాల అభివృద్ధి కోసం వసూలు చేసిన గ్రంథాలయ సెస్ (పన్ను) ను తగిన విధంగా వినియోగించడం లేదని విమర్శించారు. యువత విజ్ఞానాన్ని పెంపొందించుకోవాలంటే, ఉద్యోగ-ఉపాధి అవకాశాలు మెరుగుపరుచుకోవాలంటే పుస్తక పఠనం నిత్యజీవితంలో భాగం కావాలని ఆమె పిలుపునిచ్చారు.అలాగే రాష్ట్ర మరో బాధ్యులు మంచికంటి మాట్లాడుతూ, ఉభయ తెలుగు రాష్ట్రాల్లో పిల్లలు, పెద్దలు, మహిళలు అనేక విపత్కర పరిస్థితులను ఎదుర్కొంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రతి ఊర్లో పాఠశాలల్లో, ప్రతి ఇంట్లో చిన్న గ్రంథాలయాలు ఏర్పాటు చేసుకుని పుస్తక పఠనంపై ఆసక్తిని పెంపొందించుకోవాలని ఆయన సూచించారు.ఈ సమావేశంలో మరో గ్రంథాలయ ఉద్యమ బస్సు యాత్ర రాష్ట్ర బాధ్యులు కస్తూరి ప్రభాకర్, కాసుల రవికుమార్, మలుపు బాల్ రెడ్డి, యాదాద్రి భువనగిరి జిల్లా బాధ్యులు కొడారి వెంకటేష్, బట్టు రామచంద్రయ్య, శ్రీనివాసాచారి, బర్రె సుదర్శన్, జంపాల అంజయ్య, పోలి శంకర్ రెడ్డి, శోభ, సిరిపంగ శివలింగం , గ్రంథాలయ సంస్థ లైబ్రేరియన్ జంపయ్య, గ్రంథాలయ పాఠకులు, సాహితీ ప్రియులు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు.

## బిఆర్ఎస్ ఆధ్వర్యంలో నిరసన



**యాదాద్రి భువనగిరి బ్యూరో ప్రభాతవార్త:**
మాజీ ముఖ్యమంత్రి, బీఆర్ఎస్ పార్టీ అధినేత కల్వకుంట్ల చంద్రశేఖర్ రావుకు సిట్ నోటీసులు జారీ చేయడాన్ని నిరసిస్తూ యాదగిరిగుట్టలో ఆదివారం బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం నిర్వహించారు. డీసీసీబీ మాజీ చైర్మన్ గొంగిడి మహేందర్ రెడ్డి నేతృత్వంలో పార్టీ నాయకులు, కార్యకర్తలు నల్లబ్యాడ్జీలు ధరించి యాదగిరిగుట్ట పట్టణంలో కాలినడకన ర్యాలీ నిర్వహించారు.ఈ సందర్భంగా నేతలు మాట్లాడుతూ రాజకీయ కక్ష సాధింపు ధోరణిలో భాగంగానే కేసీఆర్పై సిట్ నోటీసులు జారీ చేస్తున్నారని ఆరోపించారు. ప్రజాసంక్షేమం కోసం పనిచేసిన మాజీ ముఖ్యమంత్రిని లక్ష్యంగా చేసుకుని ప్రభుత్వం అక్రమంగా వేధింపులకు పాల్పడుతోందని మండిపడ్డారు. ఇలాంటి చర్యలకు బీఆర్ఎస్ పార్టీ భయపడదని, ప్రజాస్వామ్య పద్ధతుల్లో పోరాటం కొనసాగిస్తామని స్పష్టం చేశారు.రాష్ట్రవ్యాప్తంగా బీఆర్ఎస్ శ్రేణులు ఈ నోటీసులపై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నాయని, అవసరమైతే ఉద్యమాన్ని మరింత ఉధృతం చేస్తామని హెచ్చరించారు. నిరసన కార్యక్రమంలో బీఆర్ఎస్ పట్టణ నాయకులు, మాజీ ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## మున్సిపల్ ఎలక్షన్లలో కాంగ్రెస్ తో సిపిఐకి పొత్తు లేదు

సిపిఐ జిల్లా కార్యదర్శి యానాల దామోదర్




**భువనగిరి రూరల్ ఫిబ్రవరి 1 ప్రభాత వార్త:**
భువనగిరి శాసనసభ్యులు కుంభం అనిల్ కుమార్ రెడ్డి నిర్వహించిన ప్రెస్ మీట్ కు సిపిఐ జిల్లా పార్టీకి ఎలాంటి సంబంధం లేదని సిపిఐ జిల్లా కార్యదర్శి యానాల దామోదర్ రెడ్డి స్పష్టం చేశారు. ఆదివారం భువనగిరి లోని సిపిఐ జిల్లా పార్టీ కార్యాలయంలో నిర్వహించిన అత్యవసర కార్యవర్గ సమావేశంలో యానాల దామోదర్ రెడ్డి మాట్లాడుతూ మున్సిపాలిటీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ తో పొత్తు పెట్టుకోవడానికి పలు గపాలుగా చర్చలు జరిపినప్పటికీ పొత్తు కుదరలేదని, అయినప్పటికీ ప్రెస్ మీట్ ఏర్పాటు చేసి సిపిఐ తో కలిసి పోటీ చేస్తున్నామని ప్రకటించడం హాస్యాస్పదమని అన్నారు.ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శులు బోలగాని సత్యనారాయణ, చెడ చంద్రయ్య, జిల్లా కార్యవర్గ సభ్యులు ఎండీ ఇమ్రాన్, కళ్లెం కృష్ణ, బండి జంగమ్మ, చెక్క వెంకటేష్, ఉప్పల ముత్యాలు, చిగుర్ల లింగం, పెరబోయిన మహేందర్, పట్టణ కార్యదర్శి పుట్ట రమేష్, ఏఐటీయూసీ జిల్లా సహాయ కార్యదర్శి గనబోయిన వెంకటేష్, జిల్లా కార్యవర్గ సభ్యులు సామల శోభన్ బాబు, జిల్లా కమిటీ సభ్యులు సామల భాస్కర్, సిపిఐ పట్టణ కార్యదర్శి చింతల మల్లేష్ తదితరులు పాల్గొన్నారు.

# మద్యపాన నిషేధమే మార్గం

మరిపడిగ గ్రామంలో ప్రజల సంకల్పానికి రూపం

**గుండాల ఫిబ్రవరి 1 ప్రభాతవార్త :**
గ్రామాభివృద్ధికి మద్యపానం అడ్డంకిగా మారుతున్న పరిస్థితుల్లో మరిపడిగ గ్రామ ప్రజలు కీలక నిర్ణయం వైపు అడుగులు వేశారు. గ్రామంలో మద్యపాన నిషేధాన్ని అమలు చేయాలని డిమాండ్ చేస్తూ గ్రామ సర్పంచ్కు వినతి పత్రం అందజేయడం ద్వారా ఒక సామాజిక ఉద్యమానికి నాంది పలికారు. ఈ వినతి పత్రానికి గ్రామ సర్పంచ్ గూడెపు కుమార్ సానుకూలంగా స్పందించడంతో గ్రామంలో ఆశావహ వాతావరణం నెలకొంది.కుటుంబాలపై మద్యపాన దుష్ప్రభావం.మద్యపానం కారణంగా గ్రామంలో అనేక కుటుంబాలు ఆర్థిక ఇబ్బందులు, గృహ కలహాలు ఎదుర్కొంటున్నాయి. రోజువారీ కూలీ పనులకు వెళ్లాల్సిన యువకులు మద్యానికి బానిసలై పనికి దూరమవడం, ఆదాయం మద్యం ఖర్చులకే వెచ్చించబడటం వల్ల కుటుంబాలు అప్పుల ఊబిలో కూరుకుపోతున్నాయి. మహిళలు, పిల్లలు దీనివల్ల తీవ్రంగా నష్టపోతున్నారని గ్రామ పెద్దలు పేర్కొంటున్నారు.యువత ముందుకు రావడం విశేషం…ఈ ఉద్యమానికి ప్రత్యేక బలంగా నిలిచింది గ్రామ యువతే. చదువు, ఉద్యోగాలపై దృష్టి పెట్టాల్సిన వయసులో మద్యపానం యువతను తప్పుదారి పట్టిస్తోందన్న అవగాహనతో యువకులు గ్రామస్థులను ఏకం చేశారు. యువత చొరవతోనే గ్రామంలో మద్యపాన నిషేధంపై చర్చ మొదలై, చివరకు సర్పంచ్కు వినతి పత్రం సమర్పించే స్థాయికి చేరుకుంది.వినతి స్వీకరించిన సర్పంచ్ గూడెపు కుమార్ మాట్లాడుతూ, గ్రామ శాంతి, అభివృద్ధి కోసం మద్యపాన నియంత్రణ తప్పనిసరి అని పేర్కొన్నారు. గ్రామసభలో ఈ అంశంపై చర్చించి, అధికారులతో సమన్వయం చేస్తూ నిషేధం అమలుకు చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. ఉప సర్పంచ్ సొప్పరి సోమన్న కూడా ఈ ప్రయత్నానికి పూర్తి మద్దతు ప్రకటించారు.అక్రమ మద్యం వ్యాపారంపై నిఘాగ్రామంలో అక్రమంగా మద్యం విక్రయాలు జరుగుతున్నాయన్న ఆరోపణలు కూడా వినిపిస్తున్నాయి. నిషేధం అమలైతే ఈ అక్రమ వ్యాపారాలకు అడ్డుకట్ట పడుతుందని గ్రామస్తులు భావిస్తున్నారు. ఇందుకు ఎక్సైజ్, పోలీస్ శాఖల సహకారం కోరాలని గ్రామ పెద్దలు నిర్ణయించారు.గ్రామ భవిష్యత్తుపై ఆశలు..మద్యపాన నిషేధం అమలైతే గ్రామంలో శాంతియుత వాతావరణం ఏర్పడుతుందని, కుటుంబాల ఆర్థిక స్థితి మెరుగుపడుతుందని, యువత మంచి మార్గంలో సాగుతుందని గ్రామ ప్రజలు ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు. మరిపడిగ గ్రామం తీసుకున్న ఈ నిర్ణయం చుట్టుపక్కల గ్రామాలకు కూడా ఆదర్శంగా నిలవాలని కోరుకుంటున్నారు.సామాజిక మార్పుకు తొలి అడుగు..మద్యపాన నిషేధం కేవలం నియమం మాత్రమే కాకుండా, గ్రామం మొత్తాన్ని మార్చే సామాజిక సంకల్పంగా మారుతోందని విశ్లేషకులు అంటున్నారు. ప్రజలు, యువత, గ్రామ పాలకులు కలిసి ముందుకు నడిస్తే మరిపడిగ గ్రామం ఒక ఆరోగ్యకరమైన, శాంతియుత గ్రామంగా రూపాంతరం చెందుతుందన్న విశ్వాసం వ్యక్తమవుతోంది.

## గంజాయి రహిత సమాజంగా కృషి చేయాలి

**మునగాల, ఫిబ్రవరి 1, ప్రభాతవార్త**

:గంజాయి రహిత సమాజంగా కృషి చేయాలని ప్రభుత్వ ఉపాధ్యాయుడు సామాజిక కార్యకర్త  రాచకొండ ప్రభాకర్ అన్నారు. మండల పరిధిలోని మాధవరం గ్రామంలో గంజాయి డ్రగ్స్ మత్తుపదార్థాలు వ్యతిరేకం గా రోడ్డు భద్రత పై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గంజాయి డ్రగ్స్ కు వ్యతిరేకంగా మత్తు బారినబడి జీవితాలను సర్వనాశనం చేసుకుంటున్న యువతకు  ప్రజల కు సందేశాలతో అవగాహన కల్పిస్తూ మత్తు రహిత సమాజం కోసం కృషి చేస్తున్నట్లు తెలిపారు. జాతరలు ఉత్సవాలు వారాంత సంతలు రద్దీగా ఉన్న ప్రాంతాల్లో సెలవు రోజుల లో ఖాళీ సమయంలో మత్తు పదార్థాలు మాదకద్రవ్యాలకు వ్యతిరేకంగా రాష్ట్రవ్యాప్తంగా జన చైతన్యం చేస్తున్నామన్నారు. మత్తు పదార్థాలు మాదకద్రవ్యాలు తీసుకోవడం వల్ల శారీరక మానసిక ఆరోగ్య ఆర్థిక సమస్యలు ప్రమాదాలు అగత్యాలు ఎన్నో జరుగుతాయి అన్నారు.  విద్యార్థులు ఒక లక్ష్యాన్ని ఏర్పాటు చేసుకొని ప్రణాళిక బద్ధంగా కష్టపడి లక్ష్యాన్ని సాధించాలని



తల్లిదండ్రులకు గురువులకు ఈ సమాజనికి మంచి పేరు తీసుకురావాలని కోరారు. ధూమపానం మద్యపానం ఆరోగ్యానికి హానికరం నో డ్రగ్స్ సేవ్ లైఫ్ అంటూ కరపత్రాలు పంచుతూ చేతిలో  మైక్ పట్టుకొని విచిత్ర వేషధారణతో ప్రచారం చేస్తూ రాష్ట్రం మొత్తం గంజాయి మత్తు పదార్థాలకు వ్యతిరేకంగా అవగాహన చేపడుతున్నామన్నారు. ఈ కార్యక్రమం లో మాధవరం గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## మండలంలో చైన్ స్నాచింగ్ కేసు నమోదు చేసిన పోలీసులు

**నడిగూడెం, ఫిబ్రవరి 1, ప్రభాతవార్త :**

వ్యవసాయ పనుల నిమిత్తం పొలం వద్దకు వెళ్తున్న మహిళ మెడలో నుంచి పుస్తెలతాడు ను లాక్కెళ్లిన ఘటన ఆదివారం మండలంలోని కాగిత రామచంద్రాపురంలో చోటు చేసుకుంది. బాధితురాలు, పోలీసుల తెలిపిన వివరాల ప్రకారం సంఘటన పూర్వపరాలు ఇలా ఉన్నాయి. గ్రామానికి చెందిన జంగిళి వీరమ్మ తమ సొంత వ్యవసాయ పొలంలో పని చేసేందుకు మధ్యాహ్నం ఒంటరిగా వెళ్తున్న సమయంలో గుర్తు తెలియని ఇద్దరు దుండగులు బైక్ పై వెంబడించి మహిళ మెడలో ని బంగారు గొలుసు చోరికి పాల్పడ్డారు. ఈ హఠాత్పరిణామం నుంచి చేరుకున్న మహిళ ప్రతిఘటించేందుకు ప్రయత్నించినప్పటికీ దుండగులు బలవంతంగా లాక్కెళ్లడంతో బాధితురాలు కిందపడిపోవడంతో స్వల్పగాయాల పాలైంది. పుస్తెలతాడు 30 గ్రాముల వుంటుందని బాధితురాలు తెలిపింది. దుండగులకు, బాధితురాలికి మధ్య జరిగిన పెనుగులాటలో మెడలోని



గొలుసు మధ్యలో తెగి సుమారు 20 గ్రాముల తాడు చోరీ గురైందని ఆవేదన వ్యక్తం చేసింది. స్థానికులు సమాచారంతో నడిగూడెం ఎస్సై గంధమళ్ల అజయ్ కుమార్ హుటాహుటిన సంఘటన స్థలానికి చేరుకొని బాధితురాలి నుంచి వివరాలు అడిగి తెలుకుని, సదరు మహిళ ఫిర్యాదు మేరకు స్వీకరించి, ఇంటి వద్దనే ఎఫ్ఐఆర్ నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఆయన తెలిపారు. కాగా ఘటన స్థలాన్ని మునగాల సీఐ రామకృష్ణారెడ్డి, సూర్యాపేట సీసీఎస్ పోలీసులు పరిశీలించి వివరాలు తెలుకున్నారు.

## మృతుని కుటుంబ సభ్యుల పరామర్శ

**నడిగూడెం, ఫిబ్రవరి 1, ప్రభాతవార్త :**

మండలం లోని రత్నవరం గ్రామంలో విద్యుత్ షాక్ తో మరణించిన మొలుగూరి నరసయ్య కుటుంబాన్ని డాక్టర్ పద్మశ్రీ మందకృష్ణ మాదిగ ఆదివారం పరామర్శించారు . మృతుడు చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కుటుంబానికి ఎల్లవేళలా అండగా ఉంటానని తెలిపారు. మృతుని కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతిని వ్యక్తం చేశారు. చిన్న వయసులో నరసయ్య మరణించడం చాలా బాధాకరమని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎం ఎస్ పి జిల్లా అధికార ప్రతినిధి వేపూరి రాజు, రాష్ట్ర ఎంఆర్పీఎస్ నాయకులు ఎలమర్తి రాము, హైకోర్టు అడ్వకేట్ దున్న అంబేద్కర్, ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షుడు మొలుగూరి సైదులు, గ్రామ సర్పంచ్ దాట్ల నాగేశ్వరరావు, వార్డ్ మెంబర్ కలకొండ లక్ష్మీ  ్ర, వీరయ్య, నందిగామ రామారావు, మొలుగూరి కరుణ, తోళ్ల ప్రశాంతి,



కాంపాటి ప్రతాప్ ,గజ గంటి శ్యాం కుమార్, దున్న మీనయ్య, మొలుగూరి విశ్వాస్, రవి, కిరణ్ ,విమల పంగు పరమయ్య, సైజు బాబు, కలకొండ సాల్మన్ ,బండారు శోభారాణి ,పోలంపల్లి అశోక్ గౌడ్, కూరాకుల సతీష్, కనకం గోపి, తదితరులు పాల్గొన్నారు.

## కెసిఆర్ సిట్ నోటీసులు జారిపై టిఆర్ఎస్ శ్రేణుల నిరసన

**అనంతగిరి ఫిబ్రవరి 01 ప్రభాత వార్త:**

కెసిఆర్ సిట్ నోటీసులు జారీ చేయడానికి నిరసిస్తూ మండల కేంద్రం తోపాటు అన్ని గ్రామాల్లో బీఆర్ఎస్ శ్రేణులు భారీ ఆందోళన చేపట్టారు. మాజీ ఎమ్మెల్యే కోదాడ ఇంచార్జి వల్ల యాదవ్ పిలుపుమేరకు భారీగా తరలివచ్చిన కార్యకర్తలు సీఎం రేవంత్ రెడ్డి కి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. సందర్భంగా మండల పార్టీ అధ్యక్షుడు నల్ల భూపాల్ రెడ్డి మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం కావాలని కక్ష సాధింపు చర్యలకు పాల్పడుతుందని మండిపడ్డారు. రాజకీయ వేధింపులు మానుకోవాలని హెచ్చరిస్తూ ప్రభుత్వానికి వ్యతిరేకంగా పెద్ద ఎత్తున నినాదం చేశారు. కేసీఆర్‌కు నోటీసులు ఇవ్వడం తెలంగాణ అస్తిత్వానికే అవమానమన్నారు. రాజకీయ కక్ష సాధింపులో భాగంగానే ఈ నోటీసులు ఇచ్చారని, కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజల దృష్టి మళ్లించడానికి ప్రయత్నిస్తోందని ఆరోపించారు. తెలంగాణలో మళ్లీ రానున్నది బీఆర్ఎస్ పార్టీ స్వర్ణ యుగమే



అన్నారు. మోసపూరిత హామీలతో గదినెక్కిన కాంగ్రెస్ అడుగడుగునా తెలంగాణ ప్రజలను మోసం చేస్తూ కాలయాపన చేస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వానికి రానున్న రోజుల్లో తెలంగాణ ప్రజలే సరైన గుణపాఠం చెప్తారని అన్నారు. ఇకనైనా రేవంత్ రెడ్డి బీఆర్ఎస్ పార్టీ నాయకులు పై కేసులపై దృష్టి పెట్టకుండా ప్రజలపై, రైతులపై దృష్టి పెట్టాలని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ ప్రధాన కార్యదర్శి గుగులోతు శ్రీనివాస్ నాయక్, నాయకులు పందిరి వీరయ్య, అఫ్జల్, రాజ్ మోహన్ రెడ్డి, మట్టపల్లి సైదులు, మట్టపల్లి పుల్లయ్య గౌడ్, ఐ వెంకటేశ్వర్లు, అజ్మీర శ్రీను, రేవెల్ల కృష్ణ, కంటు శ్రీకాంత్, దావీదు, ప్రసాద్ నాయక్, గురవయ్య తదితరులు పాల్గొన్నారు.

## సిట్ నోటీసులు కక్ష రాజకీయాల పరాకాష్ట

**నడికుడ, ఫిబ్రవరి 01(ప్రభత వార్త)**



:తెలంగాణ రాష్ట్ర తొలి ముఖ్యమంత్రి, తెలంగాణ సాధకుడు కేసీఆర్ గారికి కాంగ్రెస్ ప్రభుత్వం రాజకీయ కక్షతో సిట్ నోటీసులు జారీ చేయడాన్ని ఖండిస్తూ, పరకాల నియోజకవర్గం నడికుడ మండల కేంద్రంలో నల్ల బ్యాడ్జిలతో నిరసన ధర్నా కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి పరకాల మాజీ ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి  నాయకత్వం వహించారు. ఈ సందర్భంగా చల్లా ధర్మారెడ్డి మాట్లాడుతూ, ప్రజా సమస్యల పరిష్కారంలో పూర్తిగా విఫలమైన కాంగ్రెస్ ప్రభుత్వం తన వైఫల్యాలను కప్పిపుచ్చుకునేందుకే తెలంగాణ ప్రజల గుండెచప్పుడు అయిన కేసీఆర్ పై అక్రమ కేసులు, సిట్ నోటీసులతో కక్షసాధింపు చర్యలకు పాల్పడుతోందని తీవ్రంగా మండిపడ్డారు. తెలంగాణ సాధన కోసం ఉద్యమించిన నాయకుడిని లక్ష   ్యంగా చేసుకోవడం ప్రజాస్వామ్యంపై నేరుగా దాడి చేయడమేనని ఆయన ఆరోపించారు. పాలనలో రెండేళ్లు గడిచినా ప్రజలకు ఇచ్చిన ఒక్క హామీ కూడా అమలు చేయలేని సీఎం అనుముల రేవంత్ రెడ్డి, పాలనపై దృష్టి పెట్టకుండా ప్రతిపక్షాన్ని అణిచివేయడమే లక్ష   ్యంగా పెట్టుకున్నారని విమర్శించారు. సిట్ నోటీసులు చట్ట పరమైనవి కావని, పూర్తిగా రాజకీయ ప్రేరణతో కూడినవేనని స్పష్టం చేశారు. ఈ నిరసన కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు, యూత్ నాయకులు తదితరులు పెద్ద సంఖ్యలో పాల్గొని కాంగ్రెస్ ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. కేసీఆర్ పై జారీ చేసిన సిట్ నోటీసులను వెంటనే ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు. కక్ష రాజకీయాలను తెలంగాణ ప్రజలు ఎప్పటికీ సహించరని, అవసరమైతే రాష్ట్రవ్యాప్తంగా ఉద్యమాన్ని ఉధృతం చేస్తామని చల్లా ధర్మారెడ్డి హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు, యూత్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## పురపోరులోకి నూతన అభ్యర్థుల అరంగేట్రం

**( పరకాల ప్రభాతవార్త )**

పరకాల పురపాలక సంఘం ఎన్నికలలో కొత్త పోకడలు నెలకొననున్నాయి. నూతన అభ్యర్థులు పురపోరు బరిలోకి దిగేందుకు సన్నద్ధలవుతున్నట్లు సమాచారం. ఇందులో మహామహులే కౌన్సిలర్ లుగా పోటీ చేసేందుకు సమాయత్తం అవుతున్నారని రాజకీయ వ్యా!య. పరకాల మున్సిపల్ చైర్మన్ పదవి జనరల్ అభ్యర్థికి నిర్దేశించడంతో ఆసక్తి నెలకొందని చెబుతున్నారు. ఇదే క్రమంలో గత పాలక వర్గంలో ఉన్న మాజీ కౌన్సిలర్ లు కూడా తిరిగి పోటీ చేసేందుకు స్థిర చిత్తంతో ఉన్నారు. ఇప్పటికే తమ తమ కౌన్సిలర్ వార్డులలో తమ అనుయాయులను కలుసుకుంటూ ప్రచారం నిర్వహించుకుంటున్నారు. అయితే గత పురపాలక వర్గం ఉన్న మెజార్టీ కౌన్సిలర్ లు బిఆర్ఎస్ పార్టీకి చెందినవారే. కాగా రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత ఆ బిఆర్ఎస్ కౌన్సిలర్ లంతా కాంగ్రెస్ పార్టీలో చేరడం గమనార్హం. అయితే అలాంటి క్రమంలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిత్వం తమకే దక్కుతుందా? అనే సంశయం నెలకొంది. 16 స్థానాలున్నా బిఆర్ఎస్, 5 స్థానాలు ఉన్న బీజేపీ తో పాటు కాంగ్రెస్ 1 స్థానం గతంలో దక్కించుకున్నాయి. ఇటీవల జరిగిన స్థానిక ఎన్నికలలో రెండో స్థానాన్ని దక్కించుకున్న బిఆర్ఎస్ పార్టీ గతంలో లాగే పరకాల పురపాలక చైర్మన్ పదవిని కైవసం చేసుకోవాలని తిరిగి పార్టీకి పునర్ వైభవం తీసుకురావాలని వ్యూహకల్పన రూపొందిస్తుంది. ఇదిలా ఉండగా అధికారంలో ఉన్న కాంగ్రెస్ పార్టీ సైతం పార్టీ గత పూర్వ వైభవాన్ని తిరిగి పునస్థాపించాలని ఆశ పడుతోంది. కాగా ప్రస్తుత పురపాలక పోరులో నూతన అభ్యర్థులు సైతం వస్తుండడం, వారంతా హేమాహేమీలే అని ఈ క్రమంలో పోరు రసవత్తరంగా ఉంటుందని పలువురు చర్చించుకుంటున్నారు.

## కేసీఆర్ కి సిట్ నోటీసులు రాజకీయ కక్ష సాధింపు చర్యనే

**ఫిబ్రవరి 01, ప్రభాతవార్త, హనుమకొండ టౌన్ :**

తెలంగాణను కొట్లాడి సాధించిన నేతపై కుట్రపూరితంగా కాంగ్రెస్ వ్యవహరిస్తోంది అని ప్రభుత్వ మాజీ చీఫ్ విప్ దాస్యం వినయ్ భాస్కర్ అన్నారు.  ప్రజల్లో కేసీఆర్  ని పలచన చేసేందుకే కుంచిత మనసుతో ఈ ప్రభుత్వం నోటీసులు, కమిషన్లు , సిట్‌ల పేరిట వేధింపులకు గురి చేస్తోంది, ఎన్ని కేసులు, నోటీసులు, సిట్‌లు, ఎన్ని వేసినా ప్రజల తరపున కేసీఆర్ సైన్యంమైన మేము పోరాడుతాం అని అన్నారు. ఈ సందర్భంగా భారీ బైక్ ర్యాలీ నిర్వహించారు.  ఈ ర్యాలీ భారత రాష్ట్ర సమితి పార్టీ హనుమకొండ జిల్లా కార్యాలయం బాలసముద్రం నుంచి నక్కలగుట్ట  అదాలత్  అంబేద్కర్ సర్కిల్ పబ్లిక్ గార్డెన్  హనుమకొండ చౌరస్తా  ములుగు రోడ్  ఎంజీఎం వరకు బైక్ ర్యాలీ నిర్వహించారు. అనంతరం ఎంజీఎం సర్కిల్ లో ప్రభుత్వ, రేవంత్ రెడ్డి దిష్టి బొమ్మను దహనం చేశారు. కాగా ధర్నా లో పోలీసులు బీఆర్ఎస్ శ్రేణుల మధ్య జరిగిన తోపులాటలో దాస్యం వినయ్ భాస్కర్ గారు గాయపడ్డారు.  ధర్నా అనంతరం దాస్యం వినయ్ భాస్కర్ ని, గులాబీ శ్రేణులను అరెస్ట్ చేసి మట్టెవాడ పోలీసు స్టేషన్ కు తరలించారు పోలీసులు కేసులు నమోదు చేశారు. ఈ సందర్భంగా దాస్యం వినయ్ భాస్కర్ మాట్లాడుతూ తెలంగాణ తల్లి కన్నీటి గోస తీర్చిన అపర భగీరథుడు కేసీఆర్ గారు.  ఈ తెలంగాణ నేల కోసం ప్రాణాలకు తెగించిన వీరుడు కేసీఆర్. గాంధీజీ, అంబేద్కర్ ఆశయాల బాటలో తెలంగాణను దేశంలోనే అగ్రగామిగా నిలిపిన పరిపాలనాధక్షుడు కేసీఆర్. నోటీసులు, కమిషన్లు, కొత్తకాదు.  గల్లీ నుంచి ఢిల్లీ దాకా పోరాడిన వీరుడు కేసీఆర్.  ఈ కాంగ్రెస్ నేతల సిట్, బొట్‌లకు భయపడబోరు, నేంప్రజలతప్ప ఈ రెండేళ్ల కాంగ్రెస్ చేసిన ఒక్క మంచి పని లేదు,  కెసిఆర్ ని తిరిగి ముఖ్యమంత్రి చేసి తీరుతాం.